నవశక్తి

Vol. 1, no. 26

(Jun. 22, 1938)

బెజవాడ, 1938

Record no. 682

NAVASAKTI   Telugu Weekly   Regd. No. M. 382

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకముగండు!!

సాలు చందా 3-0-0   ప్రకటన : ప్రతి బుధవారము   సంపాదకుడు : మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటము 1 | 22-6-38 | బెజవాడ | సంచిక 26



ఈ మధ్యనే నెహ్రూ స్పైనును సందర్శించాడు. రిపబ్లిక్ ప్రభుత్వం ఆయనను గౌరవించింది.





బాంబుల వర్షము కురుస్తూఉన్న బార్సిలోనాలో నెహ్రూ, స్పెయిను కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖురాలైన పాషనారాను సందర్శించాడు. పాషనారాయొక్క అప్రతిహత కార్యశక్తిని చూచి విస్మయము చెందాడు.

READ

The CONGRESS SOCIALIST

The Organ of the all India Congress Socialist Party.

Subscription: Rs 4 per year.

Single Copy one Anna.

Address

Manager

Congress Socialist,

139 Medows Street,

BOMBAY.

వేంకట్రామా అండుకో

మావద్ద సమస్త సంస్కృత, ఆంగ్ల, ఆంధ్రహిందీగ్రంథములు, స్కూలు పుస్తకములు, నాటకములు, వైద్యగ్రంథములు వగైరా సరసమైన ధరలకు దొరకును. కేటలాగు ఉచితముగ బంపెదము.

భగవద్గీత :— శ్రీ శంకర భాష్యము శ్రీ శర్వానంద శాస్త్రిగారి విపుల ఆంధ్ర టీకాతాత్పర్యములతో— 3—0—0.

హెడ్డాఫీసు:—ఏలూరు. బ్రాంచీలు : మద్రాసు, తెనాలి, బెజవాడ, పాలకొల్లు, సికింద్రాబాదు. (నైజాము.)

వేంకట్రామ అండు కో,

బ్రాంచి : రాజమండ్రి.

లక్ష్మీ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ మచిలీపట్టణము.

మా పట్టాదారులకు, ఏజంట్లకు ఆకర్షణీయమగు

కొన్ని ప్రత్యేక సదుపాయములు.

1. రు 50 లు మొదలు. రు 500 లు. వరకు భీమాచేయుటకు వీలగునట్లు. ప్రావిడెంటు ఇన్సూరెన్సు ప్రణాళికలు గలవు.

2. వైద్య పరీక్షలేను, లేకుండగను, భీమాచేయుట కవకాశము లేర్పరుప బడినవి.

3. కార్మికులకు, కర్షకులకు, పిల్లలకు, పెద్దలకు, ఉద్యోగులకు, గొప్పవారికి వీలగునట్లు పర్మనెంటు పంపు డిపాజిట్లు గలవు.

4. పాలసీదారులు, ఏజంట్లు, పరిపాలనలో పాల్గొనుటకుగాను రెండు స్థానములు ప్రత్యేకింపబడినవి.

5. ఏజంట్లకు వంశపారంపర్య కమీషను పద్ధతులు గలవు.

6. కంపెనీ వ్యాపారము మితవ్యయముతో నిర్వహింపబడును; తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడును.

కమీషను పద్ధతి మీదగాని, జీతముమీదగాని పనిచేయుటకు అన్ని ప్రాంతములకు ఏజంట్లు అవసరమైయున్నవారు.

వివరములకు—మేనేజింగు డైరెక్టరు పేర కంపెనీకి వ్రాయుడు.

మా ప్లాటిరుగుబాటు

మలబారు నైపులు 6 నెలలు సాగించిన అద్భుతమైన సాహస యుద్ధ చరిత్ర.

గ్రంథకర్త:- యుమ్మల వెంకట్రామయ్య.

వెల ఒక అణా.

నవశక్తి కార్యాలయం,

గవర్నరుపేట, బెజవాడ

గడచిన 40 సంవత్సరములుగా హిందూదేశమంతటా సాటిలేని పేరు గాంచిన

అ. అప్పాదొరై మొదలి అండ్ సన్స్‌వారి

మేలయిన మద్రాసు నశ్యం

అ. అప్పాదొరై మొదలియార్ అండ్ సన్సు

పోష్టు బాక్సు నెం 189, మదరాసు.

గొప్ప జ్యోతిష్కులు

మహారాజులు, గొప్పగొప్పవారినుండి బంగారుపతకములు, యోగ్యతాపత్రములు పొందిన పండితులు. జాతకచక్రానికి రు 2 లు. జీవిత ఫలితానికి రు 5 లు. సంవత్సర ఫలితానికి నెలలవారీగా రు 5 లు. వార వార వివరాలతో రు 10 లు. భవిష్యత్తునుగురించి మూడు ప్రశ్నలకు రు 1-0-0 ప్రతి అదనపు ప్రశ్న ఒకటికి 0-8-0.

(జాతకచక్రం, జన్మ తేదీ, ప్రశ్నోత్తరం, కావాలి)

వివరాలకు: యం. శ్రీనివాసాచారియర్, పండిట్ కారియార్,

58 లజ్, మైలాపూర్, మద్రాస్.

అని వ్రాయండి.

విశ్వసాహిత్యమాల

తెలుగులో సోషలిస్టు గ్రంథాల్ని ప్రకటించే గ్రంథమాల.

ఇప్పుడే వెలువడ్డాయి.

లెనిన్ ఉపదేశాలు. వెల 6 అణాలు

(పామీదత్తు రచన కనువాదం.)

పారిస్ కమ్యూన్. వెల 6 అణాలు

(లెనిన్ రచన కనువాదము)

ముచ్చటైన బైండులతో, ఫొటోలతో, చక్కని భాషలో, నూరుపుటలకు పైబడిన గ్రంథాలేయివి. రెండూకూడా. వెంటనే వ్రాయండి. ఆలసిస్తే ఏమో....

త్వరలో వెలువడుతూన్న గ్రంథాలు.

'నాడు-నేడు' అడయంకో.

'బీకృదున్నేరు.' షోలోకొవ్.

'ఇండియన్ మ్యూటినీ 1857'

'అక్టోబరు విప్లవం' లెనిన్.

మీకేమైనా రాజకీయ గ్రంథాలు కావాలా అయితే,

వెంటనే మాకు వ్రాయండి.

మహీధర కృష్ణమోహన్

విశ్వసాహిత్యమాల,

ముంగండ,

(via.) అంబాజీపేట, తూ. గోదావరి.

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

అయిదు ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీలువేసి పంపిన, దేవీ మహిమచే ఫలితములను వ్రాసి మీ సీలు ఎరుగ సహా పంపుటకు రు 1—8—0. సంవత్సర ఫలితం నెలవారీ రు 1—12—0. నాడీ గ్రంథములు శీఘ్ర జాతకములు వ్రాయుదుము. వివరములకు వ్రాయుడు.

నేమాని సోమేశ్వరశర్మ,

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,

దేవాలయం వీధి,

కాకినాడ.

మంచి హోటలు కోసం

ఎక్కడండీ, ఎక్కడ అంటూ వెదుకుతూ ఉంటారు. స్నాన పాన సౌకర్యాలూ, శుచీ, రుచీ, ఉన్న భోజన పదార్థాలూ, కావాలంటే మా ఆంధ్ర భారతీ భవనం (అరండేల్ సత్రం వద్ద, హిందూస్థాన్ బ్యాంకికి ఎదుట) కు, ఒకసారి విచ్చేయండి. మీకే బోధపడుతుంది.

యల్. వి. యస్. రావు,

ప్రొప్రయిటరు,

ఆంధ్ర భారతీ భవనం,

గవర్నరుపేట, బెజవాడ.

పందెము వేయుట.

లాటరీలో గుర్రపు పందెములో నేను తెల్పిన నెంబరు టిక్కెట్టు కొనుము. ఆ నెంబరుమీద మీరు యెంతప్రయిజు వచ్చేది తెల్పుదును. నేను తెల్పిన ప్రకారము ప్రయిజు మీరు గెలువనిచో, ఖర్చులు మినహాయించి, మీ టిక్కెట్టు సొమ్ము యివ్వబడును. యిట్లు యివ్వనిచో, కోర్టుమూలముగా పొందవచ్చును. యీ విశ్వాసముతో అవ్యాపారము చంపబడును. లాటరీలో గెల్చుటకు, చాలంటి రక్ష ధరించవలెను. ఎం(వస్తు) పీజు, రక్ష, గెల్చు నెంబరు తెల్పుటకు గల్పి వీటికి, రు 5—12—0 లు పంపవలెను. ఆర్డరుతో రు 5—12—0 లు మనియార్డరు చేయుటా, టిక్కెట్టువేయువాని పూర్తి యింటిపేరుతో తెల్పవలెను.

పి. వి. స్వామినాయుడు, కన్సల్టింగ్ అస్ట్రాలజర్.

గొల్లపాడు గ్రామం, పత్తిపాడు పోస్టు. (గుంటూరుజిల్లా.)

సుప్రసిద్ధ

హోమియోపతి వైద్య గ్రంథములు.

1 ఆర్గనాన్ అను హోమియోపతి సిద్ధాంత శాస్త్రము. వెల. రు 3-0-0.

2 దీర్ఘవ్యాధుల చికిత్స. రు 2-0-0.

ఆలమూరు గ్రామ పునర్నిర్మాణ హోమియోపతి వైద్యాలయము.

ఆలమూరు [illegible]

THE

National Front

For consistent and bold advocacy of the policy of United National Front against Imperialism. For authoritative account of all mass battles.

Features all fronts National, Majdoor, Kisan, Students, International, Cultural.

Edited by the leading marxists of our country.

Single Copy One Anna.

Annual Rs. 4..

Half-yearly Rs. 2

For particulars write to:

The Manager,

NATIONAL FRONT,

62. E. Girgaon Road,

BOMBAY NO 4.

★ రైతు లోకము ★

మన్నా సత్యాగ్రహం

మన్నా సత్యాగ్రహాన్ని గురించి ఇది వరకు నవశక్తిలో ప్రకటించాము. ఇప్పటికీ రైతుల సత్యాగ్రహం విజయవంతమైనది. రాయి వాలా వల్లభాయి పటేల్ గారిచ్చి రాజీ కుదిర్చారు.

ఒడంబడిక 29 క్లాజులలో కుదిరినది. రెండు పక్షాలు అంగీకరించినట్లు ఏర్పాటు చేశారు. కొన్ని ముఖ్య షరతులు క్రింద పొందు పరుచు చున్నాం.

(1) ఇప్పుడనే ఉన్న బరోడా స్టేట్ లాండ్ రివిన్యూ కోడ్ పద్ధతినే, క్రొత్త రివిజన్ సెటిల్ మెంటు చేయబడుతుంది.

(2) రివిజన్ ప్రకటించే వరకు, ప్రస్తుతపు శిస్తును నూటికి 35 చొప్పున తగ్గిస్తారు. (నూటికి 50 తగ్గించమని మొదట సత్యాగ్రహం ప్రారంభింప బడింది.)

(3) ప్రజలచే ఎన్నుకోబడ్డ "పంచాయితీ సంఘం" స్టేటు రెవిన్యూ పరిపాలనకు సంబంధించిన మామూలు వ్యవహారాలలో కొంత పాలు పొందుతుంది.

(4) జైలులో ఉన్న రైతుల విడుదల. జరుగుచున్న కేసులు ఉపసంహరించు కొనుట.

(5) సత్యాగ్రహం విరమించుట.

(6) సెటిల్‌మెంటు కాలం 10 నుండి 20 ఏండ్లకు పెంచుట—ఈ మధ్య శిస్తు ఎక్కువ చేయబడదు. సెటిల్‌మెంటు జరిగే రోజుల్లో, భూములు మరమ్మతు చేసికొన్నా, ఎక్కువశిస్తు విధించరాదు.

(7) రైతులు చెల్లించిన భూములలోని చెట్లు రైతులకే చెందును. నరుకుకొనే హక్కు రైతులదే.

(8) వెట్టిచాకిరి చేయించుకోరాదు.

(9) ఒడంబడిక అయిన 3 వారాలలో బకాయిబడ్డ శిస్తులను చెల్లించాలి.

బరోడా పరెనే, రెమిషన్ సస్పెన్షన్ మొద లగు నిబంధనలు మన్నా స్టేటులోగూడ అమ లుకు వస్తాయి.

జమీందార్ల దౌర్జన్యము

ఇటీవల కృష్ణాజిల్లాలో జమీందార్లు సల్పిన దౌర్జన్యమును గురించి గత నాలుగు దినముల నుంచి విచారించిన పిదప ప్రకటనార్థము రంగా గారు యీ స్టేటుమెంటు నొసంగిరి.

"రైతు నాయకులు కొల్లి బుచ్చయ్యగారిని చంపాలని జమీందారీ పార్టీ ప్రయత్నించేనిన. చేస్తూన్న అత్యాచారములను గురించి, నేను ఇందులాలు యాగ్నికు అఖిలభారత కిసాను సభ తరపున, చెలసాని వాసుదేవరావుగారు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తరపున కాకాని వెంకటరత్నంగారు జిల్లా కాంగ్రెసు సంఘం తరపున కొంతవరకు విచారించినాము.

వివరాలలోనికి యిప్పుడు మేము పోదలచ లేదు. జమిందారే స్వయముగా వుండి యీ అత్యాచారాలను చేయిస్తున్నారా లేదా అనే విషయాన్ని కోర్టులే తేల్చవలసియున్నది. జమీం దారీ పార్టీవారికి నిజంగా దెబ్బలు తగిలినా, తగలకపోయినా, వారు కొట్లాట పెట్టినారు గనుక ఆవిషయాన్ని మేము చర్చించరాదు.

యిప్పుడు హాస్పిటలులో ఒక కాలుపోయిన వెంగ, మరొకకాలు విరిగిపోయిగా కొట్టబడి భుజము జారిపోయి, భుజముచిప్ప, మోకాటి చిప్ప వాచిపోయి, క్రిందటి యిరువై దినాల నుండి బాధపడు చున్నటువంటి జమీందారీ పార్టీ వారెవరు వాడరేదు.

దెబ్బలుతిన్న బుచ్చయ్యగారు చెప్పునదే మరొక సాక్ష్యంద్వారా యెదిరి పార్టీవారు తమ నిర్దోషత్వము నిరూపణ చేయువరకు. రైతు ప్రపంచము వారికి గాక, కాంగ్రెసు సేవకులకే గాక, ప్రభుత్వమునకు కూడ తెలుపవలసి యున్నది.

సాధారణంగా ఎవ్వరిపైనైన హత్య జరుగ నగునంటి ప్రత్యారోపణ, సైరంలో, లేక దుస్తుంలోగాని, లేక జవాసులంలోగాని చేయుచో ఆ బాధితుల కంప్లెయింటుమీద పోలీసులు వెంటనే, విచారణచేస్తూనే, నేరస్థులుగా గుర్తింపబడిన వారిని అరెస్టు చేయుచుండుట యిప్పటి వరకు వున్న ఆచారంగదా. అలాంటప్పుడు జమిందారీ పార్టీకిచెందినవారు పత్రికలలో విప రీతముగ, సత్యానికి సరిపోజాలని ప్రచారం చేయడానికి, అత్యాచారాలు రమ్ము రాదు సమ ర్థించుకోడానికి తగిన తప్పుడు సాక్ష్యాలు సంపా దించుకోడానికై, ప్రకటింపసాగరు. యీనాటి వరకు పోలీసువారు బుచ్చయ్యగారి కంప్లెయింటుమీద, వారిని కొట్టి చంపదలచిన వారిని అరెస్టు చేయలేదు?

గంపలగూడెం జమీందారువారు కాంగ్రెసు వారా? అనుచో బుచ్చయ్యగారు కూడ కాంగ్రెసువారే? వారిద్దరి పక్షముల మధ్య వివాదా లున్నాయో? అనుచో శాంతికి భంగము కలుగు ననే భయం కల్గుచున్నదని, చిట్టాలు మునసబు వ్రాసినప్పుడేం. పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చేయలేదు?

ఈ నాటికిగూడ జమీందారీ పార్టీ నుండి తమ ఆస్తులకేగాక, ప్రాణాలకేగాక, మానానికి గూడ భంగం కలుగునని ప్రజలు భయపడు చున్నారు. అట్టి పరిస్థితులలో యీనాటివరకు పోలీసు, మేజస్ట్రీటులును, యీ ప్రాంతాలకు పెత్తందారులైన మంత్రివర్గమునకు సన్నిహితు లైన కాంగ్రెసు పెద్దలేల మౌనముద్ర వహించు చున్నారు?

రంగా, యాజ్ఞిక్‌గార్ల సంచారము

ఈ నెల 2, 3 వారములలో అఖిలభారత రైతుసంఘ కార్యదర్శులగు ఆచార్య రంగా ఇందులాల్ యాజ్ఞిక్‌గార్లు రాయలసీమ కరవు ప్రాంతములలోను, గుంటూరు జిల్లాలోను కృష్ణా జిల్లా జమిందారీ ప్రాంతములలోను సంచార మొనర్చిరి. కృష్ణాజిల్లాలో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి వాసుదేవరావుగారు, జిల్లా కాంగ్రెసు సెక్రటరీ వెంకటరత్నంగారును కూడా వెంటనుండి తోడ్పడిరి. వీరి సభలను భగ్నము చేయుటకు జమీందారు ఎంత ప్రయత్నించి ప్రజలను భయపెట్టినను సంచారము దిగ్విజయముగా జరిగినది. గంపల గూడెం జమీందారీలో దౌర్జన్యమునకు ఇటీవలనే గురి యైన కొల్లి బుచ్చయ్యగార్ని హాస్పటలులో దర్శించి [illegible]

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘము

ఆంధ్ర రాష్ట్ర ప్రత్యేక రైతు మహాజన సభ వివి తాలూకాలో త్రిపురనేని రామస్వామి చౌదరిగారి అధ్యక్షతను జరుగునని పత్రికలలో ప్రకటింప బడినది. ఈ సభతో ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘమున కెట్టి సంబంధము గాని లేదని తెలియజేయు చున్నాను.

విశిష్టపు కాలపు 6 సం॥ల నుండి పనిజేయు చున్న ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘమునుండగా వారితో సంప్రదించను కూడా లేకుండగనే, కొలది దినములలోనే 7వ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ జరుగ నుండగానే ఈ ప్రత్యేక రైతు మహాజన సభ అవుసరమేల గల్గెనో, ఆహ్వానించు వారెవరో, రావలసిన వారెవరో, చర్చ నీయాంశము లెవ్వియో ఎట్టి వివరములు లేకుండా ఇట్టి సభలు జరుపుట విచారకరము. ఎవరికి వారు ఇట్లు స్వతంత్రించి పనిజేయుట రైతు ఉద్యమ శ్రేయస్సునకు గాని, జాతీయో ద్యమమునకు గాని క్షేమకరము కాదు. కాన ఈ ప్రయత్నమును విరమించుకొన వలసి నదిగా సభా నిర్వాహకులను కోరుచున్నాను.

★

అన్ని జిల్లాల రైతు సంఘములకు

7వ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ జూలై 2 వారంలో తూ. గో. జిల్లా తుని తాలూకా సూరవరం గ్రామంలో జరుగును. మహాసభకు జిల్లా స్థాయి సంఘములు ప్రతినిధుల నెన్ను కొని మహా సభాధ్యక్షుని సూచింపవలెను. నిబంధనల ప్రకారం ప్రతి 250 ప్రాథమిక సభ్యుల కొక్క ప్రతినిధి చొ॥ జిల్లా రైతు స్థాయి సంఘమెన్ను కొనవలెను. గాన జూన్ నెలాఖరులోగా ప్రతినిధుల పేర్లను, మహాసభా ధ్యక్షుని పేరును తెలుపవలెను, ఫిబ్రవరి 28 తేదీ లోగా సభ్యులుగా చేరినవారే ప్రాతినిధ్య మున కర్హులు. రాష్ట్ర స్థాయి సంఘ సభ్యులు, కార్యనిర్వాహక వర్గ సభ్యులును ఎన్నుకొన బడ నవుసరం లేకుండానే ప్రతినిధు లగుదురు. మహాసభలో ప్రవేశపెట్ట దలచు తీర్మానములను జూలై 5వ తేదీకి ఈ ఆఫీసునకు జేరునట్లు పంపవలెను.

ప్రతినిధి రుసుము 0-8-0 ని మహాసభకు ముందు ఆహ్వాన సంఘమునకు చెల్లింపవలెను.

ప్ర తి ని ధు లు

ఉ॥ ఏశాఖ 26 ద॥ విశాఖ 33 తూ॥ గో॥ 45 ప॥ గో॥ 22 కృష్ణ 45 గుంటూరు 27 నెల్లూరు 13 కర్నూలు 4 కడప 2 చిత్తూరు- అనంతపురం 4.

ఇట్లు,
చలసాని వాసుదేవరావు,
ప్రధాన కార్యదర్శి.

పేట బాపయ్యగారిని సన్మానించుడు.

బెజవాడ, 18—6—38.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షు లగు పేట బాపయ్యగారు కోర్టు ధిక్కార నేరం క్రింద 1 నెల జైలు శిక్ష విధింపబడి ప్రస్తుతం మద్రాసు జైలులోనున్నారు. వారిపై కేసు ప్రజ లంద రెరింగినదే. కొండపర్వ ముఖాసాదారు రైతులను పీడించుటకుగాను అనేకములగు దావాలను తెచ్చియున్నారు. రైతుల సహా యార్థం జిల్లా కాంగ్రెసు కమిటీ, జిల్లా రైతు సంఘం, కాట్రగడ్డ వెంకట నారాయణరావు జేసియుండిరి. అట్టివాటిలో జిల్లా కాంగ్రెసు సంఘమువారి కరపత్రములో "అక్రమముగా కేసులు బనాయించి" అన్నది కోర్టు ధిక్కారమైనది. కోర్టును ధిక్కరించు ఉద్దేశం తమకు లేదని బాపయ్యగారు కమాపణగోరినా హైకోర్టు 1 నెల శిక్షను విధించినది. అనేక కాంగ్రెసు రైతు సంఘాలు ఈ శిక్షను ఖండించియున్నవి.

కాన ఇట్టి ప్రజానేతకుని గౌరవించు బాధ్యత జిల్లా ప్రజలందరిపైనను ఉన్నది. బాపయ్య గారు జైలునుండి విడుదలయై బెజవాడ వచ్చు దినమున-జులై 1 వ తారీఖున-వారికి సముచిత రీతిని సన్మానించుటకు అందరును పూనుకో వలెను. జిల్లా యంతటినుండి రైతులు దళము లుగావచ్చి ఆ సన్మానసభ యందు పాల్గొన వలెనని కోరుచున్నాను. దీనికై జిల్లా కాంగ్రెసు, రైతు సంఘములు పూనుకొని సన్మాన సంఘ మేర్పర్చవలెనని విన్నవించుచున్నాను.

ఇట్లు
నండూరి ప్రసాదరావు

పశ్చిమ గోదావరి జిల్లా రైతు సంఘము. ఏలూరు.

7వ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభ తూర్పు గోదావరిజిల్లా తుని తాలూకా ప్రతి 250 మందికి ఒక్కొక్క ప్రతినిధి ప్రకారం మన జిల్లా నుండి 22 గురు ప్రతినిధులను ఎన్నుకొన వలయును. యీనెల 28 వ తేదీలోపుననే ప్రతినిధి ఎన్నికలు జరుపుటకు ఆయా తాలూకా రైతు సంఘాధ్యక్షులనే ఎన్నికోద్యోగులగా నియమించడమైనది. 20 వ తేదీ నాటికి జిల్లా ఆఫీసునకు ప్రతినిధుల అడ్రసులతో సహా పంప వలయును. నర్సాపురం తాలూకాకి 6 రు. భీమవరం తాలూకాకి 2 రు. తణుకు తాలూకాకి 1 రు. కొవ్వూరు తాలూకాకి 4 రు. తాడేపల్లి గూడెం తాలూకాకి 1 రు. చింతలపూడి తాలూకాకి 3 రు. ఏలూరు తాలూకాకి 5 రు.

ఏలూరు
18—6—38.

ఇట్లు
పేటేటి వెంకటరత్నం
ప్రధాన కార్యదర్శి
ప॥ గో॥ జిల్లా రైతుసంఘము.

పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘం

పై సంఘ కార్యా నిర్వాహకవర్గము 16-6-38 న తాడేపల్లి గూడెంలో జరిగెను. సభలో

(1) గ్రామములో హెడ్ కర్ణము అసిస్టెంటు కర్ణమునకు డ్యూటీలుగాని భజించు యిచ్చు పద్ధతివల్ల రైతులకు సరిగా సమాచారములు తెలియవు గాన ఆపద్ధతిని రద్దుచేయాలినియూ.(2) లంచగొండితనమును మాపుటకై నిర్బంధ ఇరిగేషన్ సంఘాలను ప్రతి గ్రామంలోను ఏర్పర్చునట్లుగా ఆందోళన గావింపవలెననియూ. (3) కాంగ్రెసు సంఘము కోరినటుల వంకినేని రాజగోపాల వెంకటరత్నంగారి పై చర్యదీసికొన నవుసరం లేదనుచూ, (4) సిటి సరఫరు విషయము మాట్లాడుటకు ఉచితముగా టెలిఫోనును వాడుటకు కలెక్టరుగారిని కోరుచూ (5) వర్షాధారముచే సాగుచేయబడిన మెరక లకు పెనాల్టీలు రద్దు చేయవలెననియు, (6) ఇదివరకు విధించిన పెనాల్టీలను విచారించి తగ్గించాలెననియు, (7) 30 ఎకరములలోపు ఆయకట్టుకు నజరానా రద్దుచేయవలె ననియూ (8) రి మోడలింగు పద్ధతిని రద్దుచేయవలె ననియు, (9) కొవ్వూరు తాలూకాలో [illegible]

కార్మిక సమస్యలు

చిట్టివలస—కాశపల్లె—బెంగాల్

మద్రాసు—పుదుచ్చేరి—కాన్పూరు

నాగపూర్—తిరునల్వేలి....

చిట్టివలస

ఆంధ్రదేశంలో రెండే రెండు స్థలాల్లో ఉన్నాయి జనపనార మిల్లులు. ఒకటి విశాఖపట్నం జిల్లా చిట్టివలస, నెల్లిమర్లలో. చిట్టివలసలో గత 50 రోజుల నుంచి 3000 మందికి పైగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. కార్మిక సంఘంలోచేరి తీవ్రముగా పనిచేసిన సుమారు 260 మందిని పనినుండి తొలగించుటే సమ్మెకు కారణం. సమ్మెదార్లు సంపూర్ణంగా ఉద్రేకం పూర్తిగాను, యుక్తంగాను, బహిరంగ సభలతోను తీవ్రమైన ప్రచారం చేస్తున్నారు. యూనియన్ తరపున విశ్వనాథం సుబ్బారావుగారు, వి. గణపతిరావుగారు, శాస్త్రి మంత్రి గిరిగారి వద్దకు రాయబారంవెళ్లి, పరిష్కార సంఘాన్ని బదాన్ని నియమించాలని కోరియున్నారు. కాని ప్రభుత్వం యింతవరకు చేయి వేసుకోలేదు. సమ్మెదారులు తమ కుటుంబాలతో మల మల మాడిపోతున్నారు.

కాన్పూరులో కూడా యిదేమాదిరి సమ్మె ప్రారంభించి నెలకు పైగా అయింది. 40,000 మంది బట్టల మిల్లు పనివారు సమ్మె చేస్తున్నారు. కాని, అక్కడి కాంగ్రెసు ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని ఒక విచారణ కమిటీని యేర్పాటుచేసి, ఆ కమిటీ సిఫార్సులలో ముఖ్యమైన వాటిని అంగీకరించి, మిల్లు యజమానులు త్వరలో రాజీ పడవలసిందని ఒత్తిడి చేస్తోంది. 50 రోజులనుంచి సమ్మె చేస్తూన్న చిట్టివలస కార్మికుల విషయంలో కూడా మదరాసు ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని తగాదాను పరిష్కరించ వలసి యున్నది.

ఈ సందర్భంలో, విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు కమిటీ, విజయనగరం పట్టణ కాంగ్రెసు సంఘం కార్మికులకు సహాయపడవలసి యున్నది. కాన్పూరు నగర కాంగ్రెసు సంఘము, సం. రా. కాంగ్రెసుకమిటీ వారు లక్ష్మణ కార్మికుల విషయంలో చేస్తూన్న సహాయం ఆదర్శముగా తీసుకోవాలి. అదేవిధంగానే, విజయనగరం మ్యునిసిపాలిటీ కూడా కాన్పూరు మ్యునిసిపాలిటీవలెనే కార్మికులకు ధనసహాయం చేయాలి.

కాశపల్లె

నెల్లూరు జిల్లా కాశపల్లెలో సుమారు 300 మంది వ్యవసాయకూలీలు యీ నెల 11 వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు.

ధాన్యం ఖరా మూటలతో కొలవాలనీ, రోజుకు 8 గంటల పొద్దునే పని చేయించు కోవాలని, రోజుకు 4 శేర్లు కూలి యివ్వాలనీ, పోరంబోకు భూములలో కంచ కట్టె తెచ్చుకొనుటకు ఆటంకం ఉండకూడదని కోరుతున్నారు. రైతులకు కూలీలకు సమాధానం కుదుర్చుటకు రావి ఆదిశేషయ్యగారు ప్రయత్నిస్తున్నారు. అప్పుల బాధ, పన్నుల బాధలో నలిగిపోతూ, ప్రభుత్వంతోనూ, జమీందార్లతోనూ, షావుకార్లతోనూ తమ హక్కులకై పోరాడుతున్న రైతులోకం తమ క్రింద పనిచేసే కూలీల విషయం కూడా కొంచెం ఆలోచించక పోవడం విచారకరం. కొంతమంది రైతులు కూలీల షరతులను అంగీకరించినట్టు తెలుస్తోంది. మిగిలిన వారు కూడా ఏదో సమాధానమునకు వచ్చి, సమ్మెను పరిష్కారం చేస్తే బాగుంటుంది రైతులూ, కూలీలు కలిసి పని చేస్తేనే యిరువురికి శ్రేయస్సు. తగాదాలు వచ్చితే మూడో వానికి శ్రేయస్సు. కాశపల్లె రైతులు యీ విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలి.

మలయాకు కూలీలు పోరాదు.

జూన్ 15 వ తేదీ మొదలు ఇండియా నుంచి మలయాకు కూలి వెవరూ పోకూడదని ఇండియా ప్రభుత్వం ప్రకటన ఒకటి చేసింది. ఇదివరకే మలయాలో అవసరమైన వారికంటె యెక్కువగా ఇండియా కూలీలు ఉన్నారు కనుక యింకా కూలీలు ఎక్కువగా వెళితే నిరుద్యోగ లొల్లాయట. ఇది, యీ ప్రకటనకు కారణమని ఇండియా ప్రభుత్వం చెపుతోంది.

ఇండియా ప్రభుత్వానికి నిజంగా భారత కార్మికుల యెడల దయ ఉంటే, మలయాకు వెళ్ళకూడదని వారిని శాసించే బదులు ఇండియాలో ఉన్న పరిశ్రమలను వృద్ధిచేసి దేశీయ కార్మికులను నిరుద్యోగ రాక్షసి నుంచి ఎందుకు తప్పించ కూడదు? నిరుద్యోగ భృతి ఎందుకీయరాదు? మలయాలో నైనా నిరుద్యోగమే, ఇండియాలో నైనా నిరుద్యోగమే గదా వీరిని ఎవరు ల్యాకనేది?

బెంగాల్.

బెంగాల్‌లోని అసన్సాల్‌లో ఉక్కు పరిశ్రమాలయంలో పని చేసే కార్మికులు యావన్మంది సమ్మె చేశారు, సమ్మెదారుల సంఖ్య 10,000. వారిలో 6,000 మంది ప్రక్కగానున్న తమ గ్రామాలకు నెమ్మది నెమ్మదిగా సర్దుకొంటున్నారు, జీతముల విషయమై తగాదాయే సమ్మెకు కారణం.

బెంగాల్‌లో ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వం కాదు. కనుక సమ్మెదార్ల యెడల ఎట్టి ప్రేమ కనుపరుస్తారో చెప్పనక్కరలేదు.

మదరాసు.

మదరాసులో గవర్నమెంటు ప్రెస్ అనేక సంవత్సరాలనుంచి పనిచేస్తోంది. దానికి ప్రభుత్వమే యజమాని, సుమారు 2,000 మంది కార్మికులు ప్రెస్‌లో

ఈ నెల 11 వ తేదీని గవర్నమెంటు ప్రెస్ కార్మిక సంఘముయొక్క 11 వ సాంవత్సరిక సమావేశం జరిగింది. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షత వహించారు. టి. యస్. రామానుజంగారు సభా ప్రారంభోత్సవం జరిపారు. సభవారు ఆమోదించిన తీర్మానములు, ప్రారంభోపన్యాసము, అధ్యక్షోపన్యాసము చూచినట్లయితే కార్మికులకు అనేక కష్టాలున్నాయని స్పష్టమౌతుంది. కంట్రాక్టుపద్ధతి, జరిమానాలు, సెలవు లీయకపోవడం, ఎన్నో సంవత్సరాలు పని చేసినప్పటికీ పెర్మనెంటు చెయ్యక పోవటం, ఇవన్నీ ఇతర ప్రెస్సు లన్నిటిలోనూ ఉన్నాయి. ప్రైవేటు యజమానుల కింద పనిచేసే కార్మికులకంటె యిచ్చటి కార్మికుల అవస్థ అధమంగా ఉన్నదని టి. యస్. రామానుజంగారు తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు. యూనియన్ విషయంలో మిక్కిలి శ్రద్ధ వహించి పనిచేసే యూనియన్ కార్యదర్శి అయ్యాస్వామి అయ్యర్ అను ఆయనను పనినుండి తొలగించి, యిప్పటివరకూ చేర్చుకోలేదు.

కార్మికులకు యజమానులకు సమానంగా న్యాయం కలుగ జేస్తామనీ, ఉభయశ్రేయస్సు మరియొకరు కోరేటట్లు యజమానులకు కార్మికులకు సామరస్యం కలిగించడమే మా లక్ష్యం అని మాటిమాటికి చెప్పే మదరాసు కాంగ్రెసు మంత్రివర్గమువారు, తామే యజమానిగా ఉన్న ప్రెస్‌లో యిట్టి అక్రమములు, అన్యాయములు జరుగుతూ ఉంటే ఇతర యజమానులు మాత్రం తమ కార్మికులయెడల ఏవిధంగా సామరస్యతతో ప్రవర్తిస్తారో బోధపడదు. ప్రభుత్వమే యజమానిగా ఉన్న ప్రెస్సులో ఆదర్శప్రాయమైన పరిస్థితులను కాంగ్రెసు మంత్రివర్గమువారు కల్పించవలసినది. ఆ విధంగా కల్పించక పోవడమే కాకుండా, కార్మికులకూ ప్రెస్సు సూపరింటెండెంటుకూ వచ్చే తగాదాలను పరిష్కరించడానికి ఒక పరిష్కార సంఘమును ఏర్పాటు చేయవలసిందని ఎన్నోసార్లు యూనియన్ అధికార్లు మంత్రులతో మొరపెట్టుకోగా, పెడచెవిని పెట్టడం ఏమాత్రమూ బాగులేదు. కంట్రాక్టు పద్ధతి పనిఅంటే యేమిటో తెలియని ప్రెస్సు పనివాడు ఉన్నాడేమో చూడండి. అట్టి కంట్రాక్టు పద్ధతిని కాంగ్రెసు మంత్రివర్గం యిదివరకే నిర్మూలించవలసి యుండేది. తమ సొంత ప్రెస్సులోనే అమలులో ఉంటే, ఇక అడిగేదేమిటి? యూనియన్‌లో తీవ్రంగా పనిచేసినందుకు తొలగించబడ్డ మనిషిని కాంగ్రెసు హయాంలోకూడా చేర్చుకోక పోవడం అసలే బాగులేదు.

(మిగతా 17 వ పేజీలో)

'చావు తప్పి కన్ను లొట్టపోయి' బ్రతికి బయటపడ్డ పృథ్వీ సింగ్

ఆఫ్‌గనిస్థాన్‌లో పృథ్వీసింగు అనుభవాలు

ii

—ఉపవాసం—

అఫ్గన్ జయిల్‌లో మా నికృష్ట (mise-rable) జీవితాన్ని గురించి వ్రాస్తే ఒక గ్రంథమవుతుంది. కాన ముఖ్యమైన సంగతుల గురించి మాత్రమే వ్రాస్తాను. తీవ్రపరచబడిన నిర్బంధ విధానం, మాకిచ్చే ట్రీట్‌మెంటు (నిరాదరణ) వల్లన మా ఆరోగ్యం చెడింది. జైలు ప్రవేశించగానే అఫ్గన్ దేశపు వెలుపల నున్న రాజకీయ సంస్థలతో సంబంధం ఏర్పడు వరకు మేము మా జీవితాలు సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగించడానికి నిశ్చయించు కొన్నాము. కాని సహింపరాని నిరాదరణ (treatment) మా ఓర్పును ఎగుర గొట్టింది. మేము ఉపవాసం ప్రారంభించాము.

మా యాచర్యకూడ జైలు అధికారుల కదల్చక పోవుట మాకు ఆశ్చర్య విభ్రమాలు కలిగించింది. "మేం యిలాంటివి యిదివరకే ఎరుగుదుము" అన్నటుల ఉపవాసాన్ని గుర్తించనేలేదు. డాక్టరుగాని విజిటర్లనుగాని మా దగ్గరకు రానీయలేదు. క్రమంగా మా వృద్ధాప్యము, బాధలు, బ్రిటిషు సామ్రాజ్యం దాని అఫ్గన్ యేజెంట్లపైన తీవ్రమైన మాద్వేషం, గార్డులలో మా యెడల సానుభూతి కల్గించింది. ఒక రోజున దాక్షిణ్యతగల్గిన ఒకరు యిలా అన్నారు. "మీ జీవితాలను హరించాలని ప్రభుత్వం అతి నీచమైన పద్ధతి అవలంబించుచూంది. మీ తెలివి తక్కువ ఉపవాసం మరణాన్ని చేయవచ్చు తెస్తూ ప్రభుత్వానికి సాయపడుతూంది."

మానవ హృదయంలో జీవించాలనీ పోరాటము సాగించాలనే కోర్కె చాల బలమైనది. దాని ప్రోత్సాహం వలన పోరాటం లేకుండా మరణించే మార్గం (ఉపవాసం) వదలివేసాం. కాబూలులోని చలికాలంలో ఈ ఉపవాసం మా ఆరోగ్యాన్ని పాడుచేసింది. మృత్యువు ముఖాల పై తాండవమాడే ఎముకల గూడుగా తయారయ్యాము. పరుంటానికి ప్రక్కలేదు. కప్పుకోడానికేమీ లేదు. ఒక గ్లాసుడు వెచ్చని నీళ్ళయినా దొరకవు. మా ఆహారము కాలీ కాలని పచ్చి రొట్టె. మంచుతో సమానంగా వుండే చన్నీళ్లు.

ఉత్సాహాన్నిచ్చే దృశ్యం

బ్రిటిషు రాయబారి కార్యాలయం పైకాల్పులను, బ్రిటిషు సామ్రాజ్యపు ఏజెంటు నాదిర్ ఖాన్, జాతీయ శక్తులను అణచి వేయడానికి సాకుగా తీసికొన్నాడు. ఒక రోజు ఉదయాన జైలు ఉద్యోగులు చాలా హడావుడిగా వున్నారు. సైనికులంతా ప్రోగయ్యారు. పాపం! ఖైదీలు ఏమీ జరుగుతుందో ఎరుగరు. భయంకరమైన దేదో జరుగుతుందను కొన్నారు. మూడు స్తంభాలు పాతి ఉరి స్తంభాలు తయారు చేసారు. అందరూ ఐదుగురు హిందూ ఖైదీల (నేనూ, గురుముఖ్‌సింగ్) అంతిమ కాలం సమీపించిం దనుకొన్నారు. జైలువారు మమ్మల్ని ఉరికి తీసుకుపోతే మేమేమీ ఆశ్చర్య పడేవాళ్ళం కాదు. కాని ఆ తయ్యారీ మాకొరకు గాదు.

జైలు గేట్లు తెరవగానే శుభ్రమైన దుస్తులు ధరించిన ఐదుగురు పెద్దమనుష్యులు సగర్వంగా లోనికి వచ్చారు. వారి నెందు కొరకు తీసుకు వచ్చారో వారెరుగరు. ఉరి స్తంభాలవైపు చూచి సంగతి గ్రహించారు. అఫ్గన్ దేశపు ముస్సు దిద్దిన ముఖాలు వికసించాయి. తొందరగా అన్ని వైపులా చూచారు. శాంతంగా, నిశ్చింతగా నీళ్ళు తెప్పించుకొని ఆఖరి ప్రార్థనలు గావించారు.

వారు ప్రజల మేలు కోరిన అమానుల్లా రాజ్యం నాటి మంత్రులని మేము గ్రహించాం. వారంతా ఆదురతతో ఆకాంక్షంతా త్వరగా ముగించాలని ప్రయత్నించారు. వయస్సు హోదా ననుసరించి వారు ఉరి నధిష్ఠించారు. వెనుకటి ప్రధాన మంత్రి 60 యేండ్లు దాటిన వృద్ధు. అతనిది మొదటి వంతు. మొదటి ముగ్గురిలో ఒకనికి ప్రాణపురి సరిగా పడక తన్నుకొని మరణించు నప్పటికి 20 నిమిషాలు పట్టింది. ఉరితీసిన స్థలము మేమున్న కొట్టుకు 25 గజాల దూరంలోనే వుంది. కిటికీలో గుండా యీ ఘోరమంతా చూచాము. తరువాత శవాలపై నున్న దుస్తులన్ని దొంగిలించడానికి యీ వుద్యోగులేమీ ఆలస్యం చేయలేదు. బంధువులు శవాలను దీసుక వెళ్ళడానికి వచ్చినప్పటికి చనిపోయిన వారి స్మృతి చిహ్నంగా ఉంచుకో దానికి ఏమీ మిగల్చలేదు. గతప్రధాని శవం ఆరోజల్లా అచటే పడివుంది. ముసలివాడి మాత్రమే మిగిలి వుంది. అతని కన్నైన చుట్టా లందరు ఇదివరకే ఉరిదీయ బడియో జైళ్ళలోనో వున్నారు ...

గురిచూచి కొట్టిన రెండో దెబ్బ

తన మార్గానికి అడ్డు వస్తారను కొన్నవారి నందరి హతమార్చి నాదిర్‌ఖాన్ తన సింహాసనం సురక్షిత మను కొన్నాడు. కాని విద్రోహి విప్లవ యువకుని చేతులనుండి పొందవలసిన బహూకృతి పొందుటకు ఎంతోకాలం పట్టలేదు. గుండు దెబ్బకు నేల కూలిన శరీరము నాదిర్ ఖానుది. కాని హృదయము బ్రిటీషు సామ్రాజ్యానిది!

ఆ యువకుడు ఫ్యూడల్ సమాజం చేయగలిగిన చిత్రవధల నన్నిటినీ అనుభవించాడు. ఆఖరుకు బహిరంగగా ఉరితీయ బడ్డాడు. అవురి తీసిన స్థలము మాజైలు కిటికీగుండా కనబడుతుంది. ఆ నిస్సహాయుడైన యువకుని ఉరిదీయుముందు, ముఖ్యమంత్రి కొన్ని నీచ కృత్యాలు చేసాడు. ముక్కు చెవులూ కోసి అమునా సంతసించింది. వారందరిముందు చెవులు కోసి ఇండియన్ మంత్రి తనదానిని ప్రవృత్తి ప్రదర్శించాడు, ఈమంత్రులు జాతిసమితిలో సభ్యులైన బాధ్యతాయుత ప్రభుత్వానికి ప్రతినిధులు......ఈ ఘోరాలన్నీ ఆయువకుడు గంభీరంగా సహించాడు. అట్టి యువకుని కన్న జాతి సామ్రాజ్యవాదపు వురులనుంచి తప్పక విముక్తి చెందుతుంది.

—టెర్రరిష్టు స్నేహితులకొక పాఠం—

ఈ చరిత్రకు సంబంధించని, ఇండియా విప్లవోద్యమం గురించి కొన్ని సంగతులు చెబుతాను, చదువరులు క్షమించాలి. ఇది టెర్రరిష్టు మిత్రులకు పై ఘటన టెర్రరిష్టు యెత్తులు ప్రభుత్వ విధానంలోగాని సామాజిక యెత్తులలోగాని మార్పును గొనిరాజాలవని ఋజువుచేసే అనేక ఉదాహరణలలో ఒకటి. పై ఘటన జరుగునప్పటికి విద్రోహియగు నాదిర్‌ఖాన్ యెడల బ్రిటీషు సామ్రాజ్యవాదం యెడల అఫ్గన్ ప్రజల ద్వేషం తీవ్రంగా వుంది. నాదిర్‌ఖాన్‌ను చంపడం దేశంలో విప్లవ పరిస్థితుల్ని కలుగచేసింది. కాని అఫ్గన్ స్థానంలో విప్లవం రాలేదేం? దాన్ని సమన్వయ పరచేదెలా?

ఆ వ్యక్తి ఎంత గొప్పవాడైనా అతన్ని చంపినంత మాత్రాన, ఆ వ్యక్తి ప్రాతినిధ్యం వహించు విధానం నాశనం కాదు. ఆ యువక త్యాగి వీరకార్యం వెనకాల దేశంలో నిర్మాణాత్మక శక్తి లేదు. ప్రజల తోడ్పాటు, మిలిటరీ సహాయం అతనికి లేదు.

మన టెర్ర[illegible]లు, నిజమైన విప్లవకారి విధి [illegible] సంప్రదాయకము నుండి నిర్గ[illegible]ంచాలి. అన్ని [illegible] అయిన ప్రజా [illegible] వెళ్ళాలి. ప్రస్తుత విధాన[illegible]రికి తెలియ జేసి వారికి నైత[illegible] సులు చేయుటకు [illegible] పూర్ణమైన రాజకీయ వి[illegible] ఆర్థిక శక్తులను [illegible] పరిస్థితులను [illegible]ఉపయోగించుకో గలిగిన తెలివి [illegible]

— మృత్యువు[illegible] —

ధర్మామీటరు మైన[illegible] చూపుతూంది. కరుస్తూన్న చల[illegible]లో నుంచీ తలుపు సందుల్లోనుంచీ, [illegible] గుడ్డ పీలికలు దారపుముక్కలు కాగితాలో అంటించు పూడ్చదా మనుకొన్నాం. కాని [illegible] మాకు దొరకలేదు. మా తల[illegible] నుండి పీలికలు తీసి ప్రయత్నించాము. కాని అట్టి లాభం లేకపోయింది. చివరకు మట్టి నీళ్ళు కలిపి ఆ మంటితో సందులు పూడ్చివేసాము. చలిగా[illegible] లోనికి [illegible] ఎంతో సంతృప్తి పడ్డాము.

అఫ్గన్ ప్రభుత్వం బ్రిటీషు ప్రభుత్వ ప్రోత్సాహంతో మమ్ము వురి దీయకుండానే తొందరగా చంప దలచుకొంది. ప్రపంచంతో మాకేమీ సంబంధం లేకుండా చేసింది. పోరాటం సమానుల మధ్యగాదు. ఒకవైపు ఇద్దరు ఏమీ ఆధారంలేని, సంకెళ్ళువేసిన, కాలూడోర్పు ఖైదీలు. రెండోవైపు రెండు బలమైన నిర్మాణం కల్గిన ప్రభుత్వాలు. మమ్ము ఖైదుచేసిన వారికంటే మేము ఎక్కువ వూహించగలము. అంతే! మా విప్లవానుభవము, విజ్ఞానం వలన ఒక మార్గాన్ని అన్వేషించ గలిగాము.

ఒకరోజు సాయంకాలం జైలు సూపరింటెంటు జైలు ఉద్యోగు లందరిని పిలచి మందలించాడు. "హిందువుల సంతకంలో వుత్తరం ఇండియాకు, లండనుకు ఎలా వెళ్లింది?" హిందువులకు వ్రాసే సామాను లేదు; ఎవరూ వారి దగ్గరకే వెళ్లటలేదు. ఉత్తరం ఎలా వ్రాస్తారు. "పీక్కు గారడీవాళ్లు, సైతాన్ బిడ్డలు, ఏమైనా చేస్తారు" అని కొందరు జవాబు చెప్పారు.

మేము అందించిన లంకెను ఆధారం చేసికొని మా సానుభూతి పరులు కార్యక్రమం ఆందోళన ప్రారంభించారు. మరి చివరకు తలబిరుసుగల అఫ్గన్ ప్రభుత్వం మా కాళ్ళ దగ్గరకు దిగి రావలసి వచ్చింది.

చలికాలంలో ప్రతి ఉదయం ఉజబెక్ ప్రజల శవాలను లాక్కుపోతూ వుండేవారు. ప్రతిరోజూ ఖైదీలు "ఆ హిందూ ఖైదీలింకా బ్రతికి వున్నారా" అని ప్రశ్నించుకొనే వారు. ఈ ఉజబెక్ ప్రజలు సోవియట్ ఉజబెక్‌స్టాన్‌లో సామ్రాజ్య వాదుల ప్రోత్సాహంతో మనుష్యులకు, ఆస్తికి నష్టం కలిగించి, అఫ్గన్ దేశంలో తమకు రక్షణ దొరుకుతుందని తలచారు. కాని అఫ్గన్ స్థానంలో వారికి రక్షణ లేదు గాన రాజ బంధువులుగా జైళ్లకుపోయారు. జైళ్ళనుండి ముక్తి మరణమే. చలికాలంలో 50 మంది చనిపోవుట మా కన్నులారా చూచాము.

మేము చావుతప్పి బయట పడింది దేహ దారుఢ్యం వల్లనే. మరణాన్ని ఎదిరించి, అఫ్గన్ జైలర్లకు ఆశాభంగం కల్గించాం. మా శక్తిని గురించి, మేం దయ్యాలతో స్నేహం చేస్తామనే వదంతులు వ్యాపించాయి. విచిత్రం లేదు. ఆ చలిలో ఆచ్ఛాదనకేమీ లేకుండా బ్రతుకు అసాధ్యమే.

హిందూ మహమ్మదీయ సమస్య

భారత రాజకీయాల్లో మహమ్మదీయులు శత్రువులా? అనే ప్రశ్న సాధారణంగా వినవస్తుంది. నా అఫ్గన్ అనుభవాన్నుంచి [illegible]

[illegible]

(ప్రక్క పేజీ తరువాయి)

మనియు, అయినా మితాలకే వ్యతిరేకుల మనియు అంతా ఎరుగుదుము. మా కష్ట దినాల్లో ఎంతో స్వాంతన నిచ్చే సానుభూతిని ముస్లి ముల నుండియే పొందాము.

మా సిమిడిల

మా సంగతి తెలియగానే సానుభూతియుల మా విముక్తికై ఆందోళన ప్రారంభించారు. ఎమ్నెస్టీ. ఇంటర్నేషనల్ సెలుపబడి. సహాయపడింది. స్వేచ్ఛ పద్ధతిని సాగించిన ఆందోళన ఫలితంగా జీవాంలో ఖాళీపెట్ట బడిన గోరీనుండి బయటపడి మేము జీవిం చడం, ఆరోగ్యంపొంది పని చేయడం మొద లెట్టాం.

1934 జూలై 1 వ తేదీ ఉదయం మమ్మ ల్ని చెరనుండి వదిలారు, సోవియట్ ఉపా విమానం మమ్మల్ని తీసికొని పోవానికి వచ్చిందని చెప్పారు. దాన్లో కాలుపెట్టాము. మేము ఎన్నో కష్టాలనుభవించిన చోటునుండి [illegible] పోయింది.

మా సాహస అనుభవాల (Adventures) నుండి కొన్ని పర్యవసానాలు తేల్తాయి, విప్లవ ఆదర్శాలు చేరడానికి ఎన్నో కష్టాలు ఎదుర్కోవాలి. మన ప్లానులు కొన సాగించినపుడు ఎప్పు అది సైన్య పరి స్థితులకు నిద్ధపడాలి. ముందరి ఎల్లప్పుడు [illegible].

అఫ్గన్ మేము అంతరంగిక వ్యవహారాల్లో మా కెట్టి జోక్యం లేదు. మానవు లభిలషించు స్వాతంత్ర్యం మాత్రమే మేము కోరాము. ఇండో - అఫ్గన్ సరిహద్దులో మమ్మల్ని అరెస్టు చేసినప్పుడు మావద్ద ఎట్టి రాజకీయ పత్రాలు లేవు. ఏదైనా చేసేవానే మమ్మల్ని ఖైదు చేశారు. మానవ విరుద్ధమైన పద్ధతిని మమ్మల్ని నిష్పంధించారు. ఇది ఆసియాలో సామ్రాజ్య వాదం వ్యాపిస్తున్న పద్ధతిని ఋజువుచేస్తుంది. ప్రజలకోసం పాటుపడే విప్లవకారులు సామ్రాజ్యవాదం అధికారంలో ఉన్న ప్రదే శాల్లో సురక్షితంగా వుండరు.

ప్రశాంతముగా ప్రారంభమై ఇండియాలోని అఫ్గన్ రాయబారిపై ఒత్తిడి లేగానే, కాబూల్ విదేశాంగ కార్యాలయానికి టెలిగ్రాములు పంపగా [illegible] బ్రిటిషు సామ్రాజ్యం కోర్కెల [illegible] టకా, ప్రపంచాభిప్రాయాన్ని గమనించి తన స్వాతంత్ర్యాన్ని ఋజువు చేసికొనుటకా అను సందర్భలో పడింది.

[illegible] సంఘటితంగా జరుగు ఆందో ళనవలన [illegible] కొంత ఫలిత ముంటుంది. మన బలమైన సామ్రాజ్య వ్యతిరేక సంస్థలద్వారా ఆందోళన సాగించి, జైళ్ళలో కృశించుచున్న వేలకొలది స్వాతంత్ర్య వీరుల విముక్తి చేయించగలం. నేను జీవించి వుంటే గాని స్వేచ్ఛగా వుండుట విప్లవకారమైన ప్రజా సామాన్యం వల్లనే. అది జీవించి పనిచేయాలని [illegible] కాబట్టే నా జీవిత శేషమంతయు బాంధవ్య కష్టజీవుల శ్రేయస్సుకొరకు అర్పి స్తాను. నేను యీ అవకాశాన్ని మా విము క్తికొరకు [illegible] సహాయం చేసిన ప్రపంచంలో [illegible] నా తరఫున కామ్రేడ్ గుప్త, [illegible] సింగ్ తరఫున వందనా లర్పించు చున్నాను.

[illegible]

ఆఫ్గన్ జైళ్లు

iii

కాబూల్ సెంట్రల్ జైల్లో మాయిద్దరి అను భవా కొద్దిలో చెప్పాను. మా స్థాలు వర్ణించి నంత మాత్రాన ఫ్యూడల్ జయిళ్లలో కష్టాలు పూర్తిగా వర్ణించినట్టులగాదు. కాని నేను ఫ్యూ డల్ ప్రభువుల కోపానికి గురియయిన నిర్భా గ్యుల అవస్థల గురించి, పొందు శిక్షలగురించీ వ్రాస్తాను.

అరెస్టు

ఆ ఫ్యూడల్ దేశంలో సమగ్రమైన శాసన స్మృతి. (Code of law) క్రిమినల్ ప్రొసీజరుకోడ్ లేవనే సంగతి గుర్తుంచుకోవాలి. చాలా శాసనాలు స్వాభిరంగాను అనుక్రమంగా వచ్చు ఆచారాల ననుసరించి వుంటాయి. ఆచరణలో పెట్టునప్పుడు, అన్ని యుండునపుడు విని వినిలగ మాయిమా స్థానిక న్యాయాధికారి చిత్తంపై ఆధారపడి వుంటాయి. సామాన్యులకు అప్పీలు అనికాం మే వుండదు. కొరడా దెబ్బలు వగైరా వెంటనే అమలు జరుగుతాయి గాని అప్పీలుకు అవకాశం లేదు. పలుకుబడి గలిగిన అప్పీలు చేయు రాహదిగల వారిని పై అధికారులు ఎప్పు అరెస్టు చేయనే జేయరు.

ఏ చిన్న నేరమైనా సరే అరెస్టు చెప్పుడు, ముద్దాయని మెల్లగా కొడతారు. ఆ నిర్భాగ్యుడు తన ఆస్తిలో కొంతభాగము చెల్లించు కొంటేనే వదులుతారు. వాని పోలీసుల బారినుండి ఆస్తిని దాచికోలేరు. "లా"ను రక్షించే వీరువాన్ని ఎల్లగో [illegible] గొట్టారు. ఖైదీలను ఉండిగాని ప్రభుత్వానికి గాని యిస్తారు. ఆతరిలో బంధువులు ఖైదీకి భోజనం, ప్రక్కనున్నట్టులు పచ్చినప్పుడు వాని విలువను బట్టి ఖైదీ చార్యాన్ని అంచనా వేస్తారు. అవి అందిజేయ నిచ్చినందులకు లంచం యివ్వాలి. లేనపోతే ఖైదీ ఉపవాసాలు చెయ్యాలి.

[illegible] 10 రే 15 [illegible] కేసును [illegible] విచా రణ [illegible] పని వుంటుంది. [illegible] బంధువు [illegible] సంకెళ్ళ [illegible] ఖైదీ [illegible] రానే భోజ నం పెట్టించాలి. [illegible] కాబూల్ జైలుకు [illegible] చెల్లించు కొంటూవుం [illegible] ప్రాణాలతో జైలు నుండి బయట [illegible] పడాలి.

శిక్షా విధానం

ఖైదీ వున్నంతకాలం బార్ పెట్టడం శిక్ష క్రింద పరిగణించరు. అది కఠినమైన శిక్షయిది. నల్లుగు బలమైన మనుష్యులు ముద్దాయిని కాళ్లు చేతులు [illegible] పైకెత్తుతారు. ఇకా యిద్దరు బెత్తాలు [illegible] కొరడాలు తీసికొని బాదు [illegible] కొరడాపోతే [illegible] యని నిర్ణయించేరు. ఖైదీ ఎప్పుట గింజుకో నుట మానినపుడే కొట్టడంమానా చాలిస్తారు. స్మారకంలేని ఆస్థితిలో నీళ్ళలోనైనా వేస్తారు. లేదిలో అచటనే వదలివేస్తారు. స్పృహతే వాని గాయాలు మాన్పాలి.

దెబ్బల శిక్షను రికార్డుచేయరు. ఏ నేరానికి యీ శిక్ష విధించాలో రూల్సు లేవు. అదంతా ఆపటి ఉద్యోగి ప్రకుది స్తం. నిపాయి ఖైదీని కొట్టవచ్చు: హోల్దార్ నిపాయిని శిక్షించవచ్చు: కెప్టెన్ హోదాలో ఉన్న ఉద్యోగిని మేజర్ హోదాలోనున్న ఉద్యోగి దెబ్బలు కొట్టించ వచ్చును. ఒకవదంతివుంది. ప్రధాన మంత్రి లోడి మంత్రుల నన్నిస్తాడని. అది నిజమైనా నే న్నార్చర్య పడను.....

ఖైదీల తిండి

ప్రభుత్వం ఖైదీలకు ఆహారం గుడ్డలు యివ్వదని చెప్పాను. అటనికి సాయపడే వారు లేనిచో ఖైదీ వ్రాతలో పిటీషను పెట్టుకోవాలి. అధికారులు దయతలిస్తే ఆ ఖైదీకి పూటకొక ఎకాతా రొట్టె గ్రాంటు చేస్తారు. దీనిలో పప్పు గాని కూరగాని వుండదు. రొట్టె 14 ఔన్సు లుండాలని లెఖ్ఖ. అంత ఎప్పుడూ వుండదు. పేరుకు మాత్రం కాలుస్తారు. పచ్చిగానే వుంటుంది. జైలర్ దయ తలచి ఆ రొట్టె గ్రాంటు చేయకపోతే ఆ ఖైదీలు భాగ్యవంతు లైన ఖైదీలకు సేవచేసి బిచ్చమెత్తి పొట్ట పోసికోవాలి.

జైళ్లలో నీళ్లు

కాబూల్ పట్టణం చుట్టూవున్న పంటకాల్లో నీళ్ళే. స్నానానికి, బట్టలుతకడానికి, త్రాగటాని క్కూడా వుపయోగించాలి. ఆ కందకం కాలువ ఒకటి జైలు కాంపౌండులోనుండి ప్రవ హిస్తుంది. అది రెండుగుల వెడల్పు, అను గున్నర లోతు మాత్రముంది. పరీక్షించి చూచిన నీళ్ళు కదులుచున్నట్లు కాన్పిస్తుంది. గ్రామమంతటి మురికిలో, వెయ్యిమంది ఖైదీలు నీళ్ళను మనుష్యుల వుపయోగానికి పనికిరా కుండా చేస్తారు. నీళ్ళలో నలకలు-ఒక్కొక్క సారి మనుష్యుల పెంటసైతం కాన్పించుచుంది. నీళ్ళు దాగాలేవంటే వారు దగాకోరు: ఏమంటే అవి ప్రవహించుచున్న నీళ్ళు .... కాని ఆ నీళ్ళ క్షుణ్ణంగా పరీక్ష చేసిచూస్తే, ఒక ఎప్పుడు నీళ్ళలో కనీసం నాల్గయిదు పురు గులు ఉంటాయి.

జైల్లో పని

పని ఇండియా జైళ్లలోవలెనే వుంటుంది.కాని అంత కట్టుదిట్టంగా వుండదు. కారణం కృంగ దీసే చలి, గుడ్డలు తిండి లేకపోవటం ఖైదీ లకు జీవితం భారంగా వుంటుంది.

ఆరోగ్య పరిస్థితులు ఘోరంగా వుంటాయి. స్నానాలకు గుడ్డలుతుక్కోవడానికి ఏర్పాట్లులేవు. పరిస్థితులు నల్లులు వ్యాపించడానికి అను కూలముగా వుంటాయి. అంటువ్యాధులు రాకుం డటానికి ఏదు జాగ్రత తీసికోరు.

ఖైదీలు తమ సాధారణ దుస్తులే ధరించ వచ్చును. తమ ఉక్క శరీరాలను పీలికలతో కప్పుకొంటూ తిరుగుచున్న ఖైదీల దృశ్యం హృదయ విదారకంగా వుంటుంది. చలికాలం ప్రభుత్వం ఖైదీల (parade) ప్రదర్శనం పెట్టి, ప్రభుత్వం ఖర్చుపై-గుడ్డ లివ్వకున్న, వారంతో చనిపోతారను కొన్నవారిని, ఏరుతారు. ఈ నిర్భాగ్యుల్లో ఎవరైన చనిపోయిన ఆ దుస్తులు వెంటనే యింకొకరి కిస్తారు. ఈ విధంగా ప్రభుత్వం ఎప్పుడు మంచికి బట్టలిచ్చి నటుల లెక్క తేలుతుంది. మా యిద్దరి పేళ్లు కూడా గుమాస్తా యేరిన పేళ్లలో వున్నాయి. మాస్థితి అంత దుర్భరంగా వుండుటచే కనిక రించి మాపేళ్లు చేర్చాడు. కాని నావంతిండెటు మాపేళ్లు చేర్చినందులకు తిట్టినాను. 14 రోజుల తర్వాత మొదటి లిస్టులోకూడ మాపేళ్లు చేర్చి పాపమా గుమాస్తా దెబ్బలు తిన్నాడు.

జైలు బారకు

అపాయకరమైన రాజకీయ ఖైదీలు తప్ప తక్కిన ఖైదీలందరినీ సావిళ్లలో పెడతారు. జనం కిక్కిరిసి వుంటారు: ఒక్కొక్క గదిలో ఖైదీలు పదిమంది వుంటారు. వారుచేసిన నేర మల్లా సోవియట్ రష్యానుండి ఇస్లామ్ దేశం వచ్చారు. గది 12 అడుగుల పొడవు, 10 అ. వెడల్పు 14 అ. ఎత్తు వుంటుంది. 24 గంటలూ వారు తాళంవేసిన - ఒక కిటికీ మాత్రమున్న - ఆ గదిలోనే వుండాలి.

యువకులు, వృద్ధులు, రోగులు, అమాయ కులు, నేరస్థులు అంతా ఒకేచోట వుండాలి. వీరిలో కొందరికి అంటు వ్యాధులు, నైతిక దుర్గుణాలు వుంటాయి.

ఖైదీల విడుదల

కొంత పలుకుబడి, బంధువులు గలవారూ మాత్రం సకాలానికి విడుదల అవుతారు. లేక పోతే శిక్ష పూర్తి అయిన కొన్ని నెలల వరకు వారు విడుదల కాదు. ఒక కేసులో దురదృష్ట వంతుడైన ఖైదీ చట్టాలు శిక్ష పూర్తి అయిన ఆరు నెలలకు జైలర్ దగ్గరకు వెళ్ళాడు. జైలర ఖైదీని తన శిక్ష పూర్తి అయినదనే సంగతి జ్ఞాపకం చేయనందుకు తిట్టాడు.

ఫ్యూడల్ — సామ్రాజ్యవాదపు జైళ్ళలో కృంగిపోతున్న ఖైదీల దౌర్భాగ్య స్థితి అది. మన మందరం బయట పడాలంటే సంఘటన కావాలి. మన శక్తికొలదీ యీ ఫ్యూడల్, సామ్రాజ్యపు వేసులనే కదర్చివేసి మానవుల సంకెళ్ళు తుత్తునియలు చెయ్యాలి.

★ సోవియట్ యూనియన్ వార్తలు ★

శ్రీ పోతేపెద్ది నరసింహమూర్తి

మాస్కో ట్రాఫిక్ సర్వీసు అభివృద్ధి కోసం కేంద్ర సంస్థానం 85 మిలియన్ల రూబుల్సు లయితే యీ సంవత్సరం 188 మిలియన్ల రూబుల్సు ఖర్చు పెట్ట బడతాయి. 40 కిలో మీటర్ల క్రొత్త ట్రామ్‌వే రైళ్ళు నిర్మించబోయున్నారు. భూమి అడుగునుంచి పోవు రైళ్ల పొడవు రెట్టింపు చేయబడును. కొత్త ట్రాలిబస్ రైళ్లు 120 కిలో మీటర్లను నడిచియుండును. 1700 కొత్త మోటారు టాక్సీలు వాడుకలోకి తీసుకువస్తారు. ట్రాములు 50 కొత్త స్టీరుమైళ్ళు కార్లు పనిచేయబడును. ఈ సంవత్సరం భూమికింద గుండా పోవు రైల్వే 254 మిలియన్ల ప్రయాణీకులను తీసుకు పోగలదు. (1937 ; 155 మిలియన్లు).

వ్యభిచార సమస్యా నివారణ.

1922 డిసెంబరులో పబ్లికు హెల్తు శాఖ యొక్క పీపుల్సు కమిసార్ కార్మిక ప్రభుత్వంలో వ్యభిచారులకు తావుండ కూడదని ప్రకటించాడు. దాని ఫలితంగా సోవియట్ ప్రభుత్వం వ్యభిచారాన్ని నిర్మూలించటం ముఖ్య లక్ష్యంగా పెట్టు కున్నది. సరుకుల ఉత్పత్తికి తగినంత వ్యభిచార వృత్తిలో నుండు వారిని తయారు చేయడం ఒక్క మార్గంగా సూచించింది. సుఖ రోగాలను నయం తో పాటుగా యీ శిక్షణ కూడ సాగు తూంటుంది. పబ్లికు హెల్తు కొరకు గాను ఉన్న పీపుల్సు కమిసారియట్ వైద్య. మానసిక చికిత్సల కొరకు "ప్రాఫిలాక్టరీసు" అను ప్రత్యేక సంస్థలను యేర్పాటు చేసింది. ఇవి నెర వేర్చ వలసిన పనులు మూడు ఉన్నయి.

1, సుఖరోగాలను నయంచేయటం.
2, వ్యభిచార వృత్తిలో నుండువారికి తర్ఫీదు యివ్వటం.
3. జీవనోపాధిని సంపాయించుకో గల్గే నమర్థతలో నుండునటుల ఒక పనికి అలవాటు పడ్డటం.

1936 లో అటువంటి సంస్థలు 18 పని చేస్తున్నయి. 1 మాస్కోలో, 17 రాష్ట్రాలలో. ఒక్కొక్కటి ఒక్కొక్క కౌన్సిలుచేత నడపబడుతుంది. అవసర మైన శిక్షణకు లోను కాకుండా నుండు వారు ఈ కౌన్సిల్సు సమక్షానికి తీసుకురా బడుతారు.

ఈ సంస్థలు నిర్బంధ సంస్థలు కావు. వ్యభిచార వృత్తిలోనుండు వారు చికిత్స కొరకు [illegible] చేసిన్నా చేరాలి (యిది నిర్బంధం), లేదా ప్రాఫిలాక్టరీలో చేరనన్నా చేరాలి. జబ్బులు లేనప్పటికి కూడ, [illegible] తమంతట తాము యీ రెండింటిలో యేదో ఒక దానికి ఒప్పుకుంటేవారు.

ప్రాఫిలాక్టరీలో ఒకటి లేక రెండేళ్ళు పాటుండాలి. మాస్కో ప్రాఫిలాక్టరీలో రోజుపని యీ విధంగా విభాగించ బడినది. 6,7 గంటలలో పొద్దున పూట భోజనం, 8 మొదలుకొని ఒంటిగంట వరకు వైద్య చికిత్స, పాఠశాల. 1 మొదలు కొని 2 గంటలలో మధ్యాహ్న భోజనం, 3-30 మొదలుకొని రాత్రి పది గంటల వరకు పనికి సంబంధించిన బోధ (ఫ్యా క్టరీ పనియో, వ్యవసాయపు పనో). 6-6 గంటలలో సాయంత్రపు భోజనానికి గాను, ప్పవిధి. 10 గంటలప్పుడు, 11కు నిద్రించటం.

జబ్బు నయమయి నప్పటినుంచి, ప్రతి పది రోజుల కొకసారి ఒక సెలవు రోజు యివ్వబడును. స్త్రీలు బాహ్య ప్రపంచంతోటి విడిపోయి యుండరు. చుట్ట పక్కాల సంబంధంలోనె ఉంటుం టారు. ఇతర దేశాల్లో యిటువంటి సంస్థ లలో నివసించు వ్యభిచారులు మిగతా ప్రపంచంతోటి పూర్తిగా విడగొట్టబడి యుంటారు.

11 సంవత్సరాలలో మాస్కో సంస్థలో చికిత్స చేయబడిన 3810 మందిలో 56% పనిని శిక్షణం సంపాయించుకు న్నారు. 32,5% నిర్ణీత కాలానికి ముం దుగానే వెళ్ళిపోయినారు. డిసిప్లిన్ను ఉల్లంఘించి నందులకు 10% పంపివేయ బడ్డారు.

ఈ వ్యభిచార వృత్తి నిర్మూలనా ఫలి తంగా, యుద్ధానికి పూర్వం మాస్కోలో 20000 వ్యభిచార్లు ఉండు వారు నేడు 400 మందే ఉన్నారు.

బిరోభిజన్ యొక్క పది సంవత్సరాల యభివృద్ధి.

పది సంవత్సరాల కిందట ఫార్ ఈస్టు టెరిటరీలోని చాల సారవంత ప్రదేశా లలో ఒకటగు బిరోబిజన్ డిస్ట్రిక్టు సోవి యట్ రష్యాయొక్క కేంద్ర కార్యనిర్వా హక వర్గపు ప్రెసిడియమ్ యొక్క నిర్ణ యంవల్ల జ్యూయిష్ నివాసుల పరం కావించబడ్డది.

చిన్నచిన్న నేషనాలిటీలపట్ల వ్యక్తీక రింపబడిన లెనినిస్టు — స్టాలినిస్టు విధా నము జ్యూయిష్ జనాభాకు సోవియట్ ప్రజలతోటి సన్నిహిత సఖ్యంతో స్వేచ్ఛ యైన, సుఖవంతమైన జీవితాన్ని సృష్టిం చుకొనుటకు అవకాశం కల్గించింది. బిరో బిజన్ స్థాపనకు గాను యివ్వబడిన యీ సోవియట్ డిక్రీ జ్యూయిష్ ప్రజల ఆర్థిక సభ్యత, అభివృద్ధికొరకు వేయబడిన ఒక గొప్ప ముందంజయని తెలుపుతుంది.

1928 మేనెల్లో, మొదటి నివాసులు పార్ యీస్టుకు ప్రయాణమయారు. బిరో బిజన్‌యొక్క భూగర్భమంతా బంగారం, యినుము, బొగ్గు మొదలగు సంపదల తోటి తులతూగుతున్నది. నీటి పారుదల సమృద్ధిగాగల్గిన నదులు బోలెడున్నయి. ఈ సంపత్తునంతా ప్రకృతి నుంచి ఆధునిక యంత్రాల సాయంతోటి కృతనిశ్చయ మైన కట్టుదిట్టమైన కృషితోటి లాక్కో వాలి. ఈప్రదేశానికి వేనకువేలుగా వచ్చిన పురుషులు, స్త్రీలు సోవియట్ ప్రభుత్వం ఆదేశంలో నున్న కమ్యూనిస్టు పార్టీ, తమకు సంపూర్ణంగా సహాయము చేస్త య్యని తెలుసుకున్నారు.

మొదటి నివాసులు టికాన్‌కయా పట్ట ణంలోకి (నేడదిది బిరోబిజన్ పట్టణం) ప్రవేశించిన రోజు లగాయతూ జరిగి పోయిన పది సంవత్సరాలను పరిశీలిస్తే, ఆప్రదేశాన్నంతా నివాసయోగ్యం చేయ టానికిగాను వారుసల్పిన తీవ్రకృషి, వారు పడిన ప్రయాస, వారుచేసిన హోరాహోరి పెనుగులాట జ్ఞప్తికి వస్తయి :1934 సోవి యట్ ప్రభుత్వపు డిక్రీ బిరోబిజన్‌ను జ్యూయిషు ఆటానమస్ టెరిటరీగా (స్వతంత్ర రాష్ట్రంగా) మార్చేసింది. ఈ డిక్రీ జ్యూయిష్ ప్రజాసామాన్యానికి నూత నోత్సాహాన్ని కల్పించింది. ఈ పది సంవ త్సరాలలోను 20000 యూదులు ఈ ప్రదే శంలో సెటిలయినారు. కొత్తగా సెటిలైన యీజనం అంతకు ముందే అక్కడ నివా సస్తులుగా నున్నవారు (దాదాపు 60000) ఆ మూరునది ఒడ్డున సోషలిస్టు పద్ధతిని స్థాపించే ప్రయత్నంలో యేకమయినారు.

అయిదు లేక ఆరు సంవత్సరాల కిం దట ఆప్రాంతాలలో ఒక్క స్టేటు పారిశ్రా మిక సంస్థ అయినా లేదు. నేడు దుస్తు లను తయారుచేసే యంత్రాగారం, సున్నం బట్టీల యంత్రాగారం, అయిదు యిటికా ముల బట్టీలు, యింకా యితర ఫ్యాక్టరీలు కొని డజన్ల చిన్న పరిశ్రమలు ఉన్నయి. బిరోబిజన్ జిల్లా మధ్య ప్రదేశంలోనున్న పరిశ్రమలు 1927 సంవత్సరం యొక్క మొదటి సగంలో 5110000 రూబుల్సు విలువగల ఉత్పత్తిని తయారుచేసినయి. ఆజిల్లాయొక్క చేతి పనివారల సహకార సంఘం 1934 లో 4.5 మిలియన్ల రూబు ల్సు విలువగల వస్తువులను తయారు చేసింది. 1937 లో 27 మిలియన్ల రూబు [illegible] అభివృద్ధి చెందింది.

[illegible] అభి వృద్ధిచెందింది. 60000 హెక్టారీల భూమిని [illegible] విధంగా జ్యూయిష్ నివాసస్థుల పొలాలకుగాను యివ్వబడినది. 1927 లో సేద్యం కింద ఉన్న భూమి 17000 హెక్టారీలు 1737లో 38000 హెక్టారీలు. 10 సంవత్సరాలలో 20000 హెక్టారీల బీడుభూమి సాగు చేయబడినది. కొత్త భవంతులు పెచ్చు పెరుగుతున్నయి. కొత్త రోడ్లు పెచ్చు పెరుగుతున్నయి. కొత్తగా సెటిలయిన వారి సమిష్టిభూములమీద 520 గృహాలు నిర్మించబడ్డాయి. 285 నిర్మాణంలోఉన్నయి

బిరోబిజన్‌లో 120 పాఠశాలలున్నవి. 15000 మంది బిడ్డలకు విద్య గరుపు తున్నయి. నాలుగు టెక్నికల్ కళాశాలలు స్థాపించబడినియి. బిడ్డలకు సంగీతం, నాట్యం నేర్పే పాఠశాల ఒకటి ఉన్నది. ఆధునిక భవనాలు. ప్రభుత్వ సహాయం తోటి నడపబడుతున్న జ్యూయిష్ థియే టర్ మొదలగునవి ఉన్నయి. బిరానది లోనున్న లంకలలోని ఒక లంకలో కల్చర్ పార్కును స్థాపించారు.

ఈ అభివృద్ధి కొరకు వారు పడిన పాట్లు యింతా అంతగాదు. బిరోబిజన్ లోని సాంఘికాభివృద్ధిని నాశనం గావించ టానికి గాను తమ కుట్రలను కొనసా గించుకొనును దేశంతో అచ్చటి విప్లవ ఘాతుకులైన బూర్జువా జాతీయ శక్తు లతో కలిసి ఫాసిజానికి యేజంట్లుగా పని చేస్తున్న ట్రాట్స్కీయిస్టు బుఖారినిస్టుల రోత పనులవల్ల మరింత యెక్కువయి నయి. ఆరితేరిన సోవియట్ యింటలి జెన్సు సర్వీస్ (ద్రోహుల జాడ వెదకు టకు నియమించబడిన శాఖ) యొక్క సాయంతోటి యీ జిల్లాలోని కార్మికులు విరోధిని పూర్తిగా నిర్మూలించ గలరు. పరిశ్రమలలోని ఉత్పత్తిని చెడగొట్ట టానికి చేసే వారి దుష్ప్రయత్నాల ఫలి తాలను జయ ప్రదంగా అరికట్టారు.

స్టాలినిస్టు కాన్స్టిట్యూషన్ కింద బిరో బిజన్ అభివృద్ధి గాంచుతున్నది. ప్రపంచం లోనికి కష్టజీవులైన యూదులందరికి ఆశ గొల్పుతున్నది.

ఈ విధంగా రష్యా అంతట, దాన్ని అంటిపెట్టుకొని ఉన్న చిన్న చిన్న రాష్ట్రా లలోను అన్ని రంగాలలో సంఘాభివృద్ధి త్వరితగతిని ముందుకు సాగిపోతున్నది. అంతర్జాతీయ క్యాపిటలిస్టు యింపీరియ లిస్టులకు గుండె బేజారై పోతున్నది. నిప్పు తొక్కిన కోతిలాగ శివంయెక్కి గంతులువేస్తున్నారు. వెర్రి వెర్రి కేకలిడు తున్నారు. [illegible] ఆగ్రహం వెళ్ళ కక్కుతున్నారు. దీనికి తోడు స్వదేశంలో

(మిగతా 14 వ పుటలో)

నవశక్తి

22—6—38 బుధవారం

హిందూ - ముస్లిం ఐక్యత

నెహ్రూ—జిన్నా ఉత్తర ప్రత్యుత్తరాలు, గాంధీజీకి జిన్నాగారికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రకటనతో ఈమధ్య ముస్లిములీగుతో కాంగ్రెసు జరుపుతూ వచ్చిన రాజీ ప్రయత్నాలు భగ్నమయినట్లే. అయితే హిందూ ముస్లిము ఐక్యత సాధ్యమే కాదా? ముందేమి చేయాలి అనే ప్రశ్న ప్రతి ఒకనికీ కలుగుతుంది.

భారతీయ ప్రజా సామాన్యమంతా హిందువులైనా, ముస్లిములైనా ఇంకే మతం, జాతికి చెందినవారైనా బ్రిటీషు సామ్రాజ్యవాదంచే దోచుకోబడుచున్నవారే. అందుచే పరిస్థితులు అర్థంచేసికొని శాస్త్రీయ దృక్పథంతో చూడగలిగిన వారికి భారతీయ ప్రజా సామాన్యమంతా, అన్ని మతాలవారు, జాతులవారు, బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడవలసిన ఆవశ్యకత స్పష్టంగా కాన్పించుతుంది. జాతీయ విద్రోహులైన సంస్థానాధీశులు వగైరాలకు వ్యతిరేకంగా ప్రజా సామాన్యం తమ హక్కులకొరకు పోరాటము సాగించినపుడు బ్రిటీష్ సామ్రాజ్యం ఎల్లప్పుడూ విద్రోహులకు తమ సైన్యాలతో రక్షణ యొసంగి,' ప్రజా సామాన్య (హిందువులైనా మహమ్మదీయులైనా) పోరాటాన్ని అణచివేసింది. కాశ్మీరు అళ్వారు సంస్థానాల్లో హిందూరాజులను ఎదిరించిన ముస్లిమ్ ప్రజాసామాన్యాన్ని అణచినటులే భోపాల్, రాంనగరు నవాబుల ఎదిరించిన హిందూ ప్రజల ఉద్యమాలనీ అణచింది. కాన బ్రిటీషు సామ్రాజ్యవాదులు ప్రజలు తమ హక్కుల కొరకు సాగించే పోరాటాలకు వ్యతిరేకమే.

కాని ప్రజాసామాన్యంలో మతోద్రేకం, ఛాందసం జీర్ణించివుంది. అందునూ ముస్లిమ్ ప్రజలలో రాజకీయ చైతన్యం అభివృద్ధిచెందమి మతోద్రేకం జాస్తి. అందుచే స్వార్థపరులు కొందరు బ్రిటీషు సామ్రాజ్యవాదులు సంతసింప ప్రజల మూఢనమ్మకాన్ని వుద్రేకాన్ని రెచ్చగొట్టి విషాదకరమైన హిందూ మహమ్మదీయ తగవులకు కారకులౌతూ వచ్చారు.

భారత ప్రజల స్వతంత్రోద్యమాన్ని నడుపుచున్న జాతీయ కాంగ్రెస్ ఈ సమస్యను పరిష్కరించి ఐక్యతతో సామ్రాజ్య వ్యతిరేక పోరాటాన్ని కొనసాగించుటకు ప్రయత్నించింది. ప్రయత్నిస్తూవుంది.

1916 లో కాంగ్రెస్ మహాసభ — ముస్లిమ్ లీగులు బ్రిటీష్ ప్రభుత్వం భారతీయ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఇవ్వనున్న "మాంట్ఫర్డు" సంస్కరణాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి రాజీపడినాయి. తరువాత ఖిలాఫత్ సమస్యపైన రౌలట్ చట్టాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటం సాగించాయి ఐక్యంతో. మొదటిసారి ముస్లిమ్ ప్రజాసామాన్యం సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలోకి వచ్చింది. ఖిలాఫత్ సంస్థ మతోద్రేకాన్ని మూఢనమ్మకాన్ని రెచ్చగొట్టే సంకుచిత దృక్పథం చూపించేదే అయినా ఖిలాఫత్తు మొదట బ్రిటీషు ప్రభుత్వం తమ వాగ్దానానికి వ్యతిరేకంగా వెళ్లినందున బ్రిటీషు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ముస్లిమ్ ప్రజలను కదలించ గలిగింది. ఆరోజులలో రియాక్షనరీల పలుకుబడి వారిపై తగ్గింది.

తరువాత ప్రత్యక్ష పోరాటం వెనుకబడిన పిమ్మట మరల ఉద్యోగ కాంక్షాపరుల ప్రచారం వలనా కాంగ్రెసు మహాసభ ప్రజా సామాన్యంయొక్క వైనందిన హక్కులకొరకు ఒక మహోద్యమాన్ని ఆందోళన లేవదీయలేక పోవడంవలన, మరల సాంఘిక కలహాలు రేగుతూవచ్చాయి. మతకక్షయే ప్రధాన ఆశయంగా కలవారు మరల ప్రాముఖ్యతలోనికి వచ్చారు, ఇట్టివారికి ముస్లిమ్లీగ్ కేంద్రమయింది. అయిననూ జాతీయ దృక్పథం కలిగిన పంజాబ్ 'అహర్' పార్టీ ఢిల్లీ 'జయత్ ఉలేమా'ల కూడ ముస్లిమ్లలో కొంత పలుకుబడిగల సంస్థలే.

1927 సైమన్ కమిటీని దేశమంతా బహిష్కరించినా ముస్లింలీగ్ సహకారం చేసింది. తరువాత 1931 లో శాసనోల్లంఘనోద్యమాన్ని వ్యతిరేకించింది. కాని 1930-32 లో జాతీయోద్యమంలో చాలకొలది మహమ్మదీయులు పాల్గొన్నారు, "జయత్ ఉలేమా" కాంగ్రెసును బల పరచింది.

ఈ చైతన్యాభివృద్ధి 1937 వరకూ సాగుతూ వచ్చింది, ముస్లింలీగ్ నాయకుల్లో తీవ్ర రియాక్షనరీలు విడిపోయి జమీందారీ పార్టీలలో కలసిపోయారు, మహమ్మదీయ ప్రజా సామాన్యంలో రాజకీయ చైతన్యం (బ్రిటీషుప్రభుత్వానికి వ్యతిరేకంగా) అభివృద్ధి చెందుతూంది, సంయుక్త రాష్ట్రాలలో లీగ్లో ఎక్కువ మంది కాంగ్రెసుతో కలసిపోడానికి సిద్ధమయ్యారు. బెంగాలులో బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకమైన రైతుల హక్కుల కానిచ్చు కార్యక్రమంతో ప్రజాపార్టీ ముస్లిం లీగ్ను ఎన్నికల్లో ఓడించింది. తరువాత లీగ్ జమీందారులతో రాజీ పడినందున ప్రజా పార్టీ నాయకుడు ఫజుల్ హక్ తన పార్టీలోనే చాలమంది విశ్వాసాన్ని గోల్పోయాడు,

ఇవన్నీ గమనించియు, జవహరిలాల్ సూచిం[illegible] ముస్లిం లీగ్ నాయకులు గ్రహించాలి, లక్నో సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని, ఫెడరేషన్ ఎదిరించాలనే తీర్మానాన్ని ఆమోదించారు. దానితోపాటు మత ద్వేషాన్ని పురికొల్పుతూ ప్రచారం మొదలిడారు, మతోద్రేకం పురికొల్పబడి అచటచట సాంఘిక పోరాటాలు సాగాయి.

మరల యిప్పుడు ఫెడరేషనుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం సాగించడానికి మరల కాంగ్రెస్ లీగుతో రాయబారాలు సాగించింది, భిన్నగా ముస్లిం ప్రజా సామాన్యాన్ని వారి కార్యక్రమంతో వైనందిన హక్కుల కొరకు పోరాడుట ద్వారా వారిని మనవైపు తిప్పుకోవాలి గాని పై నాయకులతో రాయబారాలు సాగించుట తప్పనియు, అవి విఫలమైన కమ్యూనలిష్టుల (మత కక్షల పెంచువారు) ప్రతిష్ట వృద్ధి చెందుననియు అంటున్నారు, ప్రజా సంబంధము నెక్కువ చేసికొనుట ద్వారానే యీ సమస్య పూర్తిగా పరిష్కరించు బడుననుమాట నిజమే. కాని నేడు ప్రజలలో యీమత పిచ్చు ప్రజలలో జీర్ణించి యుండుటచే యీ కమ్యూనల్ నాయకులు జిన్నా వగైరాలకు గమనింప దగినంత పలుకుబడి వుందని మనం గ్రహించాలి, యీ రాయబారాలు అందుచే బహిరంగంగా జరిపి కమ్యూనల్ నాయకులు సూచించు ఉద్యోగాలలో జనసంఖ్య ననుసరించి గ్యారంటీ చేయుట, వందేమాతరం గీతం పాడుట మానివేయుట వగైరా కోర్కెలు (ఇది రియాక్షనరీ ఐనా) ముస్లిమ్ ప్రజలను బ్రిటీషు సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలోకి తెచ్చుటకు, సాధ్యమవుంది. అదీ గాక యీ రాయబారాలు సఫలమైన ఫెడరేషనకు వ్యతికంగా రేపు మనం జరుపు పోరాటం విశాలమవుతుంది. కాని జిన్నా తన కరెస్పాండెన్సులో సూచించి నటుల ముస్లిమ్ ప్రజలందరికి లీగ్ ప్రతినిధి అని అంగీకరించుట జాతీయోద్యమానికి తీరనిదెబ్బ. కాంగ్రెసు ఫెడరేషనుకు వ్యతిరేకంగా పోరాడటానికి ఐక్యత కోరుతూంటే జిన్నా ముస్లిమ్లీగు మహమ్మదీలందరి ప్రతినిధిగా అంగీకరించ మంటున్నాడు. ఇది పునాదిగా రాజీ అసాధ్యం. కాంగ్రెస్కు మస్లిము ప్రజా సామాన్యంలోపనిచేయడానికి హక్కుండాలి. ఒడంబడిక ఫెడరేషనును భగ్నము కావించడానికోసం, కాన్స్టిట్యుయంటు అస్సెంబ్లీకోసం, బ్రిటీషు ప్రభుత్వంతోటి పోరాడమునకు లీగు అంగీకరిస్తేనే సాధ్యమవుతుంది. ఇప్పటికి ఈ రాయబారాలు విఫలమైనవనియే చెప్పవచ్చు. అయిన కాంగ్రెసు కర్తవ్యము స్పష్టము. కాన్పూరులోవలె స్థానిక మస్లింలీగు సంఘాలలో ప్రజాసామాన్యము యొక్క రోజు రోజు పోరాటంను కలసి సాగించడానికి పూనుకోవాలి. వీనిని ఎంత ఎక్కువగను, జయప్రదంగాను సాగించగలదో అంత త్వరగా మస్లిము ప్రజాసామాన్యము కాంగ్రెసువైపుకు వస్తుంది. లీగు నాయకత్వముచే సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని ఆదర్శంగా అంగీకరింపజేసినట్లే, ఆచరణలో పెట్టేటట్లు కూడ చేస్తుంది. కాంగ్రెసు లీగు [illegible] త్వరలో సాధ్యమవుతుంది. లేదా జిన్నా [illegible] ము ప్రజాసామాన్యము ఆదరించక, కాంగ్రెసుతో [illegible] ఐక్యపోరాటాన్ని సాగిస్తారు.

ఒరిస్సా సంస్థాన ప్రజల కడగండ్లు

శ్రీ గోకుల్ మోహన్రాయి చురమణి.

ఒరిస్సా రాష్ట్రంలో 26 స్వదేశ సంస్థానాలున్నాయి. వాటిలో మొత్తం జనసంఖ్య 40 లక్షలు. 20 సంవత్సరాలనుంచి యీ సంస్థాన ప్రజల కష్టాలు మితిమీరి పోతున్నాయి. వెట్టిచాకిరి, మామూళ్ళు, పన్నులు, లంచాలు, వీటి బాధలతో ప్రజలు రోజు రోజూ కృశించి పోతున్నారు. ధార్యతగల పౌరులు కొంతమంది ప్రజల కష్టాల్ని గురించి అనేకసార్లు పొలిటికల్ డిపార్టుమెంటుకు తెలియ జేశారు. కాని ప్రయోజనం లేకపోయింది. ఈ మధ్య సమావేశమైన అ. భా. సంస్థాన ప్రజల మహాసభ ఒక ఉప సంఘాన్ని నియమించి ప్రజల స్థితిగతుల్ని విచారించ రిపోర్టు చేయమంది.

"ఒరిస్సా సంస్థానాలలో జరుగుతూన్న విషయాలు కొన్ని చెప్పుకోవడానికి కూడా తగనివి" అని డా॥ పట్టాభిగారు అభిప్రాయమిచ్చారు.

ప్రజా సంరంభం.

ఒరిస్సాలో తమలపాకులు నమలని పురుషుడు గాని స్త్రీ గాని ఉండరని అందరికి తెలిసిన విషయమే.

ఈ మధ్య, నయగడ సంస్థానాధీశ్వరుడు ఒక కొత్త పంథాను తొక్కాడు. తన సంస్థానంలో తమలపాకులు అమ్మే హక్కును తన యిచ్చగాంత్రలో ఒకనికి గుత్త కిచ్చాడు. వాడు తప్ప మరెవరూ సంస్థానంలో తమలపాకులు అమ్మకూడదు. వాడు చేసిన పని ఏమంటే బ్రిటీషు ఇండియాలో ధరకంటె 4 రెట్లు తమలపాకుల ధర హెచ్చించాడు. బీద ప్రజల కిది భరించరాని ఖరీదు. తిండైనా మానేస్తారు గాని, పానం తమలపాకులు మానలేరు. కాబట్టి, ప్రజలందరూ ఏకమై, బ్రహ్మాండమైన ఒక బహిష్కారోద్యమాన్ని లేవదీశారు, రాజా దీన్ని చూచి కంగారు పడ్డాడు. అంతవరకు తన ఆజ్ఞను ధిక్కరించిన వారెవరూ లేరు. పాపం!

అరెస్టులు

కాని, నిరంకుశ పరిపాలకులకున్న ఆయుధం ఒక్కటేగా! బహిష్కారోద్యమం వారం రోజులు సాగింది. ఏప్రిల్ 6 వ తేదీని యీ ఉద్యమానికి నాయకత్వం వహించిన నారాయణనందా, భరత చంద్రనాయక్, సాహిత్యాచార్య, రామకృష్ణ అధికారి, లింగరాజ్ సాహూ, కాశీనాథ సాహూ అను వారిని సంస్థాన పోలీసులు అరెస్టు చేశారు. తమలపాకులు కొంటున్న కొందరివద్ద వాటిని బలవంతంగా లాక్కొని దుకాణదారుని వీరు కొట్టినారనే నేరము మోపబడింది. ఎరెస్టు చేయబడ్డవారిని సంకెళ్ళతో నడుమున కొక తాడుకట్టి కోర్టుకు యీడ్చుకొని వెళ్లారు. జామీనుమీద వారిని విడిచిపెట్టుటకు కూడ కోర్టు నిరాకరించింది.

ఇట్టి అమానుష చర్యలకు ప్రత్యుత్తరంగా సంస్థాన ప్రజలు బహిష్కారోద్యమాన్ని యింకా తీవ్రపరచారు. రోజుకు 300 రూపాయల అమ్మకం ఉండే తమలపాకులు 3 రూపాయలకు పడిపోయింది.

కేసు విచారణ ముగిసింది. మే 14 వ తేదీని నిర్భంధితులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క నెల కఠిన శిక్ష విధించారు. శిక్ష విధించిన జడ్జి బయటికి రాగానే, అనేకమంది ప్రజలు అతని వైపుకు తిరిగి, "నీవు వేసినశిక్ష న్యాయ విరుద్ధమైనది! నీవు జడ్జీగా వుండుటకు తగవు!,, అని కేకలు వేశారు. ఈశిక్షకు తమ అసమ్మతిని తెలియపరుస్తూ కొన్ని వందలమంది సంతకాలతో ఒక పత్రాన్ని రాజాగారికి పంపారు.

హర్తాళము, ఊరేగింపు.

ఎప్పుడైతే శిక్షింపబడ్డ వార్త యితర గ్రామస్థులకు చేరిందో అప్పుడు అందరూ హర్తాళము చేశారు. రాత్రి 9 గంటలకు 300 మంది పురజనులతో ఒక ఊరేగింపు బయల్దేరింది. కాని అధికారులు మెయిన్రోడ్డును కట్టివేశారు. ప్రజలు ఆగలేదు. గేట్లగుండా ప్రవేశించి ఊరేగింపును జయప్రదంగా సాగించారు. అర్ధరాత్రి 12 గం.లకు ఊరేగింపు పూర్తిఅయింది.

సభలపై నిషేధం.

నీలగిరి సంస్థానంలో "కృషీవలుడు" అను ఒక ప్రజావార పత్రికపై మే 23 వ తేదీనుంచి ఆంక్ష వేయబడింది. సంస్థాన ప్రజల హక్కులకై ఎడతెగక పోరాడుచుంది యీ పత్రిక. కాబట్టి, యిది అధికారుల క్రోధానికి గురి అయింది. నీలగిరి సంస్థానంలో యువజన సంఘం ఒకటి ఉంది. బహిరంగ సభలద్వారా ఊరేగింపుల ద్వారా యీ సంఘం ప్రజా ఉద్యమంలో పాల్గొంటుంది. కాని, యీమధ్యనే సంస్థానాధికారులు ఒక హుకుం జారీచేశారు. దీని ప్రకారం, ఎప్పుడుపడితే అప్పుడు బహిరంగ సభలు పెట్టరాదు. ఊరేగింపులు లేవదీయకూడదు. ఒక వారంరోజులు ముందుగా అధికారుల అనుజ్ఞను పొంది, అటుపిమ్మటనే జరగాలి. అనుజ్ఞకై అప్లికేషనును ఒక స్టాంపు కాగితంపై వ్రాయాలి. అప్పుడైనా అనుమతి యిస్తారా అంటే, యే ఒక చిన్న కారణమో చూపి, నిరాకరిస్తున్నారు. కాబట్టి, సభలు, ఊరేగింపులు పూర్తిగా నీలగిరిలో నిషేధించబడ్డాయనే చెప్పాలి.

విద్యార్థుల మీద కూడా దండయాత్రే!

ఈ మధ్య, ఒరియా విద్యార్థి సంఘము వారి కార్యక్రమాన్ని బట్టి, ప్రజలలో నిరక్షరత్వాన్ని తొలగించటానికి గాను బాలసూర్ జిల్లా విద్యార్థి సంఘ కార్యదర్శి అయిన గిరిధర పండా గారును, చైతన్యమిశ్రా గారున్ను నీలగిరి సంస్థానానికి వెళ్ళారు. వెంటనే వారిని, ప్రాణబంధు అగస్టి అనేపేరుగల మరియొక యువకుని ఎరస్టు చేశారు! జామీను పై విడుదలకు యీ విద్యార్థి యువకులు నిరాకరించారట!

లాఠీచార్జి ఎరస్టులు,

వీరి ఎరస్టుకు అసమ్మతిని ప్రకటించటానికి మే 24 వ తేదీని పెద్ద ఊరేగింపు ఒకటి బయల్దేరింది. అధికారులు దాన్ని నిషేధించారు. ప్రజలు నిషేధాన్ని ధిక్కరించారు. జాతీయ పతాకములతోను, ఎర్ర జెండాలతోను ఊరేగింపు పట్టణంలో ప్రవేశించింది. సాయుధులైన పోలీసులు ఊరేగింపును అడ్డగించి, ప్రజలను చెదిరి పొమ్మన్నారు. కాని, ప్రజలు చెదిరిపోక ముందుకు వెళ్ళటకు ప్రయత్నించారు. వెంటనే లాఠీఛార్జి, ఎరస్టులు. 12 మంది నాయకులను ఎరస్టు చేసి పోలీసులు ఊరేగింపు చేయువారిని చెదర గొట్టారు.

భయంకర చర్యలను ఖండించుట.

మే నెలలో సమావేశమైన ఉత్కళ రాజకీయ మహాసభలో, "ఒరిస్సా రాష్ట్రమందలి సంస్థానాలలో ప్రజల ప్రాథమిక హక్కులేవీ లేకుండుటను, యీమధ్య కొన్ని సంస్థానాలలో జారీ చేయబడ్డ నిరంకుశాజ్ఞలకును ఆందోళనా భావము"ను ప్రకటించుచు ఒక తీర్మానం చేయబడింది. రాష్ట్ర వర్కింగు కమిటీ సభ్యులైన హరికృష్ణ మెహతాబ్గారు తీర్మానాన్ని బలపరుస్తూ ఉపన్యసించారు. సామాన్య మానవుల కుండే హక్కుల కంటె యే మాత్రమూ సంస్థానాధీశ్వరుల వద్దనుండి అడుగుట లేదని ఆయన పలికాడు. నీలగిరి, నయగడ సంస్థానాలలో అమలు జరుగుతూ ఉన్న క్రూర నిర్బంధ విధానం తీర్మానంలో ఖండించబడింది. [illegible] సంస్థానంలో కాంగ్రెసు సభ్యులుగా చేరినందుకు కొందరిని హింసించుట ఘోరమని ఖండించింది.

చైనాకు సాయపడే వివిధ కార్మికులు

ఇంగ్లండులో వైద్యసహాయం పంపే రెండు సంస్థలున్నాయి. ఒకటి "చైనా కేంపైన్ కమిటీ". రెండవది "లార్డ మేయర్ ఫండ్". రెండవది లండన్ మేయర్ ద్వారా ప్రారంభించబడింది. ముఖ్యంగా మిషనరీలు సహాయం చేస్తారు. కాని జపాన్దాడిని అరికట్టే చైనా ప్రజల పోరాటాన్ని సహాయం గావించడానికి ఎక్కువ ఉపయోగించడము లేదు.

చైనా కాంపైన్ కమిటీ మాత్రం జపాను వస్తువుల బహిష్కారోద్యమాన్ని ప్రారంభించింది, చైనా జపాను వార్తలను, చైనా పోరాటపు తీవ్రగతిని గురించి వార్తల వ్యాపింప జేస్తుంది. ఈకమిటీ దగ్గర నుండి వచ్చిన డబ్బంతా "హాంకో" కు పంపుతారు. అక్కడ అంతర్జాతీయ రెడ్ క్రాసు సంఘం ఒకటిఉంది. మధ్య చైనా ప్రభుత్వపు వైద్యశాలల నన్నిటిని దీనికి ప్రభుత్వం ఇచ్చివేసింది. ఈ కమిటీయే వైద్య సహాయం దావించుతున్నది. కమ్యూనిస్టు సైన్యానికి (8 వ రూట్ ఆర్మీ) ప్రత్యేకంగా సహాయం గావించడానికి నియమింపబడ్డ అమెరికన్ యూనిట్కు కూడా పై సంఘం ఆహార పదార్థాల సప్లయి చేస్తుంది.

చైనా కేంపైన్ కమిటీ చాలా కరపత్రాలు చైనాపైన ప్రకటించింది. ఎన్నో చైనా చిత్రాలను (పోస్టర్సు)ను ప్రకటించి ప్రదర్శించింది. ప్రత్యేకంగా తీయబడిన "చైనా స్ట్రైక్స్ బాక్" (చైనా వెనక్కి తరుముతున్నది.) అనే ఫిలిం ప్రచారానికి ధనము వసూలు చేయడానికి బాగా ఉపయోగించింది.

సౌతాంప్టన్, మిడిల్బరో, లండనులలో జపాను ఓడలపై ఎగుమతి దిగుమతుల గావించమని రేవు పనివాండ్రు సమ్మె చేసినపుడు, వారిని బాగా ప్రోత్సహించింది. వీరి ప్రచార ఫలితమే చివరకు జనవరి చివరి వారంలో ఫిబ్రవరి ప్రథమ వారంలోను, డాక్ (రేవు) కార్మికులు యుద్ధానికి పనికివచ్చే ముడిపదార్థాలను ఎగుమతి గావించనందున "హరునా మారూ" అనే జపాన్ నౌక ఖాళీగా తిరిగిపోయింది.

52 లక్షల 5 వేల సభ్యులుగల కోపరేటివ్ యూనియన్, 330,000 ట్రేడ్ యూనియన్ సభ్యులుగల లండన్ ట్రేడ్స్ కౌన్సిలు ఈ కార్మికులను సపోర్టుచేస్తూ తీర్మానించారు. లేబర్ పార్టీకూడ వ్యక్తిగతంగా జపాన్ సరుకుల బహిష్కరించాలంటూ కరపత్రాలు ప్రకటించింది.

చైనా కేంపైన్ కమిటీ ఇతర దేశాలలోని చైనా సహాయ సంఘాలతో సంబంధ మేర్పరుచుకొన్నారు. అక్టోబర్ 10 వ తేదీన— చైనా జాతీయదినాన్ని — అంతర్జాతీయ దినంగా పరిగణించి చైనాకు అంతర్జాతీయ సహకారాన్ని సానుభూతిని చూపాలని తలంచుచున్నారు.

* * *

మలయాలో హిందూదేశ కార్మికులు జపాను గనులను బహిష్కరించుట.

జపాను యజమానుల క్రింద సింగపూరులో చైనావారు కొందరు పని చేస్తూ ఉండే వారు. జపాన్ యెడల అసమ్మతి తెల్పుతూ చైనా కార్మికులు పని మానివేశారు. వారి స్థానే హిందూదేశ కార్మికులను నియమించాలని జపాను వారు ప్రయత్నించారు. కాని విఫలమయినదని సింగపూర్ వార్తలు తెల్పుచున్నాయి.

చైనా నుండి మన జాతీయ కాంగ్రెసుకు వచ్చిన విజ్ఞప్తి ననుసరించి మలయాలోని హిందూ దేశస్థులు, జపాన్ దాడికి ఏవిధంగానూ సహాయం చేయరాదని సందేశం పంపింది. దక్షిణ ఇండియా కార్మిక క్యాంపులలో కరపత్రాలు పంచిపెట్టారు. జపాను వారి ఏజంట్లు, కార్మికులను తీసుకొనడానికి చేసిన ప్రయత్నాలు వ్యర్థమయినయి.

అప్పుడు జపాన్ ఏజంట్లు ఉత్తర హిందూస్థాన్ కార్మికులను గొనిరావాలని మరో ఎత్తు యెత్తారు. స్థానికంగా ఉన్న సిక్కు దేశభక్తులు, గురుముఖి, ఉర్దూ భాషలో కాంగ్రెసు తీర్మాన ప్రకారం జపానుకు సాయపడ వద్దని, చైనా సోదరుల గొంతుల కోయవద్దని తెల్పుచూ కరపత్రాలు పంచిపెట్టారు.

క్వాలా ఖంపూరులో సిక్ గురుద్వార్ వద్ద మే 8 వ తేదీన ఒక సభ జరిగింది. గనుల నుండి అపుడే తిరిగి వచ్చిన ఇద్దరు సిక్కు కార్మికులు, అచ్చటి కష్టాలను వివరించారు. వారి కథను మలయా అంతా వ్యాపింప జేస్తున్నారు. ఏ సిక్కు గూడా జపాన్ గనులలో పని చేయడానికి ఇచ్చగించడం లేదు. ఈ విధంగా, చైనా వారి సమ్మెను, హిందూ దేశీయులచే భగ్నం కావించడానికి చేసిన జపాను వారి ప్రయత్నాలు భగ్నమయినాయి.


పై రెండు వార్తల వలన తెలిసేదేమిటి? ఏనాటికైనా యుద్ధాల నాపగల శక్తి కార్మికులలోనే ఉందని.

ఆర్థిక రాజకీయ పోరాటాల సంఘటిత పోరాటం.




్ర రాజకీయ పాఠశాల





విద్యార్థి బృందము

లగ్నసైజరు కామ్రేడ్ కామేశ్వరరావు పటములో పైన ఉన్నవారు.






విద్యార్థినీ బృందము

[illegible]

[illegible] పటములో పైన ఉన్నవారు







అధ్యాపక వర్గము

కామ్రేడ్స్, మాడభూషి వెంకటాచారి, ఎం.ఏ., సి. రాజేశ్వరరావు
సి. వి. కృష్ణరావు, కంభంపాటి సత్యనారాయణ, ఎం. ఏ.,
అమంచి కృష్ణమూర్తి, పి. వి. శివయ్య, బి. యస్. సి.,(ప్రిన్సిపా
కంభంపాటి సత్యనారాయణ, బి. ఏ. (ఆనర్సు) బి. యల్.



ఉపన్యాసవేదిక

మన రాజకీయాలు

ఫెడరేషన్ పరిష్కారం

భూలాభాయి దేశాయిగారు ఇంగ్లండు సంచారం ముగించి, మొన్న ఇండియాకు తిరిగి వచ్చినప్పుడు కరాచీలో ఒక పత్రికా విలేఖరితో మాట్లాడారు. భారతదేశ సమస్యను బ్రిటిషు ప్రభుత్వం పరిష్కరించక పోతే రాబోవు యుద్ధంలో గ్రేట్ బ్రిటన్కు సహాయము చెయ్యరాదని పలికినారు.

బ్రిటిషు పార్లమెంటుచే పద్దవదనున్న ఫెడరేషన్ను ధిక్కరించ వలసినదేనని హరిపూర్ తీర్మానం చెపుతోంది. మరియు, ప్రజా పరిషత్తు సభచే నిర్ణయింపబడు రాజ్యాంగ విధానమే భారతీయులకు అంగీకారమని స్పష్టంగా చెప్పింది. యుద్ధాన్ని గురించి మరొక తీర్మానంలో, ఇండియా గ్రేట్ బ్రిటన్కు సహాయం చేయరాదని ఖచ్చితమైన భాషలో హరిపూర్ కాంగ్రెసు తీర్మానించింది.

★ ★ ★

డెటిన్యూ ఆత్మహత్య.

దివాకర్ పాత్రా అను యువకుడు 26 సంగల వయస్సు గలవాడు. యీమధ్యనే బెంగాల్ జైలునుంచి విడుదల చేయబడ్డ ఒక డెటిన్యూ విడుదల అయినప్పటినుంచి ఈయన బెంగాల్ నిర్బంధ విధాన ప్రతికూల సంఘము **(Anti-repression committee)** కి సహాయ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. మొన్న 11 వ తేదీని ఈయన ఉద్యోగం కొరకు టాటా నగర్ వెళ్ళి, దొరక్క తిరిగి వస్తూ, రఖామైన్ అను రైలు స్టేషనుకు సమీపంలో ఒక చెట్టుకు ఉరిపోసుకుని చనిపోయాడు.

శ్రీ గణేశ చక్రవర్తి అనే మరొక యువకుడు బెంగాల్ జైల్లో డిటెన్యూగా శిక్ష అనుభవిస్తున్నాడు. అతనికి యీమధ్య టైఫాయిడ్ జ్వరం వచ్చింది. బారిసాల్ ఆసుపత్రికి తీసుకొనివచ్చి చికిత్స యిప్పించుచుండగా అతడు హఠాత్తుగా చనిపోయినాడు.

ఈ విధంగా బెంగాల్లో డిటెన్యూల బాధలు నానాటికి పెరిగిపోతున్నాయి. విడుదల చేసినంత మాత్రాన్ని లాభం కనపడటం లేదు నిరుద్యోగ రాక్షసికి బలికావలసి వస్తోంది. బెంగాల్ పౌరసత్వ హక్కుల సంఘము. నిర్బంధ విధాన ప్రతికూల సంఘం రోజు రోజు డిటెన్యూల కడగండ్లను గురించి యిస్తున్న వివరాలు చదివితే కన్నుల నీరుగార్చని వారుండరు.

★ ★ ★

రాజాజీ అమృత వాక్కులు

ప్రధానమంత్రి రాజగోపాలాచారిగారు యీమధ్య మెంగుళూరులో ఉపన్యాసం చదివితే, ఆశ్చర్యం, ఆశాభంగం కలుగుతుంది యే కాంగ్రెసు వాదికైనా. మంత్రులకు ప్రతిరోజూ వచ్చే లేఖల్ని. పిటిషన్లను మితేలేకుండా ఉన్నదట! [illegible] కాకుండా వాటిని ప్రజల [illegible] "అర్జంటు" [illegible] నల్" అని కూడ వ్రాసి పంపుతున్నారట!

ఇది ఒక ప్రజల ఉపనాధంగా రాజాజీ భావిస్తున్నారు. ప్రజల మంత్రులను ప్రజలు నేరుగా జాబులు. పిటిషన్లు వ్రాయకపోవడం చూచి ఎవరైనా సంతోషిస్తారు. తాము అధికారంలో ఉన్నప్పటికి ప్రజలు గౌరవిస్తూనే ఉన్నారని సంతోషించడానికి మారు. అసంతృప్తిని వెల్లడించడం యేమీ సబబుగా లేదు. ఎవరూ మెచ్చుకోరు.

సివిల్ సర్వీస్ ఉద్యోగస్థులను గురించి రాజగోపాలాచారిగారు వింత వింత అభిప్రాయాలు వెల్లడించారు. ఆసభలోనే, మంత్రులు మెదడువంటి పనులు పురమాయిస్తే, సివిల్ యన్లు అపనులను నెరవేర్చే చేతులు, కాబట్టి నట! వీరూ మనమూ కలిసి ప్రభుత్వంతో పోరాటం సాగించాలట! వీరినుంచి మనము గౌరవం పొందాలంటే మొట్టమొదట మనం వీరియెడల గౌరవంగా మెలగవలెనట! పోలీసుల లంచాలను గురించి సభలలో బహిరంగ పరచక, మంత్రులకు తెలియజేయాలట! బ్రిటిషు ఉద్యోగుల్ని నమ్మటం సత్యాగ్రహ సిద్ధాంతాలలో ఒక సిద్ధాంతమట!

ఇట్టి అమృత వాక్కులపై వ్యాఖ్యానం అనవసరం. బొంబాయి రాష్ట్రం మరొకఅడుగు ముందుకు వేసింది. బహిరంగ సభల్లో యెవరూ సివిలి యన్ ఉద్యోగస్థుల్ని ఖండిస్తూ మాట్లాడకూడదని బొంబాయి ప్రభుత్వం కమ్యూనిక్ ఒకటి జారీ చేసింది.

★ ★ ★

జమీందార్ల అఘాయిత్యాలు.

సంయుక్త రాష్ట్రం అంతా జమీందారీ విధానం క్రిందనే ఉందని అందరికీ తెలుసు, అక్కడి జమిందార్లు కాంగ్రెసు మంత్రుల్ని యేవిధంగా వ్యతిరేకిస్తున్నారో కూడా అందరికీ తెలుసు. ఈమధ్య కొన్ని రోజుల్నించి ప్రతి రోజూ లక్నో జిల్లా కాంగ్రెసు కమిటీ ఆఫీసుకు అనేక మంది రైతులు, విరిగిన చేతులతోను, పగిలిన తలలతోను, వచ్చి యివన్నీ జమీందార్ల అఘాయిత్యాలేనని మొరపెట్టుకొంటున్నారు. బదల్ అనే ఒక కాంగ్రెసు వాలంటీరు తన భూమిని దున్నుకుంటూంటే కొందరు రౌడీలు వచ్చి, అతన్ని చావమోది, పారిపోయారట, వెంటనే గ్రామస్థులువచ్చి పోలీసు ఇన్స్పెక్టర్ను పిలిపించగా, అతడు వచ్చి, దుండగీండ్లను ఎరస్టు చేశాడట. ఎరస్టు చేయబడ్డవాళ్ళలో యిద్దరు జమీందార్లేనట!

యు. పి. లో పరిస్థితులివి. కొంచెం ఇంచుమించుగా ఆంధ్ర దేశంలో కూడా యీ విధంగానే ఉన్నారు. అనేకచోట్ల జమిందార్ల ఏజంట్లు రైతులమీద దౌర్జన్యం చేస్తున్నారు. జమీందార్ల నిరంకుశత్వంవల్ల యీ విధంగా దేశమంతటా అశాంతి వ్యాపిస్తోంది.

★ ★ ★

మైసూరును మించుతోంది తిరువాన్కూరు

తిరువాన్కూర్లో చాలా కాలం నుంచి సంస్థాన కాంగ్రెసు పనిచేస్తోంది. అనేక మంది విద్యార్థులు [illegible] [illegible] [illegible] హక్కుల కొరకు [illegible]. అట్టి సన్న పనిచేయ [illegible] చేయుటకు సంస్థానాధికారులు అనేక సహించరాని ఉత్తరువులు చేస్తున్నారు. [illegible] అనేక అమానుష చర్యలతో బాధిస్తున్నారు. జాతీయజండా తిరువాన్కూర్ సంస్థానంలో యెక్కడా ఎగురకూడదు. సభాస్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అనేక రీతులుగా అరికట్టబడుతున్నాయి. "మళయాళి" అనే పత్రికా సంపాదకుడైన మాధవ వరియార్ను కొన్ని రోజుల క్రిందట యెవరో రోడ్డుమీద అడ్డగించి కొట్టారు. తరువాత కొన్నాళ్ళకు "మలబార్ ఎడ్వకేట్" అను పత్రికా సంపాదకుని కూడా యీవిధంగానే కొట్టారు. పోలీసులకు రిపోర్టు చేస్తే విచారణలేదు. కె. ఆర్. పరమేశ్వరనాయర్ గారు కూడా యిట్టి హింసకే గురి అయారు. శ్రీమతి ఆనీ మ్యాస్కారినీగారు నిద్రించు గదిలో ఒకరోజు రాత్రి దుండగీండ్లు చొరబడి నానా అల్లరిచేసి వెళ్ళిపోయారు. పోలీసు సూపరెంటెంటుకు రిపోర్టుచేస్తే ఈమెదే అపరాధమని జవాబు. తరువాత, మొన్న 18 వ తేదీని తిరువాన్కూర్ సంస్థాన కాంగ్రెసు కార్యదర్శి అయిన కె. పి. నీలకంఠ పిళ్లైగారిని అతి క్రూరంగా రౌడీలు చావబాది పారిపోయారు. ఇప్పుడాయన ఆసుపత్రిలో పడిఉన్నారు.

మొన్న 19 వ తేదీని, త్రివేండ్రంలో 5000 మంది ప్రజలు హాజరైన బహిరంగ సభలో కాంగ్రెసు నాయకుడైన వి. తన్ను పిళ్ళెగారు ఉపన్యసిస్తోంటే. ఇద్దరు రౌడీలు వచ్చి ఆయనను చితుక కొట్టారు. పోలీసు కానిస్టేబిలు ఒకడు వారిద్దరినీ దగ్గర ఉండి తీసుకవచ్చాడు! పోలీసు సూపరెంటెంటు కూడా సమీపంలోనే చూస్తూ నిలుచున్నాట్ట!

మైసూరులో ప్రజా ఉద్యమం బయలు దేరినప్పుడే ప్రారంభించారు నిర్బంధ విధానం. కాని, తిరువాన్కూర్లో అట్లు కాదు. జర్మనీలో హిట్లర్ హయాం జ్ఞాపకానికి తెస్తూంది. కాని. దీన్నే చాలామంది ఆదర్శ ప్రాయమైనదని పిలుస్తున్నారు!

★ ★ ★

విద్యార్థులు - రాజకీయాలు.

ప్రధానమంత్రి బి. జి. ఖేర్గారు అహమ్మదాబాద్లో విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ, మన స్వాతంత్ర్యోద్యమంలో విద్యార్థులు ప్రాముఖ్యమైన (dominant) స్థానాన్ని అలంకరించాలనిన్ని, వారు పోరాటంలో పాల్గొంటే తప్పక మన గమ్యస్థానాన్ని చేరుకుంటామనిన్నీ చెప్పాడు.

కాని. మన రాజధానిలో విద్యాలయాల బయటకూడ విద్యార్థులు చేసే పనులకు అధికారులు చర్య తీసుకోవచ్చుననిన్ని. ఏ మతకక్ష సంస్థలో కాని చేరకూడదనిన్ని యీ మధ్యనే హుకుం ఒకటి జారీ చేశారు మదరాసు ప్రభుత్వం. రాజకీయాలలో విద్యార్థులు పాల్గొనరాదని అనేక సందర్భాలలో మంత్రులు ఉపన్యసించారు! పై హుకుంవల్ల, కాంగ్రెసు సంస్థలోనైనా చేరవచ్చునో చేరరాదో స్పష్టపరిచాడు కారు!

★ ★ ★

హైదరాబాదులో కూడా ఇదే నీతి:

వల్లభాయి వంటి కాంగ్రెసు నాయకులు సంస్థానాధీశ్వరులకు సంస్థాన ప్రజలకు మధ్య జరిగే తగాదాలను, పోరాటాలను పరిష్కారం చేస్తూ [illegible] [illegible] వాస్తవ పట్టాభి గారిని [illegible] సంస్థానంలో అడుగు పెట్టకూడదని నైజాం ప్రభుత్వం నిషేధించింది.

దీన్ని బట్టి గుణపాఠం నేర్చుకోవాలి మనం. ప్రజా ఉద్యమం పెరుగుతుంటే నిరంకుశాధికారులు [illegible] నాయకుల కాళ్ళు పట్టుకుంటారు. కాని ప్రజా ఉద్యమం కొంచెం తక్కువగా ఉంటే హైదరాబాదులో మాదిరిగా, వి త్తనమే చల్లకుండా జాగ్రత్త పడతారు. కాబట్టి, హైదరాబాదు సంస్థాన ప్రజలు తామే ఉద్యమాన్ని లేవదీయవలసి యుంటుంది. ఇతర సంస్థానాల మాదిరిగా వెంటనే కాంగ్రెసు కమిటీలను స్థాపించాలి. విరివిగా సభ్యులను చేర్పించాలి. పౌరసత్వ హక్కులకై పోరాడాలి.

రైతు లోకము

(3 వ పేజీ తరువాయి)

జిల్లా రైతు మహాసభను జరుపుటకును, స్వామి సహజానంద సరస్వతి, రంగాగార్లను ఆ సభకు ఆహ్వానించుటకును, (10) కామ్రేడ్స్ అల్లూరి సత్యం ప్రభృతులపై ఆంగ రాగ కాంగ సంఘము వారు తీసుకొన్న చర్యను ఖండిస్తూ (11) కాన్పూరు సమ్మెదార్లను అభినందిస్తూ (12) చింతలపూడి తాలూకా జమీందారీ రైతులను సత్యాగ్రహము ప్రారంభింప వలసినదిగాను, తీర్మానములు గావింపబడెను.

ది 1"-6-38 న మద్రాసు ప్రభుత్వ రివిన్యూ మంత్రి గా. ప్రకాశంగారు ఏలూరువచ్చినప్పుడు ప॥ గో॥ జిల్లా రైతు సంఘమువారు పై మీటింగు తీర్మానముల సారాంశమును మెమోరాండమురూపములో సమర్పించిరి.

దివి తాలూకా రైతు మహాసభ

ది 4—6—38 న పై మహాసభ పిడికిటి రామకోటయ్యగారి అధ్యక్షతను పెదకళ్ళేపల్లిలో జరిగెను. కాట్రగడ్డ వెంకట నారాయణరావు **M. L. A.** గారు సభా ప్రారంభోత్సవమును గావించిరి. సభలో ఎస్టేటు లాండు ఆక్టును సవరించుటను గూర్చి మొదలగు విషయములపై అనేక తీర్మానములు గావింపబడెను.

పండిత విల్లూరు గ్రామకాంగ్రెసు కమిటీ సమావేశమై "జిరాయితీ భూములు కొనుక్కొని ఇండ్లు కట్టుకొన్న స్థలములపై శిస్తు వసూలుచేయుటను అపుదల చేయవలసినదిగా అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వమును కోరవలసినదిగా" హెచ్చరించుచున్నది.

నేటి ప్రపంచం

స్పానిష్ యుద్ధం

స్పానిష్ యుద్ధం మామూలుగానే సాగుతూంది. కాస్టెల్లన్‌వద్ద ఇటుపక్షాలు కేంద్రీకరింపబడినయి. విద్రోహులను జనరల్ అరండా నాయకత్వం వహించి నడుపుతున్నారు. కాస్టెలన్ పట్టుబడిందని విద్రోహులూ, లేదని ప్రభుత్వమూ ప్రకటించాయి.

మెడిటరేనియన్ ప్రాంతాలగూడ విద్రోహులను రిపబ్లిక్ సైనికులు వెనక్కి తరిమి వేశారు. ఫ్రాంకోకు విజయ మూలస్యమైన కొలదీ దౌర్జన్యంకూడా హెచ్చు పెరుగుతుంది. వలన్షియాపైనను, కాస్టెలన్ చుట్టు ప్రక్కల నున్న గ్రామాలలోను బాంబుల కురిపించుతున్నారు. ఆలికాంటి వద్ద బాంబులవలన ఒక ప్రభుత్వ నౌక మునిగిపోయింది. ఇక బార్సిలానాకు జవహర్‌లాల్ వెళ్ళిన తర్వాత 3 సార్లు బాంబుల గురిపించడం జరిగింది.

కాని బాంబుల బాధ మామూలే అయిపోయింది స్పానిష్ ప్రజలకు. ఈ మధ్యనే ఫ్రాంసుకు పరిగెత్తిన యోధుల (లాస్ట్‌డివిజన్) ను నిరాయుధుల గావించి ఫ్రాంసు తిరిగి పంపించింది స్పైనుకు. ఆ డివిజనులో 1150 మంది ఉన్నారు. వారందరిలో 80 మంది తప్ప అందరూ ప్రభుత్వ పక్షానికే తిరిగి వెళ్ళారు. బాహ్యాలికంగా బాధలకు తట్టుకోలేకో—సరియగు ఆయుధాలు లేకనో — పారిపోయినా వారికి దేశభక్తి పోలేదు.

సామాన్యంగా తటస్థంగా ఉండే పరాయి దేశాలకు పారిపోయి నపుడు వారిని నిరాయుధులగావించి వారిష్టం వచ్చినచోటికి పోనియ్యడం మర్యాద. ఫ్రాంసుకూడా అలాగే చేసింది. ఎవరిష్టంవచ్చిన పక్షానికి వారు వెళ్ళవచ్చునన్నది. కాని విద్రోహుల పక్షానికి వెళ్ళింది 80 మంది మాత్రమే. తిరిగి దేశానికై పోరాడ వచ్చిన వారిని స్పైన్ ప్రభుత్వ విదేశమంత్రి అహ్వానించారు. ఆహ్వానిస్తూ ఒక ఉపన్యాసం గావించారు. రాజీకోసం తంటాలు పడుతున్నారని ప్రకటింపబడిన వార్తలన్నీ అబద్ధమంటూ విజయం పొందేవరకు పోరాడుతామంటూ ప్రకటించారు.

[illegible] అనుభవం గడించుకొని రావ [illegible] నెహ్రూ స్వయముగా బార్సిలా[illegible] ఫ్రాంకో దౌర్జన్యాలుచూచారు. అతని కండ్ల యెదుటనే బార్సిలోనాపై అనేకసార్లు బాంబుల గురిపించారు. రిపబ్లిక్ ప్రభుత్వ ధైర్య [illegible]లకు, ముఖ్యంగా కమ్యూనిస్టు నాయ[illegible] పాషనారా యొక్క కార్యదీక్షకు [illegible]ంచారు నెహ్రూ.

[illegible] వెళ్ళిన నెహ్రూ పండితుడు అచటి [illegible] బ్రాడ్‌కాస్టు చేసారు. ఇందువల్ల [illegible] పీడిత జనసామాన్య సానుభూతి వారలకు తెలియచేసిన వాడైనారు నెహ్రూ. అందులకు అభినందించాలి.

ఫాసిస్టుల తహతహ

త్వరలో ఫ్రాంకో విజయం పూర్తి కాదేయని ఫాసిస్టులు తహతహ లాడుతున్నారు. ఆంగ్లో ఇటలీ ఒడంబడిక జరిగినా, దాన్ని అమలు పరచడానికి స్పైన్ ఒక సమస్య. ఇది తేల లేదని [illegible] నంతా[illegible] దీని విషయమేనని [illegible] స్తుంది. [illegible] ఫ్రాంసు [illegible] రిపబ్లిక్ [illegible] వచ్చి[illegible] ఆలస్యం: నిజమే: ఇటలీ [illegible] అనే [illegible] ఇలో ఉంటో, ఒక్కదెబ్బలో స్పైన్ ప్రభుత్వం ఫేసిస్టుల నణచియుండేది. న్యాయమైన ప్రజా ప్రభుత్వానికి ఫ్రాంసు సహాయం చేస్తేతప్పా? అయినా ఫ్రాంసు ఎంత సహాయం గావించుతున్నది అనేదే ప్రశ్న.

ఇలా ఇటలీయేగాదు ఫ్రాంసును ఎదుర్కొన్నది. డలడియర్ ప్రభుత్వాన్ని — స్పైన్ యుద్ధం పొడిగింపబడటానికి కారణం తమ ప్రభుత్వమే నంటూ ఫ్లాండిన్ నిందించారు. ఇటలీ ఒత్తిడి ఎక్కువయినకొలదీ బ్రిటన్ తలలొగ్గుతున్నది ఫాసిజానికి.

బ్రిటిష్ నావలను ముంచడాన్ని గురించి ఛాంబర్లేను గావించిన ప్రకటన జూచితే రోజు రోజుకు బ్రిటన్ ఎలా ఫేసిస్టు సహాయకారి అవుతుందో తెలుస్తుంది. భయంకర యుద్ధ ప్రదేశాలలోనికి వర్తక నౌకలను తీసికొని పోవడం వారిదేతప్పట. ఇప్పుడు కల్గజేసికొంటే శాంతికి భంగం కాబట్టి ఏమీ మాట్లాడరాదట. ఇలాఉంది బ్రిటన్‌నీతి. ఈ ప్రకటనతో ఫ్రాంకో మరింత గట్టిపడ్డాడు. ఇక ఆలడిష్టం వచ్చినట్లు నౌకల ముంచుతాడనటంలో సందేహమేముంది?

బ్రిటన్ తాను లొంగిపోవడం గాకుండా ఫ్రాన్సును కల్పుకోవాలని చూస్తుంది. స్పైన్‌కు ద్రోహం ఫ్రాన్సుచేస్తే ఫ్రాంకోవిజయం పూర్తి అవుతుంది. ఆంగ్లో ఇటలీ సంధి అమలు జరుగుతుంది. ఇదీ బ్రిటన్‌కోర్కె. ఫాసిస్టుల ముఠాతోగల్పి, స్పైనుకు ద్రోహం చేయించి రష్యా—ఫ్రాన్సుల స్నేహం భగ్నం చేయాలని ఫాసిస్టులు ఎత్తువేస్తున్నారు. బ్రిటన్ అందుకు సాయపడుతున్నది. కాని ఫ్రాంసు ప్రజా సామాన్యం ఆపిందీ ఆటను.

నాజీ వేట

జకోస్లొవేకియా విషయములోనే ఫ్రాంసు బోల్తాగొట్టితే బాగుంటునని ఆలోచించింది బ్రిటన్. కాని గట్టిగా నిలబడటం చూచి, తానూ మర్యాదగా ఫ్రాంసును సపోర్టు చేసింది.

జకోస్లొవేకియాలో నెమ్మది నెమ్మదిగా ముష్టణ-పైపైన జరిగే అట్టహాసం-తగ్గిపోతూ ఉంది. గిల్లి కజ్జా పెట్టుకొనే చేష్టలు జర్మనులకు లాభం లేదని దృఢమౌతున్నది. హోడ్జా దృఢనిశ్చయం, కొంతవరకు బాగానే ఉంది. అతడిదివరకు ప్రకటించిన సాట్యూటరీ ఆఫ్ నేషనాలిటీస్‌నే బలపరుస్తున్నారు కార్మిక నాయకులు. కాని జర్మనుల ఒత్తిడి దానిని రద్దు చేయాలని.

జకోస్లొవేకియాను మింగే యత్నం ఫలించలేదు హిట్లరుకు. ఆస్ట్రియాలో ప్రజల అగచాట్లు విపరీతంగా ఉన్నాయి. షూషినిగ్, అతని అనుచరులు. నాజీ క్యాంపులలో తీవ్ర నిర్బంధాలకు గురి అవుతున్నారని, అతనిపై బూతులవర్షం కురిపిస్తూ రేడియో ద్వారా నాజీలు అల్లరి చేస్తున్నారని కొన్ని పత్రికలు ప్రకటించుచున్నాయి. [illegible] నాజీ [illegible] ఇం[illegible] అగచేడు. [illegible] [illegible] చేస్తున్నారు. [illegible] లోపలనే 10 లక్ష[illegible] యూదులు జర్మనీని విడిచిపెట్టి పోయారు. [illegible] కాన్సంట్రేషన్ క్యాంపులు రా[illegible] కీయ ఖైదీలకు అక్కడ మామూలు. యూదులను వేపుకో కార్మిక హితావి లాయులను. కాస్త పౌరసత్వ హక్కుల గోడు వారిని క్రూరంగా అణచుతున్నది నాజీ ప్రభుత్వము.

చైనా-జపాను యుద్ధం

చైనా జపాను యుద్ధ తీవ్రత కొంత వరదల వల్ల తగ్గిందని తెల్పవచ్చు. యాంగిట్సీ, పసుపు నదులు పొంగడంవల్ల, ఇరుపక్షాలకు చాలా ఇబ్బంది కలుగజేసింది. వరదల వలన ఎందరో చైనావారు నిరాధారులయారు. వీనిని ఎదుర్కొనడంలో ఇరుపక్షాలు తీవ్ర ప్రయత్నాలు గావించినయి. కాని ఇదే సమయమని షాన్సీ రాష్ట్రంలో 2 లక్షలమంది చైనావారు ప్రవేశించి, జపాను పట్టుకొన్న పట్టణాలను కూడ వశపరుచుకొంటున్నారు. ఇది జపాను కూడ అంగీకరించింది. ఆంకింగ్‌వద్ద కూడ చైనా సైన్యాలు జపానును తిరగగొట్టినయి. విదేశాంగ మంత్రి యుగా కీ.మధ్య చైనాలోని కమాండర్ ఇన్-చీఫ్, ఒకవిచిత్రమైన ప్రకటన గావించారు.

"బ్రిటనుతో మాకు విరోధం లేదు—ప్రాత స్నేహం కాపాడుతాం." అంటూ. దాని అర్థం ఏమిటి? ప్రాచ్య ప్రదేశాలలో ముఖ్యంగా జపానుకు బ్రిటన్‌కు ఎక్కువ పోటీఉంది. అలాగే అమెరికా జపానులకు. అంటాటపుకు "మాకు విరోధం" లేదని ప్రకటించడంలోని ఉద్దేశ్యం లేకపో లేదు. జపాన్ అనుకొన్నంత సులభంగా జయించలేదు. రోజు రోజుకూ యుద్ధం కష్టతరమౌతున్నది. ఇలాంటి సమయంలో తక్కిన దేశాలలోకూడ విరోధం పెట్టుకొంటే లాభంలేదు. ఇదివరకు బ్రిటనకు విరుద్ధంగా ఎంతో నీచమైన ప్రచారం సాగింది జపాన్‌లో. ప్రస్తుతం బ్రిటన్ మొదలయిన దేశాలతో ఏదో మంచిగాఉంది తాను జయించిన ప్రదేశాలనైనా కాపాడుకోవలెనని జపాన్‌కోర్కె. అందుకనే తన క్రిందనున్న "కీలుబొమ్మ ప్రభుత్వాలు"ద్వారాసంధిచేసికోండని చైనాప్రభుత్వానికి చెప్పిస్తున్నది. నిజంగా జపాను చేసిన దుష్కృత్యానికి జపాను సైనికులుగావించేదుష్కృత్యాలకు అన్ని అవమానాలు సహించి పళ్ళం గడపుకునే బ్రిటన్‌గాబట్టి గాని, ఈసారికి యుద్ధానికి తయారు గావలసిఉంది. అయితే యుద్ధానికి ఈరోజులలో రోషం మాత్రమే పనికిరాదుగా!

జపానుకు సోవియట్ రష్యా ప్రభుత్వం ఒక విజ్ఞప్తి పంపింది: దానిలో పౌరులను అమాయకులను బాంబులతో హతమార్చవలదని. జపాను రష్యాకు ఇలా విజ్ఞప్తి పంపే అధికారం రష్యాకు లేదని, అయినా ఆ విజ్ఞప్తిలో ఉన్న విషయాలు సత్యదూరమనితెల్పిందిజపాన్. చైనా రష్యాకోర్కెకు బదులుగా తానూ ఒక మనవి గావించింది. "అయ్యా, మీరుకూడ చైనాకు సహాయం చేయడం ఎందుక మానివేయకూడదు?" అని అంటూ. ఈ ఉత్తర ప్రత్యుత్తరాల వలన చైనా యుద్ధంలో జపాన్ రష్యాల [illegible] లోకానికి ఈ ప్రమాణం ప్రవర్తించవారునే.

ఎన్నో ఏండ్ల నిదప తండ్రీ కొడుకులకు సఖ్యత గల్గింది. జంగ్-కే-షైక్ తనయుడు జంగ్-చింగ్-కో తండ్రితో గలిసాడు. అతని పక్షం ఐయిన కొమింగ్‌టాంగ్ పార్టీలో సభ్యుడుగా చేరాడు.

జంగ్-చింగ్-కో సోవియట్ రష్యాలో విద్య నభ్యసించాడు. జంగ్-కే-షైక్ కమ్యూనిస్టులను తీవ్రంగా అణచినపుడు ఇతడుకూడా రష్యాకు పోయాడు. తన తండ్రిచేసిన క్రూర కృత్యాలను సహించలేక "నేను జంగ్-కే-షైక్ కొడుకునని చెప్పు కొం టా ని కి సిగ్గుపడుతున్నాను." అని వాపోయాడు.

ఈనాడు సంయుక్త సంఘటన వలన కమ్యూనిస్టులకు, జాతీయ వాదులకు రాజీ కుదిరి జపానుతో కలిసి పోరాడుతున్నారు.

తండ్రీ కొడుకులయినా, భిన్న రాజకీయ దృక్పథాలున్నపుడు బంధుత్వం ఒకరి నొకరిని నడుకో[illegible]డానికి అడ్డురాదు....

సోవియట్ యూనియన్ వార్తలు

(7 వ పేజీ తరువాయి)

చెలరేగిన ద్రోహుల కుట్రల పరంపరలు. రష్యా అభివృద్ధి తీవ్రత ముందర అన్నీ నిష్ఫలమయి పోతున్నాయి. రష్యాలోని కార్మిక నియంతృత్వం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కింద తగు జాగరూకత గానుండి యెప్పటికప్పుడు అంతర్జాతీయంగా తలెత్తుతున్న దానిని అణగ ద్రొక్కుతున్నది.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ, బెజవాడ

రాబోవు ఆగష్టులో పై మహాసభ బెజవాడలో జరుగుతుంది. ఆమహాసభ సందర్భంలో జరిగే వూరేగింపుల్లోనూ, వుత్సవాల్లోనూ, పాడడానికి తగిన గీతాలు కావాలి. ఆంధ్ర విద్యార్థ్యుద్యమానికీ, ఆంధ్రరాష్ట్ర సమస్యకు సంబంధించి, ఆంధ్రతేజాన్ని వెలువరుస్తూ ఆవేశ పూరితాలై వుండాలి. ఆమోదాన్ని బడసిన గీతాలన్నీ మహాసభ నాటికి పుస్తకరూపంగా ప్రచురింప బడతాయి. ఉత్తమ గీతాలకు తగిన బహుమతులీయ నిర్ణయింపబడింది. ప్రచురణార్హత పొందిన గీతాల హక్కులన్నీ బెజవాడ విద్యార్థి సంఘానివే. గీతాలన్నీ మా కార్యాలయానికి జూలై 10 వ తారీఖులోగా చేరాలి. ఆంధ్ర కవిశేఖరులంతా మా ఉద్యమానికి చేయూత నీయాలని ప్రార్థన.

బి. ఏ. రామచంద్రరావు,
ప్రచుర[illegible] శాఖాధికారి
ఆహ్వాన సంఘ కార్యాలయం,
ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ, బెజవాడ.

అతివాద గ్రంధ మండలి వారి విజ్ఞప్తి.

పాఠక మహాశయులు, చందాదారులు, మండలి యొక్క ప్రచురణముల ధర హెచ్చుగానున్నదని ఆందోళన పడుచున్నట్లు తెలియుచున్నది: "1922 మన్యములో రైతుల తిరుగుబాటు" అను పుస్తకము, మొదటి దగుటచే మండలి యొక్క వృద్ధికై చందా ధర రు 0-12-0 లు నియమింప వలసి వచ్చినది.

మరియు యీ గ్రంధము కొరకు చాలా ద్రవ్యము ఖర్చు చేసి యుంటిమి. తదుపరి పుస్తకము యొక్క రాబడివల్ల తదితర గ్రంధములను త్వరలో రప్పింప గలందులకు ఆశించితిమి.

మండలిలో రాబోవు గ్రంధములు చాలా వరకు, చందా వెల రు 0-10-0 లోను, మరొక రకము రు 0-5-0 లలోను వెలువడుచుండును. అనగా 200 పేజీలకు పైగా ఉండునవి రు 0-10-0 లున్నూ 200 పేజీలకు లోపుగా యుండునవి రు 0-5-0 లున్నూ నియమింప బడును.

కనుకనే "స్టాలిన్ ఉపన్యాసము" రు 0-5-0 ధరతో నుంచితిమి. పేజీలు హెచ్చు తగ్గులపై పాఠకులు సంకోచింపరని మా యుద్దేశము. ఏలన సుమారు 200 పేజీలు గల "37లో మాస్కో" అను పుస్తకమున్నూ, సుమారు 150 పేజీలలో 28 పానుల దళసరి గల గ్లేజు కాగితము మీద ముద్రించుచున్న "విలువ, ఖరీదు, లాభము" అను పుస్తకము రు 0-5-0 ధరకే వెలువడు చున్నది. కనుక ప్రథమములో వెలువడియున్న రెండు గ్రంధముల విషయమై పాటించక రాబోవు గ్రంధములను పరిశీలించి మండలి యొక్క ముఖ్యోద్దేశమును గమనింప గల్గుదురని నమ్ముచున్నాము.

ఈ అతివాద గ్రంధ మండలి కేవలము చందాదార్లకు చాల సులువుగా యుండును. సంవత్సర చందా రు 1/- ఒక రూపాయి చెల్లించు వారికి సదుపాయములు మెండు. కనుక ఆంధ్ర మహా జనులెల్లరు వెంటనే మండలిలో సభ్యులుగా చేరి తగు స్వల్ప ధరలకే పుస్తకములను పొంది ప్రోత్సాహింప గోరెదము.

మరియు, కాంగ్రెసు వర్కర్లు, రైతు యువజన, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలలో యుండు వారెవరైనను ఆయా సంఘాధ్యక్షుల యొక్క గాని కార్యదర్శుల యొక్క గాని శిఫార్సులచే దరఖాస్తులను పంపే యడల వారిని ప్రత్యేకపు రేటుతో, అనగా సం॥ చందా రు 0-8-0 లకే చందాదారునిగా చేర్చుకొనుదుము. పుస్తకము యొక్క అసలు రేటులో సగము రేటుకే వి. పి. ల ద్వారా పుస్తకములు పంప గల్గుదుము వి. పి. చార్జీ వారే భరించవలయును. అట్టివారు హెడ్ ఆఫీసునకు మాత్రమే వ్రాయవగును.

చందాదార్లు విరివిగాను హెచ్చుగాను చేరిన కొలది, చాల తక్కువ ధరలకే పుస్తకమును యివ్వ గల్గుదుమని ఆశించుచున్నాము.

ఏజంట్లకొక మాట.

R. R. రైల్వే పాసు, అందిన వెంటనే మండలికి తెలియపర్చ గోరెదము. లేని యడల మండలి చాల నష్టములకు లోనగునని తెలిసికొన గోరెదము.

ఇట్లు,
సి. వి. సారధి.
మేనేజరు.
అతివాదగ్రంధమండలి,
గుంటూరు.

లేఖలు

కొల్లూరు రజకులపై గ్రామస్థుల బహిష్కరణ.

కొల్లూరు గ్రామములోని రజకులు గ్రామస్థులను తమకు సంవత్సర మొత్తంమీద యిచ్చే (యిద్దరు మనుష్యులకు 16 మానికలు) ధాన్యముగాక అన్నము కూడా పెట్టమని లేనియెడల తమకు చాలా యిబ్బందిగా యున్నదని ప్రతి అమావాస్య నెలవుగా యివ్వవలసిన దనియు తమచే యితరమైన పనులు నిర్బంధముగా చేయించుకోవలదనియు తమ రజక సంఘము తరపున అడిగినారు. అందులకు గ్రామస్థులు అధిక సంఖ్యాకులు 6—5—38 తేదీన సమావేశమై రజకుల కోర్కెలకు నిరాకరించి, సంఘము మానుకోమనియు పూర్వ పద్ధతినే నౌకరి చేయవలసినదనియు లేనియడల రజకులను తాము బహిష్కరించెదమని చెప్పి 6-5-38 తేదిన బహిష్కరణ ప్రారభించినారు. సుమారు 50 రజక కుటుంబములు యీ బహిష్కరణకు గురియైనది. ఆ దినముననే గ్రామస్థులు రజకుల పువయోగించుకొను చాకిరేవు బండలు సీటిలోనికి త్రోయుట, నుర్రము చేసి ఆరవేసిన వస్త్రములపై బురద, పేడ, చిమ్ముట రజకుల పశువులను బందిలిదొడ్డికి తోలుట మొదలగు పెక్కు దౌర్జన్యములు చేయుచున్నారు. రజకులు యీ పరిస్థితులు తాలూకా, జిల్లా, రాష్ట్రకాంగ్రెసు కమిటీలకు తెలుపుచు రాజీని కేవలపినదిగా కోరుచున్నారు. తాలూకా జిల్లా కాంగ్రెసు కమిటీవారు రాజీపర్చుటకు వచ్చి ప్రయత్నించగా గ్రామస్థులు ఒప్పుకొనలేదు. స్థానిక పోలీసు అధికారులు వుభయ పక్షములోను కొంతమందిని 107 సెక్షను క్రింద బైండోవరు చేసినారు. నానాటికి తగాదా బలమగుచున్నది గాన రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు కూడా రాజీచెప్పుటకు పూర్తి ప్రయత్నములు చేయవలసినదని కోరుచున్నాను.

ఇట్లు,
చింతల సూర్యనారాయణ.
తాలూకా కాంగ్రెసు వర్కింగు కమిటీ మెంబరు
16—6—38.

* * *

"నేషనల్ ఫ్రంటు" పై నిషేధం

మేము కొంతకాలం నుండి మా సింగపూర్ ఏజంటుకు నేషనల్ ఫ్రంటు బండిల్సు, పంపుతూ వచ్చాము. కాని ఒక్కటి గూడ అతనికి చేరకపోవడం ఆశ్చర్యం. అందుకని ఒక చిన్న పాకెట్‌ను రిజస్టర్డు పోస్టు ద్వారా పంపాము. అది మళ్లా మాకు తిరిగివచ్చింది. ఉద దీయనైనా లేదు. పైన ఒకనోటు "నిషేధ ప్రచురణ - దిగుమతి నిషేదింపబడింది" అని ఎర్ర అక్షరాలతో వ్రాసిఉంది. కాని ఇది వ్రాసిన వారెవరో: కస్టమ్సు ఆఫీసరు ముద్రగాని, సి. ఐ. డి. శాఖ ముద్రగాని లేనే లేదు:

సింగపూర్‌లో పోస్టల్ అధికారులే కస్టమ్సు అధికారులుగాను, సి. ఐ. డి. అధికారులుగాను పని చేస్తారు గాబోలు.

అన్ని జాతీయ పత్రికలు ఇలాగే నిషేదింపబడుతున్నవా లేక ఆ గౌరవము ప్రత్యేకంగా "నేషనల్ ఫ్రంటు"కే దయచేస్తున్నారా?

ఇట్లు
మేనేజరు
నేషనల్ ఫ్రంటు.

తూర్పు గోదావరి జిల్లా ఆర్థిక రాజకీయ పాఠశాల, రాజమండ్రి.

ఏదేశమైనా, ఆర్థికంగానూ, రాజకీయంగానూ, వైజ్ఞానికంగానూ అభివృద్ధిచెందాలంటే అందుకు తగిన విద్యావిధానం అమలులో ఉండడం అవసరం. స్వాతంత్ర్యాన్ని స్వేఛ్ఛగా అనుభవిస్తున్న అనేక దేశాలు యీ విధంగా ఎంత ఔన్నత్యాన్నందు విస్తున్నాయో ప్రపంచ చరిత్ర తెలిసిన వారికి వేరే చెప్పనక్కరలేదు. కాని పరతంత్రతలో మునిగియున్న మన భారతదేశం వంటి బానిసదేశాలు యీవిషయంలో ఎంత అధోగతిలోవున్నాయో, నానాటికి అధోగతిపాలై అణగద్రొక్కబడి, అతిహీనంగా చూడబడుతున్నామో మన మెరుగుదుము. నిశ్చయంగా నిరాటంకంగా వలస దేశాలలో తమ ఆర్థిక దోపిడీని సాగించడానికి సామ్రాజ్యవాదులు తమ పాలిత వలసదేశాలను అజ్ఞానాంధకారంలో శాశ్వతంగా వుంచడానికి సర్వవిధాలా ప్రయత్నం చేస్తున్నారు: చేస్తారు. ఆదేశాలలో వారి రాజ్యాంగయంత్రం నిరాటంకంగా సాగిపోవటానికి కావలసిన సేవకులను తయారుచేసుకోడానికి ఎంతవరకు అవసరమో అంతవరకే వారి విద్యావిధానం ఉపయోగిస్తుంది. దానికి 'ఉన్నతవిద్య' అని వారెంత పెద్దపేరు పెట్టినా అది బానిన విద్యయే అవుతుంది.

అట్టితరి మన దేశం ఈదుర్భర దారిద్ర్యము నుండి విముక్తి చెందాలంటే, సామ్రాజ్యవాదుల హద్దూపద్దూలేని ఆర్థికదోపిడినుండి రక్షింపబడి నిజమైన ప్రజారాజ్యాన్ని స్థాపించాలంటే, దేశాన్ని అన్నివిధాలా ఉన్నతమార్గానికి గొంపోవాలంటే, ప్రజలలోఅవసరమైన ఆర్థిక, రాజకీయ విజ్ఞానాన్ని పెంపొందింప జేయుటకు నడుము కట్టాలి. నేడు ప్రజాసామాన్యంలోప్రబలియున్న 'నౌకరీకొఱకే విద్య' అనే బానిసతత్వాన్ని రూపుమాపాలి. "దేశాభివృద్ధికి ప్రజాక్షేమానికే విద్య నభ్యసించాలి. అందుకొఱకే దాన్ని వినియోగించాలి." అనే సద్భావాన్ని పురిగొల్పాలి. ప్రభుత్వం ప్రజలదైనప్పుడు యీ పని ప్రభుత్వమేచేస్తుంది. కాని ప్రభుత్వం మనది కానప్పుడు మన ప్రభుత్వ స్వార్థపరత్వ వైఖరి మనకు స్పష్టమైనప్పుడు మన కర్తవ్యాన్ని మనమే నిర్ణయించుకోవాలి. ఏబది సంవత్సరాలుగా మన దేశంలో కాంగ్రెసు సంస్థ స్వాతంత్ర్యం కొఱకు పోరాడుతోంది. అనేక ఉద్యమాలను నడిపింది. కాని అవసరమైన ఆర్థిక, రాజకీయ విజ్ఞానాన్ని కలుగజేయలేక పోయింది. కొద్ది సంవత్సరాల నుండి మన దేశంలో అందు ముఖ్యంగా ఆంధ్రదేశంలో ఆర్థిక, రాజకీయ పాఠశాలలు స్థాపించి విద్య గరపుచున్నారు.

ఇట్టి పరిస్థితుల్లో మన తూర్పు గోదావరి జిల్లాలో ఒక పాఠశాలను నడపాలనే ఉత్సాహం చాల రోజులనుండి మాకుగలదు. ఇంతవరకు అనేక పరిస్థితులు దాని కడ్డుగట్లుగా వున్నా, జిల్లావాసులపై భారంమోపి జూలైనెల 15 వ తేదీనుండి 4 వారములు రాజమండ్రిలో పాఠశాల నడుప నిశ్చయింపబడినది. ఆర్థిక, రాజకీయ శాస్త్రాలను పరిశీలించి వాటి సమతులో పెట్టి, ప్రత్యక్ష పోరాటంలోను, ఉద్యమంలోను పాల్గొని పనిచేయుచున్న అనుభవజ్ఞులచే ప్రజా సామాన్యం యొక్క ఆర్థిక సమస్యలతో ఇరుపక్షపాతాన్ని [illegible] రాజకీయ పోరాటంతో [illegible] వల్ల మన స్వాతంత్ర్యపోరాటం యేవిధంగా అభివృద్ధిచెంది తీవ్రతరమౌతోందో స్పష్టీకరింప బడుతుంది. దీనితోబాటు ప్రపంచరాజకీయాలు రాజకీయ నిర్వచనంతో కూడిన ఆర్థిక శాస్త్రం, భౌతికవాదంతోకూడిన భారతదేశచరిత్ర, కార్మిక కర్షకుల ప్రస్తుతస్థితి, ప్రపంచజ్ఞానం మొదలగు అనేకవిషయాలు బోధించబడతాయి. వివరాలతో కూడిన కార్యక్రమం వేరే ప్రకటించబడుతుంది. జిల్లాలోని వివిధప్రాంతములనుండి, ఉత్సాహవంతులును, స్వాతంత్ర్యప్రియులు నగు 50 మంది విద్యార్థులు చేర్చుకోబడుదురు. భోజనం ఫలహారం వగైరా సదుపాయములు చేయు నిమిత్తం రూ 8—0—0 తీసుకోబడును. చేరగోరువారు యీ జూలై నెలాఖరులోగా ఆర్గనైజరుగారికి దరఖాస్తులు పంపవలెను.

జిల్లాలోని దేశాభిమానులు, స్వాతంత్ర్యప్రియులు, సామ్రాజ్య వ్యతిరేక సంస్థలు, విరివిగా ధన, వస్తురూపమున సహాయపడి పాఠశాలను జయప్రదముగావించి యిక ముందు గూడ ఇట్టి పాఠశాలలనేకములు నడిపి స్వాతంత్ర్య యోధులను తయారుచేయుటకు ప్రోత్సహించెదరని నమ్ముచున్నాము. విరాళములు పంపగోరువారు యీక్రింది చిరునామాకు పంపవలయును.

ఆంధ్రరాష్ట్ర ఏజన్సీ ప్రజల సంఘము,
రాజమండ్రి.
ఇట్లు
పుసులూరి కోదండరామయ్య.
15 జూన్ 1938. ఆర్గనైజరు.

* * *

అన్నవరం పోలీసు సబ్ యినస్పెక్టరుగారి నిష్కారణ దౌర్జన్యము.

అన్నవరం పోలీసు సబ్‌యినస్పెక్టరుగారు సరదాకు కుస్తీ పందెములను యేర్పాటు చేయుచున్న అన్నవరం హరిజనులను వారి యింటికి పిలిపించి నిష్కారణముగా కొట్టినారు. అందు ముగ్గురకు రక్తపు గాయములు తగిలినవి. బస్సులో పోవుచున్న చేబ్రోలు గ్రామస్థులిద్దరు గొల్లప్రోలులో కారు చార్జీ విషయములో కారు కండక్టరుతో వివాదపడుచుండగా ఆ యిద్దరిని సదరు కారులో ప్రయాణము చేయుచున్న సదరు యినస్పెక్టరుగారు బెత్తముతో కొట్టినారు. 30—5—38 ప్రొఫెసరు మోరీసు సర్కసు కంపెనీవారు అన్నవరములో ఆట ప్రదర్శించుటకు ముందు లైసెన్సు యున్నప్పటికిని లేదను నెపముచే ఆట కట్టివేయమని బ్యాండు వాయించువారిని టిక్కట్లమ్ము వానిని కొట్టినారు. నిజకారణము యినస్పెక్టరుగారి యిష్టము వచ్చినవారిని ఆటలోనికి కంపెనీవారు రానివ్వలేదట: వీరి నిష్కారణ దౌర్జన్యమువల్ల యీ చుట్టుపట్ల గ్రామస్థులు చాల భీతిల్లుచున్నారు. తుని తాలూకా కాంగ్రెస్ కమిటీ వారి ఆర్డరు ప్రకారం సదరు వర్కింగు కమిటీలో మెంబరునైన నేను విచారించి దెబ్బలు తిన్నవారి ఆసామీలవద్ద స్టేటుమెంట్లు పుచ్చుకున్నాను. జిల్లా కాంగ్రెసు కమిటీకి కూడా తెలియచేయడమైనది. ప్రజలు మిక్కిలి భయభ్రాంతులై కాంగ్రెస్ సహాయమునకు ఎదురు చూచుచున్నారు. గాన యీ విషయములో జిల్లా కాంగ్రెస్ కమిటీవారు తగినచర్య తీసుకొనుటకు ప్రార్థించుచున్నాను.

కొండంగి [illegible] గంటి [illegible]
తుని. [illegible]

విద్యార్థులూ : రాజకీయాలు

మదరాసు ప్రభుత్వ ప్రకటనకు విద్యార్థుల అసమ్మతి

శ్రీ కిస్సా వాసుదేవరావు

ప్రభుత్వ ప్రకటన

(1) "ఏ పాఠశాలలు గాని, కళాశాలలుగాని యే విధమైన దండనను చేసుకొనుటకు నిర్బంధము లేదు.

(2) పాఠశాలల యొక్కయు కళాశాలల యొక్కయు విద్యార్థులు రాజకీయ సంబంధ విషయములలో తీవ్రముగ పాల్గొన రాదు.

(3) పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాని, కళాశాల ప్రధానాచార్యులు గాని, లేదా పాఠశాల లేక కళాశాల, లేక విద్యార్థి వసతి గృహాధికారులు, విద్యార్థులు సత్ప్రవర్తనార్థమై తాత్కాలికముగ గాని, నిరంతరముగ గాని యుండునటుల నియమములు నిర్మించి విద్యార్థుల కందజేయ వలయును.

(4) పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రధానాచార్యులు, లేదా పాఠశాల లేక కళాశాల లేక విద్యార్థి వసతి గృహాధికారులు విద్యార్థుల కొరకై యీ క్రింది శిక్షలు విధింపవచ్చును.

(i) జరిమానా (ii) హాజరు పట్టీ యందు కోత (loss of attendance) (iii) సర్టిఫికేట్ల నిరాకరింపు (loss of term certificatos) (iv) తాత్కాలికముగ వెడల గొట్టుట (v) నిరంతరముగ వెడల గొట్టుట.

(5) కళాశాలాచార్యులు గాని, పాఠశాలోపాధ్యాయులు గాని ఉపన్యాసములచే గాని వదంతుల గాని, విద్యార్థుల దుర్మార్గముల (పైజెప్పిన) లో నడచినచో విధుల నతిక్రమించి యెందులకు శిక్షించ బడుదురు.

(6) ఉపాధ్యాయులు గాని, లేక అధికారులు గాని పై జెప్పిన దుష్ట వర్తనల నవలంబించిన గాని, అవలంబింప జేసిన గాని, పై రెండును, వారి దుర్మార్గ గమనము నెరిగిన పిదప నా విద్యాలయము యొక్క గుర్తింపుట (Recognition) ను తీసివేసియు, లేక నా విద్యాశాల కిచ్చు ధనము (grant-in-aid) నాపు చేయుటయు, లేక ప్రభుత్వపు విద్యా సహాయ ధనము (Scholarship) నకు పోటీచేయుటకు గాని వాటిని పైకొనుటకు గాని వీలు లేకుండునట్లు చేయ వచ్చును."

కాంగ్రెస్ మంత్రి పదవుల నంగీకరించినది మొదలు ఆర్థిక సమస్యల సంపూర్ణముగ విడదీయ లేదని మనకు తెలసియున్నను వాక్స్వతంత్ర్యాది పౌరసత్వపు హక్కులనైన రాష్ట్రీయ ప్రజల కీయగలదని మొన్న మొన్నటి [illegible] . కాని మొన్న మొన్ననే [illegible] కొక విసుగువంటి వార్త [illegible] ము. బొందాయి ప్రభుత్వమే విద్యార్థుల స్వాతంత్ర్యము నటి [illegible] దనుకొనుచుంన నంతరం తెను నిర్బంధము గావించినది మదరాసు ప్రభుత్వము. కామ్రేడ్ బాట్లివాలా నరెస్టు చేయనిచ్చుట యందును, వీరాల కొల్లులో న్యాయమూర్తి హార్విల్ రిపోర్టు నంగీకరించుట యందును. నేడీ మన విద్యార్థుల గూర్చిన ప్రకటనలోను రాజాజీ ప్రభుత్వమెట్లు మితవాదులనుండి వారి చేయు చున్నదో తెలియుచున్నది.

నేడు హిందూదేశ విద్యార్థుల రాజకీయ విజ్ఞానము వృద్ధి యగుచున్నదని అనేకమంది విద్యార్థులందరు నెరుగబడి యున్నారు. రాజకీయముల నెరిగిన కొందరు మిత్రులును అనేక కష్టములకు గురియగుచున్నారు. గత సంవత్సరమునందే ఆంధ్ర ప్రదేశములో నేర్పడిన విద్యార్థి సంఘము లిప్పుడిప్పుడే మితవాదుల యొక్క వామపక్షము నుండి విడివడి బలపడుచు చున్నవి. కొందరి మితవాదులతో నార్థిక హక్కులకై పరిశ్రమల నంపుకొనుటకు గూడిన కాంగ్రెస్ నేడెట్లు సంపూర్ణ స్వాతంత్ర్య సాధనమునకైనగాని పోరాడుచున్నదో తెలిసికొనిన వారెవ్వరును గత సంవత్సరపు విద్యార్థోద్యమమును లెస్సు విన్నవారలు. అట్టివారి విద్యార్థోద్యమమును నాటిన కాంగ్రెస్ ప్రభుత్వములే అది చిగుర్చుచున్నపుడు దాని నాశనము గావించబూనుట మిక్కిలి విచారకరము.

నేటి ప్రభుత్వ ప్రకటన ననుసరించి యుపాధ్యాయులు విద్యార్థులకు మరి రాజకీయ విజ్ఞానమీయగూడదట. ఈ కాలమున విద్యార్థి లోకమున మత ప్రచారమున్నను లాభము లేకుండ పోవుటయు మన మంత్రులు మత ప్రచారమును నిరోధించుటయు సంతసమైన విషయమే. కాని రాజకీయ విషయముల నేర్పించిన నిరోధముపాధ్యాయులలో నున్న కొంది దేశభక్తుల నోర్మను గట్టిదైనది. మనమిక్కిలి యాంగ్లేయులు హిందూదేశమున గావించిన దురాచారముల భారతీయుల కెరిగింప జేయనీయక వారల పొగడుట ఉపాధ్యాయుల వృత్తియని నిర్ణయించినది. హిందూదేశ స్వాతంత్ర్యము కొరకు ప్రపంచ రాజ్యాంగ విధానము విద్యార్థులకు తెలియజేయుటకు అవకాశము లేకుండ చేయుట కాంగ్రెస్ మంత్రులు గావింపదగినది కాదు.

ఇక విద్యార్థులగూర్చి విచారింతము. ప్రకటనలో విద్యాలయములయందు వేరువిధమైన దండనలు జేర్చుకొనుట కష్టంతరములేదని యున్నది. రాజకీయ దండనం జేసుకొనుట యుచితమగుననుగాని నీతిమాలిన గూడ ప్రవేశింపనిచ్చిన, హానిక్షేమ సమస్యవలె మదరాసునను గూడ నొకటి సంక్రమించునేమో.

ఇక చివరకు ముఖ్యమైనది విద్యార్థులు రాజకీయములు. దీనివిషయమున ప్రభుత్వము స్పష్టముగ నుండలేదు. తీవ్ర రాజకీయములని నిర్వచించినది. తీవ్రమేమో, మితమేమో రాజాజీకిగాని, విద్యాశాఖ మంత్రిగారికి గాని తెలియవలయును. తీవ్రమనిన బహిరంగ సభలలో నుపన్యసించుటయా? రాజద్రోహము బుద్ధి కొల్పుటయా? సోషలిజమ్ కమ్యూనిజమ్‌ను గూర్చి వ్రాయబడిన పుస్తకములగూర్చి ప్రచారము గావించుట వ్యక్తిద్రోహము నేరిగింప బూనుటయా? మితమనిన కాంగ్రెస్ చెప్పినదియు నేదో విధముగ సమర్థించి కాంగ్రెస్ యాదేశానుసారము పనిచేయుటయా?

ప్రభుత్వమునందే నడుపబడెడు విద్యాలయములు మాట యటుండనిచ్చి ప్రభుత్వ సహాయము గల్గి ధనికులచేతను, జమీందారులచేతను నడుపబడెడు విద్యాసంస్థలలో రాజకీయములలో పాల్గొన్నవారి కష్టములు చెప్పనలవి కాదు. కొన్ని కళాశాలలలో పరిస్థితులు ఇటలీ, జర్మనీ యందలి Piccole, Giovane d' Italia, Balilla, Avanguardisti మొదలగు సంఘములవలె నియంతృత్వము ననుభవించుచున్నవి.

ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వము విద్యాలయాధికారుల చేతికి కొరడా నొసగడానిని నొసంగుట మిక్కిలి అసమ్మతము. శ్రీనివాసయ్యంగారి యొక్కయు, పట్టమంది వారియొక్కయు కలలోని గురుకులము లంతరించి, ఉపన్యాసకులు జీతపు రాళ్లకొరకును, దావా వంటివి విద్యార్థులు మొక్కుబడి కొరకును, చదువు చున్నపుడు విద్యాలయాధికారుల కొరడా పడి యెవరు చెడగునంత విహరింపగలరు. జమీందారుల భజనులు, ధనికుల భజనలు మరింత గట్టిపడును. ప్రభుత్వము నెదిరింప నేర్పిన కాంగ్రెసే యిటులొనర్చిన కాంగ్రెస్‌నకు తీరని నింద, విద్యార్థులకొక యనివారణ లోపము.

ఇట్టి సమయమున విద్యార్థి బృందము ముందంజ వేయవలెను. రాజాజీగారి పర్యటనములో ప్రతియూరి విద్యార్థి సంస్థలు పై ప్రకటన యందలి యసమ్మత విషయములు తెలియచేయవలెను. రాష్ట్ర విద్యార్థి సంఘము యీ విషయమున పూనిక వహించి రాజాజీకి కాంగ్రెస్ అధ్యక్షునకు విన్నవించవలెను. అప్పటికిని ప్రభుత్వ మీ విషయమును చెవిని బెట్టని యెడల మనకు కడకు మిగిలినది ధిక్కార బాణమే.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘ కార్యనిర్వాహక వర్గము 1—6—1938 న మంతెనవారి పాలెంలో సమావేశమై ఆమోదించిన తీర్మానములలో కొన్ని.

పాఠశాలలలో డిసిప్లిను - గవర్నమెంటు ప్రకటన.

1. విద్యార్థులు రాజకీయములలో పాల్గొనరాదని మదరాసు కాంగ్రెసు మంత్రి వర్గమువారు ప్రకటించుట చాల శోచనీయమని అసంతృప్తిని వెల్లడించుచు కాంగ్రెసు నాయకులు మంత్రి పదవులు స్వీకరించక పూర్వము విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనుట కనుకూలురై యుండి గత సత్యాగ్రహోద్యమములో విద్యార్థులచే విద్యాలయముల బహిష్కరింపజేసి, మంత్రి పదవుల నధిష్టించిన తరువాత ఈ విధముగా నిర్ణయించుటయు చాల అసమంజసముగా నున్నదనియు ఈ నూతన దృక్పథమును మద్రాసు కాంగ్రెసు మంత్రాంగమువారు వెంటనే మార్చుకొనవలయునని ఈ కమిటీ హెచ్చరించుచున్నది.

మదరాసు రాష్ట్ర విద్యార్థి సంఘము.

2. విద్యార్థి ఉద్యమము యొక్క ముఖ్యాశయాలు, కోర్కెలు సామ్రాజ్య వ్యతిరేక పోరాటమునకు సంబంధించినవి, అనగా మనకు పూర్తిగా జాతీయ స్వాతంత్ర్యము రానిది అవి ఏ మాత్రము నెరవేరుటకు అవకాశము లేదు. పాఠశాలలో డిసిప్లినుకు సంబంధించిన షరతుల మార్పుట స్కాలర్షిప్పులు పరీక్షలో ఎక్కువమంది ఉత్తీర్ణులగుట మొదలగు చిన్న విషయములలో మాటిమాటికి రావలెనన్న రాష్ట్రంలోని విద్యార్థులందరు ఐక్య కంఠముగా ఆందోళన చేసినచో గాని లాభముండదు.

కనుక రాష్ట్రములోనున్న అన్ని విద్యార్థి సంఘములు పూర్తి సహకారములో పనిచేయ వలసిన అవసరమున్నది. అందుకుగాను మద్రాసు రాష్ట్రములోని విద్యార్థి సంఘము లన్నియు కలిసి ఒక రాష్ట్రసంఘముగా (Presidency Fedaration) ఏర్పడుట అవసరమని ఈ సంఘము వారభిప్రాయపడుచున్నారు. ఈ సంఘమును ముందు ఏర్పాటు చేయుటకుగాను ఒక కమిటీని ఈ క్రింది విధముగా ఏర్పాటుచేయుచు తక్కిన విద్యార్థి సంఘములు గూడ ఈ కమిటీలో సహకారము చేయమని ఈ సంఘము కోరుచున్నది.

కమిటీ

ఆంధ్ర	3 గురు సభ్యులు
కేరళ	,, ,,
రాయలసీమ	,, ,,
టమిల్‌నాడ్	,, ,,
మద్రాసు	2 గురు సభ్యులు

విశాఖపట్న మెడికలు కాలేజి విద్యార్థులు.

3. విశాఖపట్న మెడికలు కాలేజి ఇతర బిల్డింగ్సు కట్టుటకు ప్రారంభించిన పోవటము, మద్రాసులోని "స్టాన్లీ మెడికల్ స్కూలును" మెడికల్ కాలేజిగా చేయుటకు ప్రయత్నించుటకు విషయములను బట్టి మదరాసు ప్రభుత్వము తమ వాగ్దానముల ప్రకారము విశాఖపట్న మెడికలు కాలేజి విద్యార్థులకే మాత్రం సహాయము చేయలేదని ఈ కమిటీ అభిప్రాయపడుచున్నది. అందువలన మెడికలు కాలేజి బిల్డింగ్సు కట్టడముకో పని వెంటనే ప్రారంభించి ఇది వరకు చేసిన వాగ్దానముల నైన నెరవేర్చ వలసినదిగా కాంగ్రెసు మంత్రి వర్గమును హెచ్చరించుచున్నది.

విశాఖపట్న మెడికలు విద్యార్థుల డెప్యుటేషనును చూడ నిరాకరించి తమ కష్టముల చెప్పుకొను హక్కును కూడ భంగపరచిన గౌ॥ డా॥ రాజన్ మంత్రిగారి యొక్క చర్యను ఈ సంఘమువారు తీవ్రముగా ఖండించుచు, ఇట్టి చర్య చాల అసమంజసమని కాంగ్రెసు మంత్రి అవలంబించ వలసినది కాదని అభిప్రాయ పడుచున్నది.

ఆంధ్ర విద్యార్థుల తరఫున ఈ కమిటి విశాఖపట్న మెడికలు విద్యార్థుల కన్నివిషయముల సహాయము చేయుటకు సిద్ధముగా నున్నదని తెలియజేయుచు, ఆంధ్ర విద్యార్థి సంఘములను మీటింగులు పెట్టి విశాఖపట్న మెడికలు విద్యార్థుల పట్ల సానుభూతిని ఐక్యతను ప్రకటించ వలసినదిగా కోరుచున్నది.

కార్మిక సమస్యలు

(4 వ పేజీ తరువాయి)

తిరువత్తూరు.

మదరాసుకు కొన్ని మైళ్ల దూరంలో ఉన్న తిరువత్తూరులోని అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో గత నెల 12 వ తారీకు నుంచీ సమ్మె జరుగుతోంది. కార్మికులంతా సమ్మెలో చేరారు. రాజీ చెయ్యటానికి లేబర్ కమీషనర్ ప్రయత్నించారు. కాని ఫ్యాక్టరీ యజమాని రాజీకి అంగీకరించ లేదు. యూనియన్ అధ్యక్షుడైన పి. ఆర్. కె. శర్మగారు సమ్మె జయప్రదమయ్యే వరకు సాగించ వలసినదేనని సమ్మె దారులను ఉద్బోధిస్తున్నారు. పరిష్కార సంఘాన్ని నెలకొల్ప వలసినదిగా గిరిగారిని శర్మగారు కోరియున్నారు. ఇంకా నెలకొల్ప బడ లేదు.

పుదుచ్చేరి.

పుదుచ్చేరి ఫ్రెంచి వారిది. మదరాసుకు 70 లేక 80 మైళ్ల దూరంలో ఉంది. బ్రిటిషు ఇండియా ప్రజల కంటె అక్కడి ప్రజల స్థితి అధమంగా ఉంది. పుదుచ్చేరిలో బహిరంగ సభలు జరుగ కూడదని మొన్న యీ మధ్య ఫ్రెంచి గవర్నరు ఉత్తరువు చేశారు. ఈ ఉత్తరువు చూస్తే మధ్యయుగము నాటి పరిస్థితులు గల స్వదేశ సంస్థానాలు జ్ఞాపకం వస్తున్నాయి గాని, సభ్యత గల ఫ్రాన్సు దేశము జ్ఞాపకం రావటం లేదు. ఈ నిషేధపు టుత్తరువు యెడల తమ అసమ్మతిని ప్రకటించుటకుగాను అనేకమంది మిల్లు కార్మికులు, చేనేత పారిశ్రామికులు పుదుచ్చేరికి సమీపంలో ఉండే పెరంబాయ్ (ఇండియా) గ్రామంలో సభ చేశారు. డాక్టరు కృష్ణమాచార్యులుగారు అధ్యక్షత వహించారు. నిషేధాజ్ఞవల్ల మిల్లు కార్మికులు యితర పురజనులు సభలను జరుపుకోకుండా చేయడం సామాన్య పౌరసత్వ హక్కును ప్రజల నుంచి లాక్కోవడమే ననియు, త్వరలో ఆజ్ఞను రద్దు చేసుకొన వలెననియు పలువురు సభలో ఉపన్యసించారు. ఫ్రెంచి ఇండియా ప్రభుత్వపు చర్యను సభవారు ఖండించారు.

ఫ్రాన్సు దేశంలో ఫాసిజం రాకుండా కాపాడటానికి పాప్యులర్ ఫ్రంటు గవర్నమెంటు, ఇతర గవర్నమెంట్లు ఎంతో కృషిచేస్తున్నాయి, ఒక నిరంకుశ విధానాన్ని యెదుర్కొనడానికి తమ దేశంలో పెద్ద అట్టహాసంచేస్తూ, తోడి మానవులు జీవించే ఫ్రెంచి ఇండియా గ్రామాల్లో యీ విధమైన నిరంకుశ పరిపాలన సాగించటం న్యాయవిరుద్ధం. సామాన్య మానవులకు కావలసిన సభా స్వాతంత్ర్యాన్ని అరిగట్టడం నాగరికత లక్షణంకాదు. ఫ్రెంచి ఇండియా ప్రజలు కూడ భారతీయులే కాబట్టి, వారి హక్కులను కూడా కాపాడ్డానికి కాంగ్రెసు సంస్థ పూనుకోవాలి. పూనుకోకపోయినా వారి పోరాటానికి సహాయం చెయ్యాలి.

తండియార్పేట.

మదరాసుకు సమీపంలో ఉండే తండియార్పేటలో జమాల్ గ్లాస్ వర్క్సు అనే ఒక గాజుసామాను ఫ్యాక్టరీలో మొన్న 14 వ తేదీని సమ్మె ప్రారంభమైంది. 12 గురు సమ్మెదార్లు పికెటింగు చేసినందుకు మదరాసులో పోలీసులు ఎరెస్టుచేశారు.

పోలీసు ఆక్టు 75 వ సెక్షను ప్రకారం. అనగా న్యూసెన్సు సెక్షన్ క్రింద వారిపై నేరము మోపబడింది. కేసు విచారణ యింకా ప్రారంభం కాలేదు.

నాగపూర్.

1934 వ సం॥ మొదలు ఇప్పటి వరకు బట్టల మిల్లు యజమానులు కార్మికుల కిచ్చే వేతనములు తగ్గించడంవల్ల తిరిగి ఆ వేతనములు యథాప్రకారంగా ఇవ్వకపోతే జూలై 1 నుంచి రాష్ట్రం మంతటా సమ్మె జరుగుతుందని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రభుత్వము వారు తీర్మానించారు.

కాంగ్రెసు ప్రభుత్వముచేత నియమింప బడ్డ విచారణ కమిటీలో అధిక సంఖ్యాకులు 100 కి 60 చొప్పున వేతనములు తిరిగి యిచ్చుటకు అంగీకరించారు. కాని మిల్లు యజమాను లంగీకరించ లేదు. 100 కి 75 వంతున గాని యిచ్చుటకు వీలులేదని కార్మిక ప్రతినిధు లంటున్నారు. విచారణ కమిటీ నిర్ణయములపై ప్రభుత్వము తన అభిప్రాయ మిచ్చుచు 100 కి 60 చొ॥ తిరిగి యిచ్చుటకు తమకు అంగీకారమేనని తీర్మానించింది. ఈ ప్రభుత్వ తీర్మానము కార్మికుల కోరికలను పూర్తిగా మన్నించటం లేదు కాబట్టి, 100 కి 75 వంతుల చొప్పున తమ జీతాలు తమ కిస్తేనేగాని జూలై నుంచి సమ్మె తప్పదంటూ, కొందరు మిల్లు యజమానులకు సమ్మె నోటీసు కూడా యిచ్చారు. యజమానులు మాత్రం తమ అభిప్రాయమేమో తెలుపటలేదు. కాన్పూరు పరిస్థితులే యిక్కడ కూడా రావచ్చు.

తిరునల్వేలి.

కార్మిక మంత్రి గిరిగారు మొన్న 15 వ తేదీని తిరునల్వేలివెళ్లి, అక్కడ సమావేశమైన 6000 మంది మిల్లు కార్మికులలో ఉపన్యసించారు. సుమారు మూడు నెలలు సమ్మె సాగించి, తుదకు జయంపొందిన కార్మికులను గిరిగారు అభినందిస్తూ రాజీకి అంగీకరించిన మిల్లు యజమానియొక్క సౌమ్య స్వభావాన్ని కూడా అభినందించారు. అంతేకాదు: కార్మికులు సదా తమ యజమాని యెడల, యజమాని యొక్క ఉద్యోగుల యెడల వినయ విధేయతలతో ప్రవర్తించాలంటూ సలహా యిచ్చారు. కార్మికులకు యెల్లప్పుడూ కోరికలుంటూనే ఉంటాయి గాని, అవి సబబుగా ఉండేటట్లు చూడాలని హెచ్చరించారు. తాము పనిచేయు పరిశ్రమలకు లాభంవచ్చేటట్లు పనిచేస్తూ తమ ధర్మాన్ని నిర్వర్తించవలసి యుంటుందని గిరిగారు తెలవిచ్చారు.

ఈ గిరిగారే తాను సోషలిస్టునని అనేకసార్లు అనేక స్థలాల్లో చెప్పియున్నారు. సోషలిజం యొక్క ప్రధాన సూత్రం వర్గకలహ సిద్ధాంతం. అంటే, కార్మికుల హక్కులు, పెట్టుబడిదార్ల హక్కులు పరస్పర విరుద్ధమైనవి. సోషలిజం రావాలంటే కార్మికవర్గం తమకున్న శక్తినిచూపి పెట్టుబడిదారీ విధానాన్ని నాశనంచేయాలి. ఈ ప్రధాన సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ తాను కూడా ఒక సోషలిస్టునేనని చెప్పుకోవడం సాహసం: పాపనాశం మిల్లు యజమానులు రాజీకి అంగీకరించి, తమ సౌమ్యమును కనుపరచారని వారిని గిరిగారు అభినందించారు. సమ్మె జరుగుతూన్న మూడు నెలలలోనూ యీ సౌమ్యతను ఎందుకు కనుపరచ లేదో! తమకు వచ్చే నష్టాలుచూచి రాజీకి వచ్చారో లేక కార్మికులుపడే కష్టాలుచూచి రాజీకివచ్చారో బడి పిల్లవాడు కూడా సులభంగా తెలుసుకోగలడే!

యజమానుల యెడల వినయ విధేయతలతో కార్మికులు మెలగవలెననీ, యజమానులకు లాభాలు వచ్చేటట్లు పని చేయాలనీ గిరిగారు సలహా యిచ్చారు. ఇట్టి సలహా కొత్తకాదు.

మదరాసు:

చూలై బట్టల మిల్లులలో మొన్న 17వ తారీకు నుంచి 2,000 మంది కార్మికులు సమ్మె ప్రారంభించారు. తగ్గింపబడ్డ వేతనములు తిరిగి యిమ్మని కార్మికులు కోరుతున్నారు. కాన్పూర్, బొంబాయి మొదలైన స్థలాల్లో అట్లు జరుగలేదు కాబట్టి ఇక్కడా జరుగదని యజమానులంటున్నారు. మిల్లు గేట్లుమాత్రం మూసి వేశారు. వాళ్ల ధర్మమా అని!

కాన్పూరు.

కాన్పూరులో సమ్మె ప్రారంభమై సుమారు నెల అయింది. 40,000 మంది కార్మికులు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వముచే నియమింప బడ్డ విచారణ కమిటీ వేతనములు మొదలైన విషయములపై కొన్ని సిఫార్సులు చేసింది. కార్మిక ప్రతినిధులంతా తమ అంగీకారాన్ని తెలియజేశారు. కాని యజమానులు మాత్రం తమ అభిప్రాయాన్ని చెప్పరు. ఈ సిఫార్సులపై ప్రభుత్వ మొక తీర్మానం చేసింది. విచారణ కమిటీ యొక్క ప్రధాన సూచనల నన్నింటినీ అంగీకరించింది. కమిటీ వారి సూచనలు.

(అ) 13-19 రూపాయలు ఇచ్చేవారికి 1 రూపాయకు 0-2-0 వంతున 21-8-0 కు హెచ్చకుండా.

(ఆ) 19-25 రూపాయలు ఇచ్చేవారికి రూ 1కి 0-2-0 వంతున 27-8-0 వరకు.

(ఇ) 25-32 రూపాయలిచ్చే వారికి రూ 1కి 0-1-0 వంతున 35-0-0 వరకు.

(ఈ) 40-59 రూ॥ వరకు రూ 1 కి 0-0-6 వంతున 60-80 వరకు.

ఈ సూచనలను సం. రా. ప్రభుత్వం అంగీకరించింది. రూ. 15 లకు తక్కువ వేతనము యెవరికీ ఇయ్యరాదను సూచనను నిరాకరించింది. రాత్రిపూట పని మాన్పించుటకు వీలుండదని నిర్ణయించింది. కార్మిక సంఘాన్ని ప్రభుత్వం గుర్తించింది. కార్మికుల వేతనముల విషయంలో తగాదాలు పరిష్కరించడానికి కాక జీతాల నిర్ణయించు బోర్డు ప్రభుత్వం నియమించుటకు ఒప్పుకున్నది. ఇతర విషయాలలో తగాదాలు పరిష్కరించడానికి లేబర్ కమీషనర్ ఒకని నియమించెదమని చెప్పింది.

పై ప్రభుత్వ తీర్మానం తమకు పూర్తిగా అంగీకారమేనని కార్మిక సంఘం తీర్మానించింది. కాని మిల్లు యజమానులు మాత్రం మూగనోము విడిచిపెట్టడ లేదు. సమ్మెను ఆపివేస్తేనే గాని ఏ విషయమూ ఆలోచించ వీల్లేదని వారు బింకముగా కూర్చున్నారు.

కాని, కార్మికులు అంతకంటె బింకంగా ఉన్నారు. రోజూ పికెటింగు తీవ్రంగా సాగుతోంది, 8 గురు పికటర్ల ఎరస్టు చేశారు కూడ. అయినను పికెటింగు మానలేదు, కాన్పూరు మ్యునిసిపాలిటీ రు. 25,000 ల విరాళం యిచ్చెదమని తీర్మానించింది, సమ్మెదార్లు ప్రభుత్వము ఒకటైనప్పుడు యజమానుల పప్పు ఉడుకదు, కార్మికులకు లొంగక తప్పదు.

ఏయే సంవత్సరాలలో ఎంతెంత చొ॥ వేతనములు తగ్గించబడినవో చెప్పుట కష్టమనియు, దీనికి కారణం యజమానులు రికార్డు చూపకపోవడమే ననియు ప్రభుత్వ తీర్మానంలో కలదు. ఇప్పటికే యీ యజమానులు కాంగ్రెసు మంత్రులకు చిక్కులు కలిగించారు, ఇక ప్రభుత్వం ఆలస్యం చేస్తుందనుకోము. వెంటనే తమ తీర్మానాన్ని శాసన రూపంగా అమలు జరుపాలి.

మద్రాసు రాష్ట్రంలో
పౌరస్వత్వ హక్కులు

1. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించాలి

2. విడుదల చేయాలసిన రాజకీయ ఖైదీలు

ప్రేమ ప్రకాశ్, హజారా సింగ్, ఖుశీరాం, శంభునాథ్, బచ్చు లాల్.

(ఢిల్లీ బ్యాంకు, మద్రాసు బాంబు కేసు ఖైదీలు)

3. నిషేధము తొలగించాలసిన పుస్తకాలు

సామ్రాజ్యవాదము, కమ్యూనిస్టు కరపత్రము, కారల్ మార్క్సు ఉపదేశములు, 1905 రష్యను విప్లవము, వినాయక సావర్కారు జీవితము, రాజనీతిసారము, నీతిమంజరి, అభినవభారత చరిత్ర.

4. రద్దు చేయాలసిన నిర్బంధ చట్టాలు

ప్రెస్సు ఆక్టు, క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు, 124. A. సెక్షను, 108 సెక్షను, 144, 153. A. 144 కమ్యూనల్ తగాదాలకే వర్తింప జేయాలి.

5. క్రొత్తపట్టణముపై నిషేధము తొలగించాలి

6. పోలీసు అధికారాలను అరికట్టాలి

సభలలో సి. ఐ. డి. పోలీసు రిపోర్టింగు మానివేయాలి. పోలీసులు ప్రజాసేవకుల వెంటాడడము ఆపివేయాలి.



గుంటూరు జిల్లా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గము 29-5-38 వ తేదీన మంతెనవారిపాలెం సమావేశమై గావించిన తీర్మానము.

"కాంగ్రెసు మంత్రి వర్గము రాకపూర్వమే, బ్రిటిష్ ప్రభుత్వపు దృష్టికి గురియై నిషేధింపబడిన కమ్యూనిస్టు కరపత్రము, సామ్రాజ్యవాదము, కారల్‌మార్క్సు ఉపదేశాలు మొదలగు రాజకీయ గ్రంథాలపై నిషేధం తొలగించక పోగా, కాంగ్రెస్ మంత్రి వర్గమువారు, విశ్వసాహిత్యమాల వారి "1905 రష్యా విప్లవం" అను గ్రంథాన్ని నిషేధించి నందులకు, యీ సభవారు అసంతృప్తి వెల్లడించుచు, వెంటనే పై గ్రంథములపై నిషేధము తొలగించ వలసినదిగా కాంగ్రెసు మంత్రి వర్గము వారిని ఈ సభవారు కోరుచున్నారు.

డిసిప్లినరీ చర్యల కసమ్మతి

కా. సోషలిస్టుపార్టీ సమావేశము.

వీరులపాడు

13 వ తారీఖున సమావేశమై అల్లూరి సత్యం ప్రభృతులపై నిషేధమును తొలగించవలయుననియును, కొల్లి బుచ్చయ్య గారిని కొట్టించినందులకు గుండలగూడెం జమీందారీ చర్యను ఖండిస్తూను, సరియైన కారణములు లేకుండనే వానిరెడ్డి నారాయణరావు, రేపాల బుచ్చిరామశేషయ్యగార్ల రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వమును రద్దు చేసినందులకు మెన్నిక విచారణ కమిటీవారి చర్యను ఖండిస్తూ తీర్మానములు చేసిరి.

* * *

ది 14—6—38 వ తారీఖున వానిరెడ్డి రామయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో యీ క్రింది తీర్మానమును గావించిరి.

అల్లూరి సత్యనారాయణ, గారపాటి ప్రభృతులపై రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు డిసిప్లినరీ చర్య తీసుకొన్నందులకు రాష్ట్రకాంగ్రెసు సంఘం చర్యను ఖండిస్తూ వారిపై నిషేధమును వెంటనే తొలగించవలసినదిగా అఖిలభారత కాంగ్రెసు సంఘము వారిని యీ సభవారు కోరుచున్నారు.

* * *

వల్లూరు

ది 5-6-1938 సం॥ తేదీని వల్లూరు గ్రామ కాంగ్రెసు కమిటీ రుద్రంరాజు సుబ్బరాజుగారు అధ్యక్షతను సమావేశమై యీ దిగువ తీర్మానము యేకగ్రీవముగా ఆమోదింపబడినది.

ఆంధ్రరాష్ట్ర వర్కింగు కమిటీ కాంగ్రెసు కామ్రేడ్సు అల్లూరి సత్యనారాయణ గారపాటి సత్యనారాయణ శెట్టిపల్లి వెంకటరత్నం కానూరి బలరామయ్య గార్ల వగయిరాల మీద తీసుకోబడిన అన్యాయమైన డిసిప్లినరీ చర్యను మేము తీవ్రముగా ఖండించుచున్నాము. కాంగ్రెసు జాతీయ ఐక్య సంఘటనకు వ్యతిరేకమయిన డాక్టరు పట్టాభిగారి అనుచర వర్గము యొక్క యీ చర్యను వెంటనే రద్దుపర్చ వలసినదిగా ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారిని యీపైన సమావేశమైన గ్రామ కాంగ్రెసు కమిటీ వారు కోరుచున్నారు.

ఇట్లు,

యిందుకూరి నరసరాజు.

కార్యదర్శి

వల్లూరు (నరసాపురం తాలూకా)

* * *

ముస్తాబాద (కృష్ణాజిల్లా)

ముస్తాబాద గ్రామ యువజన సంఘము వారు 14—6—38 తేదీ సమావేశమై గావించిన తీర్మానములు.

1. నిరంతరము సామ్రాజ్య వ్యతిరేక పోరాటములో స్వార్థరాహిత్యమైన ఆశయముతో సేవచేయు కామ్రేడ్స్ అల్లూరి సత్యనారాయణ వగైరాలపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము వారు ఉపయోగించిన అంత పట్టాభిగారి నిరంకుశ పరిపాలన దక్షత, దేశపురోభివృద్ధికి ఆధారమైన అతివాద యువకులపైగల ఈర్ష్యను వెల్లడించుచున్నది. వ్యక్తిగత ద్వేషములను రాజకీయములలో ప్రవేశపెట్టుట వ్యక్తుల గౌరవమునకే గాక దేశసౌభాగ్యమునకు తీరని నష్టము. ప్రజాభిప్రాయమును పాటించవలెననిడి యీ రోజులలో స్వాతంత్ర పోరాట కంకణబద్ధులైన కాంగ్రెసు పెద్దలు నిరంకుశముగా ప్రవర్తించుట సహించరానిది. వెంటనే యీ అక్రమచర్యను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము వారు సవరించు కొనెదరని ఆశించుచున్నాము.

చిత్తరంజన్ ప్రెస్ యజమాని నిరంకుశత్వం
కామ్రేడ్ బంగారును పనినుండి తీసివేయుట

కామ్రేడ్ బంగారు చిత్తరంజన్ ప్రెస్‌లో యిదివరకు 3 సంవత్సరములు పనిచేసిన తరువాత వాణీ ప్రెస్‌లో పని చేయుచుండెను. యింతలో క్రిందటి సంవత్సరము మరల చిత్తరంజన్ ప్రెస్ యజమానియగు మల్లాది నరసింహం పంతులుగారు కామ్రేడ్ బంగారును మాప్రెస్‌కు రావలసినదనియు, నిన్ను గ్యారంటీగా పనిలో పనిలో పెట్టుకొనెద మనియు ఇంకా అనేకమైన మాటలు చెప్పి నమ్మకము గల్గించి తన ప్రెస్‌లో పెట్టుకొనెను. షుమారు 6, 7, మాసములైన తరువాత కామ్రేడ్ బంగారుని పనిలోనుండి తొలగించుటకు ప్రయత్నములు జరుగుచుండగా తెలుసుకొని బంగారు యజమానిని అడుగగా నీవు అటువంటి భయమేమియు పెట్టుకొనవద్దు ఆమాట నేను ఇంతవరకు అనలేదు. ఇకముందు కూడ అనను అని గట్టిగా చెప్పెను. తరువాత షుమారు 3 మాసములకే కామ్రేడ్ బంగారిని పనిలోనుండి తొలగించితినని అతనికి నోటీసు యిచ్చెను. అంతట ఇదేమిటి అని పంతులుగారిని అడుగగా నాకు న్యాయమని తోచెను అందువల్ల ఆ పని చేసితిని నాప్రెస్‌లో పని లేనందున నిన్ను తరింపజాలను అనెను.

ఇది అంతయు విచారించగా బంగారికి పని చేయుట తెలియదు. నా ప్రెస్‌లో పనిలేదు. అని చెప్పెను. ఆ కారణములు సమంజసముగా లేవు. ఆ ప్రెస్‌లో పనివారు అందరిని కనుగొనగా పని యేమియు తగ్గలేదని చెప్పుచున్నారు. పని తగ్గినది లేనిది నిష్పక్షపాతముగా విచారించుటకు ఒక కమిటీని నియమించుటకు యజమానులు అంగీకరించ లేదు. యజమానులు న్యాయాన్యాయ విచారణ లేకుండా ఒక పనివానిని నిరుద్యోగిగా చేయడమే కాకుండా మిగతా పనివారిచేత యధికముగా పని చేయించుకొని యెక్కువ లాభమును గడించుటయె యజమానుల ముఖ్యోద్దేశము.

యజమానులు నిరంకుశముగా వారి చిత్తము వచ్చినట్లు పనివారలను యజమానులు పనిలోనుండి తొలగించకుండా తగు చర్య ప్రభుత్వము తీసుకొనవలెనని ప్రభుత్వమును కోరుచున్నాము.

యజమానుల నిరంకుశ చర్యలవలన కార్మికులకు గల్గుచున్న యిక్కట్టులను ప్రజలకు వెల్లడి చేయుటకు బహిరంగ సభలు ఊరేగింపులు చేయుటకు కోరుచున్నాము.

ప్రెస్ వర్కర్సు యూనియన్ బెజవాడ.

*

కార్యనిర్వాహక వర్గ సమావేశము.

19-6-38 తేదీ సాయంత్రము 4 గంటలకు యూనియన్ ఆఫీసులో సమావేశమై ఈ క్రింది తీర్మానమును అంగీకరించడ మైనది.

చిత్తరంజన్ ప్రెస్‌లో షుమారు 3 సంవత్సరముల నుంచి పని చేయుచున్న కొల్లి బంగారు గారిని ఆ ప్రెస్ ప్రొప్రయిటర్లు పనిలోనుండి తొలగించి నందులకు ఆ ప్రెస్ ప్రొప్రయిటర్ల చర్యను యీ సమావేశము వారు ఖండించుచున్నారు.

బెజవాడ 19—6—38. } చొక్కాపు క్రిష్ణమ్మ, కార్యదర్శి.

గ్రంథావలోకనము

"లెనిన్ ఉపదేశాలు"

గ్రంధకర్త:— పామీదత్తు
అనువాదకుడు : రామమోహన్
విశ్వసాహిత్యమాల, ముంగండ.

లెనిన్ జీవితము, ఉపదేశమును గురించి ఇంగ్లీషులో చాల పుస్తకములున్నాయి. కాని విప్లవ దృక్పధం నుంచి, కొద్దిలో, చక్కగా, ముఖ్యమైన విషయాలన్ని కూర్చి, లెనిన్ యొక్క జీవితము, ఉపదేశాలను గురించి వ్రాసిన ఖ్యాతి కామ్రేడ్ పామీ దత్తునకే చెందుతుంది. ఒక విషయమును చెప్పదలచుకుంటే సమగ్రంగా, సాధ్యమైనన్ని ఆధారములను తీసికొని, నిరూపణ పూర్వకంగా తెలియజేస్తాడు పామీదత్తు. ఇది అతని సహజమైన, సామాన్యమైన పద్ధతి. "లెనిన్ ఉపదేశాలు" అనే పుస్తకంలో గూడ, పామిదత్తుగారి ఈ సహజశక్తి కనుపిస్తుంది.

మార్క్సు 1883లో చనిపోయాడు. ఎంగెల్సు 1895 లో చనిపోయాడు. వీరి తరువాత వీరి సిద్ధాంతములను, నూతన పరిస్థితుల కనువర్తించునట్లు, ఏవిధంగా లెనిన్ అభివృద్ధి చేసినది — 19 వ శతాబ్దము చివరలో పెట్టుబడిదారీ విధానం, అత్యున్నత దశ లేక సామ్రాజ్యవాద దశకు వచ్చుట — ఈ నూతన దశయొక్క లక్షణములను పరిశీలించి, సామ్రాజ్య వాద పతనమును లెనిన్ ఏవిధంగా సూచించినది స్పష్టంగా వ్రాయబడినది. లెనిన్ జీవితం — రష్యాదేశ విప్లవమునకు లెనిన్ జీవితమునకు గల సంబంధం, విప్లవ నాయకత్వం: బోల్షివిక్కుల, మెన్షివిక్కుల చీలిక; విద్రోహ పార్టీలను, వారి సిద్ధాంతములను లెనిన్ ఏవిధముగా ఢీకొని, సరియైన మార్క్సిస్టు సిద్ధాంతములను బోధ చేసినది; రష్యా విప్లవ, నాయకత్వం వహించి ప్రపంచ విప్లవమునకు ఏరీతిగా పునాదివేసినది; లెనిన్ యొక్క విప్లవకరమైన అంతర్జాతీయ దృక్పధం, సామ్రాజ్యవాద సిద్ధాంతం, ప్రపంచ విప్లవ సిద్ధాంతం, కార్మిక నియంతృత్వ సిద్ధాంతం, జాతీయత, వలసదేశాల సమస్యలను గురించి, విప్లవముయొక్క స్వభావం, ఎత్తుగడలను గురించి; సమగ్రంగా తెలియజేయబడినది.

ప్రపంచ విప్లవమునకు దారితీసి, విప్లవమును జయప్రదంగా సాగించుటకై కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌కు స్థాపించాడు లెనిన్ 1919 లో. లెనిన్ 1924 లో చనిపోయిన తరువాత కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ లెనిన్ ఉత్తరాధికారి (Heir) గా మారినది. ఈవిధముగా, ప్రపంచ కష్టజీవుల విముక్తికై లెనిన్ తన జీవితమును ధారబోసిన విధము చక్కగా తెలియజేయబడినది.

ఇలాంటి ప్రశంసనీయమైన పుస్తకమును ముంగండ విశ్వసాహిత్యమాలవారు అనువదించుటవల్ల, ఆంధ్ర విప్లవ సాహిత్యమున కెంతో తోడ్పడిరని చెప్పవచ్చును. మొత్తము పేజీలు 107. అనువాదము చులకనగాను, అందరకు అందుబాటులో ఉండునట్లు చేయబడినది. చవుకలో, (చక్కని బైండుతో సహా) 8 అణాల ఖరీదుకు ఇలాంటి పుస్తకాన్ని ప్రచురించి, ఆంధ్రులకు అందించినందులకు, విశ్వసాహిత్యమాల వారు, అనువాదకులైన కామ్రేడ్ రామమోహన్, అభివందనీయులు.

కె. సత్యనారాయణ,
బి. ఎ. (ఆనర్సు) బి. యల్.

★ ★ ★ ★

జవహర్లాల్ వ్యాసములు

(కొన్ని ఉపన్యాసములు సహా,)
గ్రంధకర్త :— కొమండూరి శఠకోపాచార్యులు,
ఎం. ఏ. బి. యల్.
క్రౌన్ 178 పేజీలు — వెల 6 అణాలు.

జవహర్లాల్ స్వదేశ విదేశ పత్రికలలో వ్రాసిన వ్యాసాలూ, కొన్ని ఉపన్యాసాలూ చేరికచేయ బడినాయి ఈ గ్రంథములో.

దీనిలో ముఖ్యమైనవి అధ్యక్షోపన్యాసాలూ, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపన్యాస సందేశాలూ, కాంగ్రెసుకూ, ప్రజలకూ, మంత్రులకూ గల సంబంధాన్ని వివరించే వ్యాసాలు. ఇవి గాక భాష, జాతీయత, మతాలపై, వ్యాసాలు కూడ ఉన్నవి.

జవహర్లాలు యొక్క రాజకీయ భావాలే గాకుండ, సాంఘిక, భాషా సమస్యలపై అతనికి గల భావాలు కూడ విదత మౌతాయి ఈ గ్రంథం వలన.

ఇలాంటి ముఖ్య వ్యాసాలను తెలుగులో ప్రచురించినందులకు గ్రంధకర్తను అభినందించాలి.

కాని విషయాలను అమర్చడంలో గ్రంథకర్తగారు శ్రద్ధ పూనినట్లు లేదు. ఉపన్యాసాలు, వ్యాసాలు "కలగా పులగం"గా అమర్చారు. కాని ఆయా "సబ్జక్ట్సు"ను బట్టి విభజించ లేదు. పోనీ ఆయా సంవత్సరాల క్రమాన్ననుసరించారంటే, 1937 జూన్‌లో వ్రాసిన వ్యాసం తర్వాత 1929 డిశెంబరు వ్యాసం అమర్చారు. అధ్యక్షోపన్యాసాలన్నీ వరుసగాను, ట్రేడ్ యూనియన్ - సామ్యవాద వ్యాసాలన్నీ ఒక భాగంలోను, కాంగ్రెసూ రాజకీయ సంబంధమైన వ్యాసాలొక భాగంలోనూ అమర్చి ఉంటే బాగుండేది.

గ్రంధకర్తే చెప్పుకొనినటుల జవహర్‌లాల్ "ఆంగ్ల శైలి ఓజోవంతమూ - సరళమూ". తెలుగులో ఆయన శైలి ననుగమించడం కష్టం అయినా, అనువాదం బాగానే ఉంది.

రాజకీయాలలో అభిలాష ఉండే ప్రతివారూ చదువదగినది.

పుస్తకాలకు గ్రంధకర్త పేరిట కాకినాడ వ్రాయండి.

★ ★ ★ ★

సుభాష్ చంద్రబోసు

(జీవితము - ఉపన్యాసము)
క్రౌన్ 108 పేజీలు : వెల 6 అణాలు.
ఇదికూడ పై గ్రంధకర్త గారిదే.

సుభాష చంద్రబోసు జీవితమూ, అధ్యక్షోపన్యాసమూ, లండనులో భారతదేశ విద్యార్థుల కిచ్చిన ఉపన్యాసమూ ఇందులో ఉన్నాయి.

సుభాష చంద్రబోసు జీవితమూ, ఆయన స్వభావమూ, తెలిసికొనడానికి ఉపయోగిస్తుంది. పలు కష్టాలకోర్చి, నేడు కాంగ్రెసు అధ్యక్షుడుగా నున్న ప్రముఖ రాజకీయవేత్త చరిత్ర తెలిసికొనడం అందరకూ అవసరం. అందరూ చదవ తగినది.

పుస్తకం కూర్పు బాగా ఉంది. గ్లేజు కాగితం ఉపయోగించారు. అట్టపైన సుభాష చంద్రుని చిత్రమున్నది.

★ ★ ★ ★

రాష్ట్రపతి సుభాష చంద్రుడు

గ్రంధకర్త: 'అగ్నిహోత్రుడు'
క్రౌన్ 50 పేజీలు: వెల 2 అణాలు
జ్యోతి గ్రంథాలు C/O ప్రజాబంధు,
అండర్సన్ వీధి, మద్రాసు

జ్యోతి గ్రంథాలలోని ప్రథమ గ్రంథం ఇది. ఆంధ్రలోకాని చిరపరిచితుడు "అగ్నిహోత్రుడు". చిత్రగుప్త, ప్రజాబంధుల ద్వారా ఆయన రచనలెన్నో వెలువడ్డాయి.

సంగ్రహంగా వ్రాసిన ఈ సుభాష చంద్రుని జీవితంలో, రచయిత విషయ సంగ్రహణా చాతుర్యం కన్పిస్తుంది. తేట తెల్లమగు మంచి తెలుగులో వ్రాశాడు.

కూర్పుకూడా నూతన పద్ధతిలో ఉంది. రాష్ట్రపతి జీవిత విశేషాలెన్నో తెలుసుకోడానికి అందరూ పఠించాలి.

సచిత్రంగా, ఇంత చౌకగా వెలువరచిన ప్రకాశకు లభినందనీయులు. ఇలాంటి రచనలింకా వెలువడుస్తారని మా నమ్మకం.

అమృతాంజనం

అన్ని నొప్పులకు దివ్యామృతం

చిలంపల్లి నారాయణమూర్తి గారి ఫోటో మార్కు

విష్ణాంజనం

అన్ని నొప్పులకు, చలువ దెబ్బలకు, మూలవ్యాధులకు, బోదకాళ్లకు, కాళ్ళువాపు, సయాటికా, తేలు, జెర్రి మొదలగు విష జంతువుల కాట్లకు, పంటి నొప్పికి, చెవిలో చీము, రక్తము మొదలగు వివిధ వ్యాధులకు.

★ అన్ని షాపులయందు దొరుకును.
★ ప్రతి ఇంటను ఉండవలెను.
★ వివరములకు నేడే వ్రాయుడి.

మొదటి రకం అగరువత్తులు, సెంట్లు, హెయిరాయిల్సు, పునుగు, జవ్వాది, కస్తూరి, జున్ను, గోరోజనం, పచ్చకర్పూరం మొదలగు సమస్త ద్రవ్యములన్నియు దొరుకును.

విష్ణాంజనం డిపో, రాజమండ్రి.


పండ్లకొరకు చింత ఎందులకు?

పిప్పిపళ్లు, సునాయాసముగా తీయుట. పళ్ల వ్యాధులను బాగుచేయుట. ఏవిధమయిన నొప్పి లేకుండా అప్పటికప్పుడు. పళ్లు మొదలగు సమస్త దంతవ్యాధులు నిశ్చయముగా కుదుర్చుటయు కొత్త పళ్లు కట్టుట, అతి స్వల్పమయిన ఛార్జి చేయబడును.

డాక్టర్:- యల్. టి. జాకబ్,
కాంగ్రెస్ మ్యునిసిపల్ కౌన్సిలర్,
డెంటల్ హాల్,
గోపిచెట్టిస్ట్రీటు, రాజమండ్రి.

మీ వార్తాపత్రికలు, కేటలాగులు, పుస్తకములు మొదలగునవి వన్నెకెక్కుటకు కావలసిన లైనుబ్లాకులు హాఫ్టోను బ్లాకులు మేము అమిత పరిశ్రమతో యంత్రముల సహాయముతో చేసి యిచ్చెదము. ఆంధ్రదేశములో అందమైన బ్లాకులు తయారగు చోటు మాది మొదటిది మాత్రమే. అర్డర్లు పంపుడి.

వివరములకు నేడే వ్రాయుడి.

కుమార్ ఆర్ట్ కంపెనీ,

ఫోటో ఆర్టిస్టు లైన్ అండ్ హాఫ్టోన్ బ్లాక్‌మేకర్స్, తెనాలి.

సుధాచంద్రిక

సీసా 1కి రు 2-0-0

సుధాచంద్రిక గనేరియా కొరకు క్రిములను సంహరించి వ్యాధిని మొదలంట పోగొట్టును. మొదటి మోతాదుతో బాధను తగ్గించును. మూత్రనాళమందలి మంట, పుండు, తగ్గించును. ఇతరౌషధములచే రోగము తగ్గని కేసులు సహితము కుదుర్చును.

వసంత కుసుమాకరం.

తు 1కి రు 10-0-0

వసంత కుసుమాకరం తు 1కి 10-0-0 శాస్త్రీయముగా తయారు చేయబడినది. శరీర దారుఢ్యమును నరములకు పటుత్వము నిచ్చును. అతిమూత్రము మధుమేహము రాజయక్ష్మ యందు ప్రసిద్ధికెక్కినది.
కేట్లాగు ఉచితము

క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

అపూర్వ ప్రకటన

నాడీగ్రంథజ్యోతిషము.

ఆర్యా!

నావద్దయున్న భృగునాడీ యనెడి గ్రంథమునందు ప్రతి మానవుని జీవిత చరిత్రయు గలదు. గనుక దాని నాధారముగ జాతక వృత్తాంతములను తెలుసుకొనదలచువారు అల్పవ్యయముతో తెలిసికొనవచ్చును. వ్రాసిన జాతకములు పంపవలెను.

(1) పూర్వజన్మ వృత్తాంతములో సంపూర్ణ జాతకము 5—0—0.
(2) నష్టజాతకము. 5—0—0.
(3) భృగునాడి ప్రకారం వ్రాసిన ఫలములు చదివి చెప్పుటకు. 1—0—0.

ప్రాచీన ఋషులచే వ్రాయబడిన రోజువారీ వస్త్రము నిత్యము ధరించు మానవునికి సంపద కలుగు మహాలక్ష్మి అను ఒక సిద్ధవస్త్రము నావద్దయున్నది. ఇది ఇష్టార్థసిద్ధియు నిచ్చును.
రాయల్టీ వెల:— రు. 2—0—0.

అడ్రస్:— టి. యస్. భట్
శ్రీ భృగునాడీగ్రంథ జ్యోతిష్యాలయం.
C/o కృష్ణప్పయ్య విలాస్. గుంటూరు.

మీ రక్తమును విషపూరితము కానీయకుడు

చర్మముమీద చిన్న పగులున్ననూ అది చాల ప్రమాదకరము. విషక్రిములు శరీరమునందు ప్రవేశించి రక్తమును విషపూరితము చేయగలవు. రక్త ప్రసరణ మండల మంతయు విషక్రిములతో నిండి ఆరోగ్యము ధ్వంసమగును.

"పీదో" రాసినంతనే విషక్రిములు నాశనమయి, రక్తము విషపూరితము కాకుండ కాపాడును.

మీ శరీరము మీద ఎచటనైన కోతగాని, పగులుగాని, వ్రణముగాని, యున్నచో పీదో వాడుము. ఆడా ఖర్చు పంపువారికి శాంపిల్ ఉచితము.

పీదో మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, రాజమండ్రి.

Printed, Edited and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada.

END OF VOLUME